C

73

- చిత్తూరు జిల్లా -

సాహిత్యపరిచయము

కవిరాజు :

డా॥ శ్రీనివాసపురం నరసింహాచార్యులు

సవ్యాంధ్ర భారతి

- ప్రచురణలు -

చిత్తూరు జిల్లా (ఆంధ్ర)

آ

A

REHBOARIMI



- చిత్తూరు జిల్లా -

శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము

కవిరాజ :

డా॥ శ్రీనివాసపురం నరసింహాచార్యులు

వేంకట్రాభారతి

- భృంగమూరు -

చిత్తూరు జిల్లా (ఆంధ్ర)

ప్రథమ ముద్రణము :
(శ్రీ సౌమ్య మార్గశీర్షము)
డిసెంబరు 1969.

ప్రతులు : 1000

హక్కులు : రచయితవి

మూల్యము : నాలుగు రూపాయలు

ముద్రణ : శ్రీ పరమేశ్వరీ ప్రెస్, విజయవాడ.

ముఖచిత్రణ : D. V. K. రావ్

ప్రతులకు :

డా॥ ఎస్. నరసింహాచార్యులు.
"ఆచార్య క్లినిక్, ~~4/144~~ 8/125, పెట్టివారిపీధి,
మదనపల్లె,
చిత్తూరు జిల్లా, (ఆంధ్ర.)

ఉపాయనము

నాకు జన్మముఁ బ్రసాదించి, నే నింతవాఁడ నగుటకుఁ
గారణమైన నా మాతృమూర్తి శ్రీమతు ఆదిలక్ష్మమ్మ

పాదపద్మముల నన్నివిధానమున
మాతృఋణమోచనంబునకై,
ఈ గ్రంథ సుమము
పభక్తికముగ సమర్పణము.

"తెల్లనివన్నియు పాలని
వల్లనివన్నియును నీళ్ళు నాఁ" దలఁ చెదినా
తల్లికి నంకితమిచ్చితిఁ
జల్లగ ననుమనుప జన్మసార్థక మందన్.

శ్రీనివాసపురం నరసింహాచార్యులు
గ్రంథకర్త.

మనవి:

కుండలీకరణమునందలి సంఖ్యామేరకు, శ్రీ రాజారాంగారి పుస్తకములోని పుటలయందలి విషయము ననుసంధానము చేసి చదువుకొనగును.

శ్రీనివాసపురం నరసింహాచార్యులు,
(సింహశ్రీ)
గ్రంథకర్త.

1

పండితాభిప్రాయము

లోచన

"చిత్తూరు జిల్లా సాహిత్య చరిత్ర" అను ఏబిది పుటల చిన్నపుస్తకమును వ్రాసినది శ్రీ మధురాంతకం రాజారాంగారు. అది చిన్నదిఁ చాలా చిన్నదిఁ అన్న అభిప్రాయంతోనే శ్రీ శ్రీనివాసపురం నరసింహాచార్యులుగారు ఈ పుస్తకంపై సుదీర్ఘవిమర్శనమునువ్రాసి విషయ వినిమయముతో. ఓవేచనాసౌహృదముగ, సహృదయదౌహృదమును తీర్చినారు.

యథార్థంగా చిన్నది - అవగానే మనోహరమైనది, అన్నభావం కలగాలి, ఆకారంలో చిన్నదైనా ఆకర్షణలో ఆదరణీయమైతే వహాజమే. చిన్నపిల్లల కన్నిమాటలూ రావు. వచ్చిన ఆ నాలుగు మాటలూ ముత్యాల చినుకులవలె, మల్లెపూల జల్లులవలే వుంటాయి, ఈ పుస్తకం అలా కాక, అంటే చిన్నది కాక, చాలా చిన్నదైంది. అందువలన చాలా చిన్నది అంటే మాటలురాని మూగశిశువువలె ఉన్నదని - లేకలేక కలిగిన బిడ్డను చూస్తూనే కలిగే ఆవందంమాత్రం రాజారాంగారి పుస్తక దర్శనంతో పాఠకునికి కలుగుతుంది. లేక లేక అని యెందు కన్నానంటే చిత్తూరు జిల్లాకు సారస్వత చరిత్రకూడా అంతే. అది యీనాడుద్భవించిందంటే నిజంగా శిశూదయంతో కలిగే మానసానందమే అభివ్యక్తం కావాలి. అయిండిగాని, తర్వాతి సంగతి: ఈ రాజారాంగారి చిన్నబిడ్డకు అందం వుంది, ఆకర్షణ యేదో సంస్కారంకొద్దీ వుంది. కాని, అసలైన ఆరోగ్యమే లోపించింది. అందుకే పొరుగువాడూ, తర్వాజ్ఞుడూ అయిన ఆచార్యులవారు సునిశితమైన పరిశీలనమునకు పూనుకొని స్వస్థతచేకూర్చుటకై శక్తికొలది ప్రయత్నించిరి,

II

దేశ చరిత్ర, సాహిత్య చరిత్ర అనునవి నిత్య నిరంతరమూ నిర్విరామంగా ప్రయాణించేపే రెండు జోడు గుఱ్ఱాలు. కళ్ళెం తెగితే రెంటికీ ఒకే మారు తెగాలి. సాహిత్య చరిత్ర వ్రాయబూనినచో ముందుగా దేశ చరిత్రను ఆపోశన పట్టాలి. లేకుంటే సాహిత్య చరిత్ర అమృతం కావ టానికిబదులు హాలాహలమై గొంతులోనే ఉంటుంది. దానైనా సర్వజ్ఞు డైతేనేకానీ నిల్పుకోలేడు.

సాహిత్య చరిత్రను వ్రాయుటలో రెండు పద్ధతులు కలవు:

1. కవి కాల దేశ గ్రంథ నామములను వివరించి యథాశక్తి తత్కా వ్యస్థ సమీక్ష చేయుట,

2. కవి కాల దేశాదుల నప్రాధాన్యముగ చేసి, కేవలం సాహిత్యో పాసకునివలె తన్మధురకావ్యవిమర్శన సల్పుట.

ఈ విషయముననే శ్రీ ఆచార్యులవారు మన రాజారాంగారి గ్రంథ మునుగూర్చి బాధామయ వాక్యాలను వ్రాసినారు. అంతవరకూ రాక పోయినంతో ఇదీ ఒక చరిత్ర అని భావించి యుండినచో సరిపోయేది. కాని స్వభావతః భిషక్కగుట శల్యపరీక్ష చేయు ఆచార్యులవారి బుద్ధి యంచల కంగీకరింపక ఈ "చిత్తూరు జిల్లా సాహిత్య చరిత్ర" పుస్తకము విషయమున సశల్యపరీక్ష పర్యంతము వచ్చినది. అవును, విమర్శ అన్నచో అటులే యుండవలయును. ఈ చి. జి. సా. చ. నిర్మాణము నందు ఒక పెద్ద లోప మున్నది. రచయిత కేవలము ప్రాచీన కవయిత్రీ కవులనుగూర్చిగాని, లేదా అర్వాచీన కవులనుగూర్చిగాని నలుగురి మన స్సునికెక్కనంతటి పరిపూర్ణ విషయ సేకరణతో గ్రంథము రచియించి యుండవలసినది. కాని, దీనియం దటుల జరుగలేదు. కవి కాలక్రమము ననుసరింపలేదు. పోనీ గుణము ననుసరించెనా అన్నచో అదియు వ్యత్యస్త ముగ నున్నది. దీనికికారణము వైయక్తి కాభినివేమే! ఇది యీ రచయిత

III

జ్ఞాపకశక్త్యానుసారము వ్రాసినట్లున్నదేకాని బహుగ్రంథాంతర్గత విషయ పరిచయముతో వ్రాసినటుల లేదనినారు ఆచార్యులవారు. నిజమే!

రాజారాంగారి దృక్పథమున కెక్కని అనేకులను ప్రాచీన కవయిత్రీ కవులను ఆచార్యులవారు తమ విమర్శనాంజనము మూలమున చూపించి యుక్తి యుక్తముగ విషయములను విస్తృతము గావించి, వారికి అంజలి ఘటించి పేడినిట్టూర్పులు విడిచినారు.

ఒక్కొక్క రకమైన సారస్వతప్రక్రియలో కృషిచేయుటకు ఒకరొకరి ప్రతిభ అప్రమేయముగ పనిచేయును. అది యీ విమర్శనమునం దంతటను మన కెదురుగా వచ్చును. సర్ వాల్టర్ స్కాట్ అంతటి గొప్ప వ్యక్తి మొదటి కావ్యమును వ్రాయబోయి, అది తనకే అసహ్యమనిపించగా చింపివేసి, నవలారచనకై పూని లోకోన్నత ఖ్యాతినిపొందగలిగి నాడు! కథకుడు కథకుడేకాని కవికాడు. చారిత్రకు డంతకన్నను కాదు. కథ చెప్పటం ఒక కమ్మని కళ. కవిత్వానికి సంస్కారం అవసరం. చరిత్రకు పరిశోధన ప్రాణము. దేశచరిత్రయయినచో సత్యాన్వేషణ మాత్రమే చాలును. ఇది సాహిత్య చరిత్ర విషయము కనుక సత్యాన్వేషణ మాత్రమే సరిపోదు. దానికితోడు సంస్కారంకూడా అవసరము. సార స్వత చరిత్రకారునకు సత్యగవేషణాశక్తి, సంస్కారసంపన్నత, ఇవి యపరిహార్యమైన గుణములు. శక్తి నెటిగి రక్తి కొలది యుక్తిగా పై రెండు గుణములు తన కున్నవా లేవా అని తూకం వేసి చూచిన, వివేకి సారస్వత చరిత్ర నిర్మాణమునకు పూనుకొనును. సారస్వత చరిత్ర వ్రాయుట యనగా సముద్రమునకు ఏతాము నెత్తుటయే! నాశక్తికొలది నేను నీటిని తోడినాను అంచే ప్రయోజనం లేదు. కినీసం గొంతుతడిసే నీరైనా తోడగలిగితే, అట్లని ఒకరైనా అంచే అది ధన్యతయే!

విమర్శకునకు పక్షపాతముండగూడదు. అతడొక న్యాయమూర్తి. సత్యాన్ని బాహటంగా, సుందరంగా చాటడమే అతని కర్తవ్యము. అదియే

IV

లోకమునకు శివమును ప్రసాదింపగలదు. వివర్శకునకు ఆవేశము కూడ పనికిరాదు. కాని, అది పై వివర్శకునకు కొంతవఱ కవసరమే. ఏనుకనే "పరాంకుశా" భిదలేఖినీ నామ మన్వర్థమై యొప్ప ఈషదంకురిత ఆవేశమనస్కులై సత్యనిరూపణకొఱకు ఆచార్యులవారు చేసిన ప్రయత్నము, పడిన తాపత్రయము, "చిత్తూరుజిల్లా సాహిత్య చరిత్ర" రచయిత దృక్పథమును మార్చివేయగలదు. వివర్శకుడు శాస్త్రజ్ఞుని వలె తన అభిప్రాయములను ప్రసక్తానుప్రసక్తముగ మార్చుకొనక తప్పదు. అటుల మార్చుకొనలేకున్నచో అతడు వివర్శకుడు కాడు. పైగా వివర్శకజడుడుగా మారుట ప్రమాదము. ఇవి నర్వసమ్మతమైన సిద్ధాంతములు. దీనికి పూర్వపక్షము లేదు.

ఆచార్యులవారి పూరణ ఆదరణీయము. స్నేహధర్మమును పురస్కరించుకొని రాజారాంగారు ప్రయోగించిన వైయక్తిక విశేషణములను, కొందఱలో ఆరోపించిన అతిలోకమేధాశక్తిని, ఆచార్యులవారి నహేతుకముగ, సోపపత్తికముగ ఖండించుట సమంజసము. తమ మాట పొల్లుపోకుండ రాజారాంగారు సారస్వత చరిత్ర లక్షణములను ఒక్కమారు గుర్తుకు తెచ్చుకొని "అభిప్రాయవేదిక" యని చెప్పి తప్పించుకొనజూడక, చేసినపని నాలుగుకాలములపాటు నిలుచుటకు బలముగలదిగా రూపొందించి, ఇతోధికకృషివి నలుపగలరని యాశింపవలసి యున్నది. వివర్శకు పై వివర్శ వచ్చుటయు ముదావహమే!

మదనపల్లె
10-12-68

మేడవరం వెంకటనారాయణశర్మ, ఎం. ఏ.
తెలుగు లెక్చరరు
బిసెంటు దివ్యజ్ఞాన కళాశాల, మదనపల్లె

ఉపక్రమణిక

గ్రంథకర్త,
శ్రీనివాసపురం నరసింహాచార్యులు.
("సింహశ్రీ - పరాంకుశ")
TELUGU WRITER & JOURNALIST.

సృష్టిలోని సమస్త వస్తుజాలమును, సాహిత్యమునం దిమిడి యున్నది. "సాహిత్యమీమాంసా, సాహిత్యదర్పణ సాహిత్య రత్నాకరాది గ్రంథాభిహితాంశము లెల్లను ఈ నామములయందలి తొలి యవయవమైన "సాహిత్య" శబ్దము కావ్యప్రపంచ మంతటిని సమాహరించునని జ్ఞాపకముసేయుచున్నవి. సాహిత్య మనఁగా "పరస్పరసాపేక్షణాం, తుల్యరూపాణాం యుగపదేక క్రియాన్వయిత్వం సాహిత్యం" అని మీమాంసాది శాస్త్రములయందు-ఒండొంటి నపేక్షించునదియు, ఒకదానింబట్టి యొకటిగ నుండునవియు, ఒకేవిధముగ నుండునవియు, ఒకటే పనియం దన్వయముఁ బొందునవియు నైన శబ్దార్థములు కావ్యమునందు సమ్మేళనమునొందు సాహిత్యమగుట చేతను, అది కావ్యమునందు కలిగియుండుట చేతను, గౌణమర్యాదగ కావ్యమునకును, దానికి మిక్కిలి సంబంధించినదానికిఁగూడ "సాహిత్య" మనువ్యవహారము రూఢికెక్కినదని తజ్ఞులచే నిర్వచనము చేయబడియున్నది. కనుకనే ఆలంకారికసార్వభౌములగు పూర్వులు బిల్హణాదులు "సాహిత్య పాథోనిధి మన్థనోత్థమగు నమృతమును రక్షింపుడోయి!" అని కవులను హెచ్చరించిరి. సాహిత్య తత్త్వ పరమా

నధియే కవిత్వము. అది కవియొక్క కర్మ. ఇట్లయ్యు "కవిత్వ మన నేమి?" యను ప్రశ్న యన్ని దేశములయందు నాఁటినుండియు నేఁటివఱ కలవోకగ నడుగఁబడి, కవులు, లాక్షణికులు విమర్శకులు – వీరిచే నసంపూర్ణమగు సమాధానమునే పొందియున్నది. మేధాశక్తిచేత సంయతమును; సంభావితమునునై, లయాన్వితమైన అర్థసచ్ఛబ్దద్వారమున వ్యక్తీకరింపబడి, మనోహరమును, ఉత్కృష్టమును ఐన ప్రతిభయే "కవిత్వ" మని స్థూలముగ చెప్పనచ్చును. ఔచిత్యము లేని సాహిత్యమును, రసము లేని కవిత్వమును సంపూర్ణములుకావు.

"కవుల కతలకు రాజుల కతలు లొచ్చు" అన్నట్లు 'దేశచరిత్ర'లకన్నను' సాహిత్యచరిత్ర లకు సమున్నత స్థాన మున్నది. కాని, యీ రెంటికిని సత్యము ప్రాణమనుట నిర్వివాదము. జగద్ధితము ప్రతముగా గల చరిత్రకారులు సాహిత్యోపాసకులై చాటున మాటువడిపోవనున్న యంశములను ప్రత్యక్షతలకెత్తి మానవసౌఖ్యసాధనమునకై తమ యమేయ శ్రమ నంకితముగావించి, జాతి లన యనంతయాత్రలో పురాస్మృతులతో మురిసి ముందడుగు వేయుటకు దోహద మొనరింతురు. ఇట్టిదియ సాహిత్యచరిత్ర యనందగును. భావనవలన అనుభవమునకు వచ్చిన స్వరూప స్వభావాదులు చింతనమువలన తీవ్రమై సంభావన సమయమున వేగవంతమై మనస్సునం దవగతమైన్మి లిఖివచ్చిన ఆ వేగరూపమైన లయయే ఛందమని పూర్వులు చెప్పుచుండ "ఛంద" మనగనే

"పద్య" మని భ్రమపడి "ఛందోబద్ధము పదగుచ్ఛమే కవిత్వమా ? భావము, రసమేకదా ప్రధానము! ఛ దస్తుతో మనకు పనియేమి?" యనెడి విశ్వాసమున శ్రీ మధురాంతకం రాజారాంగారు తమ నంటబట్టిన కథా కథనమును విడనాడి, ఆత్మీయ ప్రతిభ కనురూపమైన వస్తువును గ్రహించి, యేర్పఱచుకొనక, కేవలము కథలేగాక-సాహిత్యము-చరిత్ర మునుఁగూడ వ్రాయఁగలనని తెలియఁజేయుటకో యన నిట్టివల "చిత్తూరుజిల్లా సాహిత్యచరిత్ర" నిర్మాణమునకుఁ దొరకొని కొలదియెఱుఁగక కొండను కాఁగలించుకొనఁబోయి తా నది వఱకు వ్రాసిన కథలు, గేయములలోని రసపరిప్లుతములగు పదజాలమునందలి లోభత్వమువలన నవ్వాని ననవసరముగను, అసందర్భముగను సాహిత్యచరిత్రమునఁ జొప్పించి, లోభతిర స్కృతమైన కళాభిరుచిగల కవివలె ననౌచిత్యదోషమునకుఁ బాల్పడి, తనకుమాత్ర మిష్టమైన వస్తువును, భావమును, మనోవస్థను, సార్వజనీనము సేయుటకు, ప్రయత్నించి తార్కి కునివలె సంపూర్ణస్వరూపమునొక్క అంగాంగసంయోగతను, సమష్టి సౌందర్యమునుఁ గమనింపక, వ్యక్తిత్వపృథక్కరణ మునఁ ప్రవేశించి తన యభిమానమునకుఁ బాత్రమైన పాత్రలకుఁ గథయంమనలె పట్టాభిషేకము గావించె. సత్యశీలముగ నుండ వలసిన సాహిత్యచరిత్ర నిర్మాణమునందు భాషపైఁ దగినంత ప్రభుత లేక భావోచితములైన పదములను వెదకికొనఁజాలక, సంప్రదాయములమీఁది ప్రమాణ గౌరవము సన్నగిల-భాషా

వేగము ప్రస్ఫుటము గానీయకుండుటకై - పలు కడగండ్లబడి, యేటికెదురీదినట్లు శ్రమకుఁ బాత్రుఁడయ్యు, గమ్యస్థానముఁ జేరఁ జాలక భగ్నమనోరథుడయ్యెను.

"రచయిత యొకమూలఁ గూరుచుండి యాత్మ సంతృప్తి కొఱకే దియో వ్రాసికొని దానిఁ బదిలముగ నింట నుంచుకొని యుండిన నే యుపద్రవమును లేదు. కాని, అది వ్యాప్తిలోనికి వచ్చి మానవసమాజమునుఁ బాఠకుల హృదయములనుఁ, ప్రభుత్వము సేయుచు, క్రుళ్ళి కాలప్రవాహమునఁ గొట్టుకొనిపోవక సత్యసత్వము గలదియై చిరంజీవముగ నుండఁదగిన గ్రంథమున దేశ కాల పరిస్థితులకు లోఁబడి సంకుచిత దృక్పథ ప్రాధాన్య విషయికమై కాండజ్ఞానమునకు తత్తద్రచనాసమయములకుఁ గట్టువడక సాహిత్య విశేషములకు సముచిత స్థానమును గల్పింపకపోవుటవలన సాహిత్య బాంధవ్యమునకు మాఱుగ నహాజవైర మభిసృద్ధి యగుటయ గాక యట్టి చరిత్ర కతయో వితయోయై వెతఁ గల్గించునని వీరికిఁ దెలిసినట్లులేదు. "కళానియమములకు బద్ధుడనై తెలిసియే కొన్నింటిని విడిచిపెట్టితి" నని యొకవేళ రాజారాంగా రందుఁ జేసి పాఠకుడు స్వీయభావములతో లుప్త పూరణము గావించుకొనుట కభ్యంతరముండ దనుకొందును. కాదని వాదించుచో సాహిత్యదోహద మపేక్షించు నేతాదృశులు సమీక్ష వలదనరు గనుక, యీ రచయితకు "స్వవచనన వ్యాఘాతదోష మాపాదిల్లును. వాఙ్మయవివాదములలోఁ బ్రవే

శించుట నా కభిమతమును, అర్హమునుఁ గాదు. కాని ప్రస్తుత పరిస్థితి యందిది యత్యంతావసరమై యున్నందునను, పెద్దలు తూష్ణీంభావమున నుండుచేతను, సాహిత్యప్రపంచమున సుంత పలుకుఁబడి గలవా రొకప్పుడు పూరబడుచుఁ రేని "పురుషబుద్ధికది సహజమేకదా!" యని యూరకొనినచో ఆ తప్పు తత్త్వాదర్శన మునకును, సారస్వతపురోభివృద్ధికిని నిరోధమును గల్గింప "విస్సన్న చెప్పినదే వేదము" కావచ్చునను తలంపే ఈ పరామర్శ సేయ ప్రేరకారము చుట్టించినది.

శ్రీ రాజారాంగారి పుస్తకమునుఁ జదివిన పిమ్మట రచయిత భావముల యానమున పదములఁ దగిలించి, స్ఫురింపఁ జేసిన తాత్పర్యమును దలంచి, యెట్టి యుత్తమరచనయందైనను, ఏదియేనొక విధమైన దోషములు కొన్ని యుండకపోవను సమాధానమున ఆత్మను శాంతింపఁ జేయుదమన్నను, భావితరములవారి కిదియే సంపూర్ణమగు "చిత్తూరు జిల్లా సాహిత్య చరిత్ర" యను భ్రాంతి కలిగి స్థిరపడునేమో యనెడి వెలికొత్త రాని నాలోని యుద్విగ్నతయే తుట్టతుద కిట్లు పరిణమించినది. "మనోవికారముల భాష మానవజాతి కంతటికినీ సామాన్యము" కావున నా యీ చరిత్రస్వరూపవిచారచర్చను కళావిదుడైన ఏ సాహిత్యవేత్తయు కాదనఁజాలడు.

గ్రంథరచయిత యయ్యయ్యెడల నుపయోగించిన యుపమాన పద వాక్య భావములనే లక్ష్యములుగ స్వీకరించి, "సాహిత్యము-చరిత్రము" అను నయనద్వయము ననుసంధా

నము సేసి కేవల మాతని యాంతరంగిక భావముల నేను నిశి
తముగ సమీక్షించుపట్ల తెలిసినంతవఱకు వైయక్తికపు
విలువలనుగూడ సూచింపక తప్పదయ్యెను, అట్టి సందర్భములఁ
బత్తత్సాహిత్యోదాహరణములనుఁగూడఁ గొంతవఱకు సంత
రించి యుండవలయును కాని, యిట నయ్యది యప్రస్తుతమ
నియు, మీమఁమికిఁలి సహృదయులుగానివారి కది విప్రియ
మును గూర్చునెడి యనుమానమునను, ఆ పని మాను
కొంటిని.

సద్యఃప్రేరితమైన నా యీ సమీక్షయందలి వ్రాత
యేవిధముగనైనను, వైయక్తికసంబంధముగ నున్నట్లు తోఁచు
నెడల అయ్య దాతని రచనాశక్తిమము ననుసరించి గుణదోష
నిరూపణము గావించునెడ వారి వారి సాహిత్యచరిత్రమును
నిబద్ధీకరించునదగ సుండదనియు, ఒక్కొక్క యదనున అవాం
తరవిషయ వివరణ మనివార్య మయ్యెననియు దీన నేను నిమిత్త
మాత్రుఁడ ననియు, రచయిత తనయొక్క జలపాతమునంటి
యసంయమిత శక్తిని పరిత్యవేక్షణమువలన నియమబద్ధము
గావించి చెలియలికట్టసలెఁ జెలువారు కృతులను రచియించి
నప్పుడే యది ప్రజోపకారి యగుననియు జెప్పుటయే నా సందే
శము గాపున సాహిత్యసేనకు లిద్దానిని సమాదరమున మన్నిం
తురని విశ్వసింతును,

ఈ విమర్శనమున నాకు బ్రహ్మశ్రీ సన్నిధానం
సూర్యనారాయణశాస్త్రుల వారియొక్కయు, బ్రహ్మశ్రీ

ముక్తి నూతులపాటి గోపాలకృష్ణశాస్త్రుల వారియొక్కయు, శ్రీ కొత్తపల్లి సూర్యారావు, కవికోకిల, వేదము, దివాకర్ల పరిశృతి విద్వాన్మృద్ధుల గ్రంథావళి యెడనెడ మిక్కిలి యుపకరించినది. వీరికెల్లనుకును కృతజ్ఞుడను.

పరదాస్యమున భావదాస్యము పరిబలంగా నాత్మీయము, కర్మాగతమునైన హైందవకాలమానమైనఁ దలిసికొనలేని నేటి మనవారి తెలివిడికై యిందు కాలనిర్ణయముఁగూర్చి చెప్పెడుతఱి యలవాటులోనున్న క్రీస్తుశకమును సూచింప వలసివచ్చినది.

మహాకవయిత్రి మాన్యమాతృశ్రీ తరిగొండ వేంగ మాంబగారి పేరైనను రాజారాంగారి పుస్తకమునందు లేక పోపుట యను సంగతిచేత నుత్తేజితుఁడనై వారియొద్దనున్న యీ పుస్తకము చిత్తుప్రతిని శ్రీకకుఁగాది తర్వాత మాసైక మాత్రమునఁ బూర్తిగావించితిని. పరిశీని వారియునపుడు వారితగాని వ్యుత్పత్తి, అభినివేశము, ఆత్రిము, అభ్యాసము మొదలగు ధర్మములన్నియు యథాసంభవముఁగ బాహ్యాంతర రూపమున కవిహృదయమును కలగుఁడు వెట్టుననుట విజ్ఞులకు తెలియని విషయము కాదు. అట్టి దోసఁగులు పొగఁగనీక హృత్తిన మనంబున యథామూలముగ చిత్తుప్రతి నెత్తివ్రాసిన నా తమ్ముఁడు చి॥ అనంతాచార్యులకును, కృతాద్యవస్థ కర్తవ్యంతామోదముఁ గూర్చెడి గ్రంథముద్రణాసమయమున యోగ్యమైన శుద్ధ ప్రతిగ సిద్ధానిని దయాఁగుచేయుటలో,

ఊహా తెలిసి యుక్త లేఖనభారము నూనిన బి. ఏ., సాహిత్య విద్యార్థి చి॥ సిరివేలు ప్రభాకర్‌కును శ్రేయము గల్గుగాత!

పుస్తకముఁజదివి యచిర కాలమున తమ యభిప్రాయ ములనంద జేసిన విద్వాంసులందఱికును వినయ వినమితుఁడను.

సత్యదర్శన దిదృక్షువులై పరస్పర భజనలకు అలవాటు పడని పాఠక మహాశయులు నా యీ ప్రొత్తమునందలి గుణ దోషములను నిస్సంకోచముగ తెలియజేసినచో నందన పుర స్సరముగ నందుకొందును.

ఘటు
విద్వద్వి ధేయుఁడు,
(శ్రీ)నివాసపురం నరసింహాచార్యులు

మదనపల్లె,
23-12-1989
పౌష్య, మార్గశీర్ష పౌర్ణమ

శ్రీ:మధురాంతకం రాజారాంగారి

"చిత్తూరు జిల్లా సాహిత్య చరిత్ర"

విమర్శనము

"శుభంపలుకరా పెండ్లికొడుకా" అంటే "పెండ్లి కూతురు ముండ యెక్కడ చచ్చింది?" అన్న విధమున సాహిత్య పరమార్థ సాధకమైన చరిత్ర గ్రంథమున ప్రారంభము ననే అరిష్ట సూచకమైన ధ్వనిని వ్యక్తముసేయుచు-

"మా వంశమున కేదివచ్చినను రానిండు. తెనుగు భాష యొకటి సుస్థిరముగా నిలచియుండిన చాలును - అన్నారు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు అన్న కట్టాయితమైన యట్టుంకితముతో శ్రీ రాజారాంగారు తమ రచనమును ప్రారంభించిరి.

కథా రచనలలో సిద్ధహస్తుడని పేరుగాంచిన శ్రీ రాజారాంగారి కింతకన్నను యారంభశబ్దము తోచలేదు కాబోలును! ప్రప్రథమమనే నిరన్వయముగ నీ మాటలు ప్రవాసిరి. పాశ్చాత్య 'విశ్వవిజ్ఞాన పరిచరణాలయము' వారి 'చిత్తూరుజిల్లా సాహిత్య చరిత్రమను వెలుగుల 'నెక్కి దెచ్చి

రని సంతసించి సాహిత్య పిపాసువునైన నేను రచయితకు మనసారా కృతజ్ఞతాభివందనము లర్పించి కుతూహలాయత్తమైన చిత్తంబుతో పొత్తంబు చేతికందుకొని తినఁ గోవుచు చవులెన్న నేల? యని యామూలాగ్రముగ నద్దానిఁ బఠించి, నా దురదృష్టమున కెంతయు జింతించి యిట్లను గొంటిని :-

ప్రకటన

కావ్యమన ఛందస్సు గాదోయ్! కావ్యమంటే వాక్యమోయ్!!
వెలువడింది ! వెలువడింది !! వెలువడింది !!
"చిత్తూరుజిల్లా సాహిత్య సర్వస్వము"
(కథకాదు)

* కవినిగూర్చి, కవిత్వాన్నిగూర్చి అపవాటులోఉన్న బూర్జువా సిద్ధాంతాలను అట్టే ఊడ్చివేసి వూడ్చిపెట్టి నవ్య నిర్వచనాన్ని ప్రతిపాదించే దివ్యమైనకృతి !
* చిత్తూరుజిల్లాలో 'కథా కథనానికి' పర్యాయపదంగా పత్రికలద్వారా పరిచితుడైన (శ్రీ) రాజారాంగారి మొట్టమొదటి చరిత్ర సృష్టి !
* కర్తవ్యాన్ని పడగొట్టి, స్వార్థాన్ని నచ్చజెప్పి మిమ్మల్ని బులిపించి; బలిపించి, పునీతులను చేయడంకోసం స్వర్గం నుంచి సరాసరి అవతరించిన సాహితీ ప్రసవంతి !

- అలనాటినుంచీ సంప్రదాయ సిద్ధంగా వస్తున్న తెలుగు పలుకుబడిలోని క్రియలకు సజీవ సమాధి !

* రెండున్నర దశాబ్దాల జిల్లా కళాపరిషత్ కార్యదర్శిత్వంతో కరుడుగట్టిన అనుభవాలసారం !
* అంతర్జాతీయ మైత్రికీ సాహిత్యాభిమానులకూ సమ్మెట పెట్టు !
* సాహిత్య చరిత్రపేరిట ఘృత కోశాతకి !
* కథా రచయితల గాథా సప్తశతి !

ఇది ఒక కావ్యంకాదు-సాహిత్యం అంతకన్నా కాదు - చరిత్ర కానేకాదు. కేవలం ఒక రచయిత అభిప్రాయవేదిక - మీరు కొనండి - మీ మిత్రులచేత కొనిపించండి - అంతయింతో రాస్తూన్న రచయితలకు కొనలేకపోతే అరువిచ్చి ఆసాంతం ఒక్కసారి చదివించండి - అన్యభాషలవారయితే అన్యథా భావించక అనువదించి మరీ అర్థతాత్పర్యాలు వివరించి నా యీ యుద్ధ్రింథాన్ని ఆంధ్రదేశమంతటా వ్యాపింప జేయండి !

మన జిల్లా సాహిత్యమూ - చరిత్రా - పరిమాదస్థితి ఉన్నాయి. అనసరమయితే అమాంతం మన ప్రాణాల్నేగాక, మానాల్ని సైతం మట్టిగా భావించి సంరక్షించుకుందాం !!"-

అని యొక చిన్న పరికటనమునైనను మున్నిందు చేయకయే పుస్తకమును విడుదల చేసిరేమా ! అని సఖేదాశ్చర్యము లేక కాలమున కలిగినవి.

శ్రీ రాజారాంగారి కథ లుదాత్తముగను, గంభీరము గను, ఉండుటయగాక, ఉక్తివైచిత్ర్యము, పాత్రపోషణము, భావప్రకటనమువానితోగూడియుండి పాఠకులను మైమఱపించుననినచో నతిశయోక్తికాదు. ఈ చిత్తూరుజిల్లాలో మంచి కథానికా రచయిత లెవ్వరనినచో వీరిఁ జెప్పిన నోటనే యితరులను చెప్పనలయును. 'మయసభ'వంటి వీరి కథలలో మాబోంటి కవిరాజులు తొలినతెలియక ప్రవేశింపఁబోయిన ద్రోవధి పరిహసింపకుండునా! వీరి "తాను వెలిగించిన దీపాలు" గాథా తిమిరములో నిజముగతాను వెలిగించిన దీపములనీ చెప్పనొప్పును. వీరి "కుంపటిలో కుసుమం" "వక్రగతులు" సుప్రసిద్ధములు. కాని, యీ చిత్తూరుజిల్లా సాహిత్య చరిత్ర మున మాత్రము వీరు పప్పులో కాలువైచిరనకతప్పదు. రాజారాంగారి స్వస్థలము చిత్తూరుజిల్లాలోనే "మొగరాల" యను గ్రామము. వీరు చంద్రగిరి తాలూకా దామల్‌చెరువు సమితి ప్రాథమిక పాఠశాలలో రచనావ్యాసంగమునకుఁ గొంచెమనువైన ప్రధానోపాధ్యాయ వృత్తిలోనున్నారు. దక్షిణ భాషా పుస్తక సంస్థ (మద్రాసు) వారి తమిళ గ్రంథ ముల నెన్నింటినో వీరు తెలుగులోనికి వెలయించియున్నారు. త్వరలో వీరి కథలు ఈ 'విశ్వప్రభ ప్రచురణలు' మూలముననే ఆఱు బృహత్సంపుటములుగ వెలువడనుండుట ఆంధ్ర పాఠక లోకమునకు ముదావహమైన యుదంతము.

కథ వ్రాయుటకు లోకమునందలి వేయుదార్థ సంఘటన లతోడనూ కల్పనములను మేళవించిగాని, కేవల మూహాజన్య మైన విషయమునే యితివృత్తముగ స్వీకరించిగాని గ్రథన చాతుర్యము మెఱయ పాఠకులకు సంభ్రమము గలుగునట్లు కథను నడిపి విస్మయాదులుప్పతిల్ల నంతము సేయుదురు.

కాని, చరిత్ర విషయమట్లుకాదు. దానికి సత్యము ప్రాణము. అది జాతికి జీవమై యుద్దానికుత్తేజము గల్గించి, వారసత్వమునట్టిపెట్టి భావికాలమున శుభముల కాలవాల మగుటకు మూలమగును. కథ కితివృత్తమును, కావ్యమునకు రామణీయకమును, ముఖ్యాంగములగును. సత్యవిదూరమైన చరిత్ర లోకమునకు నిరర్థకము. గతకాలమునందలి యదార్థ విషయముల పర్యాలోచనవలన వర్తమానకాలమునకును, తద్ద్వారమున భవిష్యత్తులోనికిని వెలుఁగు బాటలో పయనిం చుట యనునవి చరిత్ర పఠనమువలననే సాధ్యమగును. కావున దేశ చరిత్రలోగాని సాహిత్యచరిత్ర యందుఁగాని, జీవితచరిత్ర మునఁగాని-అన్నిటియందును యదార్థముదాహృతమై సాహిత్య మున చరిత్రముజీనవాహినియైయుండఁ జరిత్రమున సాహిత్యము తరంగితమై, సాహిత్య సౌహిత్యము లుద్ధాత్తముగ నున్మీలనము కానలయును !

చరిత్రయందత్యుక్తులకును, అధిక ప్రసంగములకును, చోటులేదు. ఉన్నదున్నట్లు చెప్పనలసిన యవసర మొంతైనఁ

గలదు. ఒక విషయమును కథయంనువలెఁబొంచి వ్రాయుటకుఁ గాని, చెప్పనలసిన విషయముఁదెలిసి యుండియు విడిచి పుచ్చుటకుఁగాని వీలులేదు. చరిత్రమును నవలగా వ్రాయునప్పుడును, నాటకీయము గావించునప్పుడును మాత్రము, కల్పితపాత్ర చిత్రణాదులయందు రమణీయముకొఱకు నించుక కల్పనము జేసిన యది అపరాధముగాదు. అయ్యది కేవలము చరిత్రయే గాక యితర సాహిత్య పరిక్రియయుఁగూడ నగుటచేత చరిత్ర గుణమును, కల్పనమును సమ్మిళితమైయుండ సంతరింపక తప్పదు. కాని, కేవలము చరిత్రయని చెప్పినప్పుడు దాని లక్షణ మన్యముగనుండును. సాహిత్య చరిత్రమునఁగవుల జీవితములు, తత్కాల పరిస్థితులు, వారు రచించిన కావ్యములు, అందలి మంచి చెబ్బరలు, చెప్పఁబడును. కాని, యీ చి. జి. సా. చ. యందది సర్వమంగళము. ఆనుషంగికముగ నచ్చిన యీ విచారము నింతటితో ముగించి ప్రస్తుతాంశమునకు మఱలుకును.

తమ వంశమున కేది వచ్చినను రాకుండినను తెనుఁగు భాష సుస్థిరత్వమున కేవిధమైన భంగపాటునుఁగల్గదుగదా! అట్లగుట నీ మాటలు శ్రీ కట్టమంచివారేల యనవలసి వచ్చినవో...? అన్న యపోహ యారంభమునఁనే చి. జి. సా. చ. పాఠకులకుఁ గలుగక మానదు. కనుక తెనుఁగు భాష సుస్థిరముగ నుండుటకును ఊడుటకును రెడ్డిగారి కుటుంబమునకున్న గల యీ బాదరాయణ సంబంధమెట్టిదో రచయిత యప్పట్టున

నించుక సుబోధకముగ వివరించి యుండునేని పాఠక లోక మున కెంతయో మేలయ్యెడిది. కానీ, ఆ పని వీరు చేయలేదు. శ్రీ రెడ్డిగారన్నచో విశ్వవిఖ్యాతమైన వక్త ! గడిదేరిన విమర్శకుడు. కాదనము. అంతటివాడు సందర్భరహితముగ నింతటిమాట లనియుండరనుట యే సాహిత్యాభిమానియైనను అంగీకరించెడి సత్యము. మాటకు వీరుగూడ విమర్శింపఁబడిన సందర్భములు, విమర్శించి యోగ్యతా పత్రములఁబొందిన సందర్భములు వేఱు విధమున నున్నవి. దట్టులైన కవితాధ్యక్షు లా పనినితఃపూర్వమేగావించియున్నారు. అది యటుండనిమ్మ.

రెడ్డిగారి మాటల సందర్భమిట్లున్నది, తిలకింపుఁడు :-

తనకు అవ్వ వరుసయైన కొదాటి నరసమ్మ మెట్టిన యిల్లైన వల్లివేడులోని వరదరాజస్వామిపేర:

"పుడమి శ్రీ వల్లివేడు సప్పనివాస !

వనిత నరసాంబ బోధపుమా వరదరాజ !!" అన్న మకుటంతో వ్రాసిన సీసపద్యశతకమునకు పీఠిక వ్రాయుచు.

"నా తమ్ముని భార్యయైన శ్రీతిరుమలమ్మయు "గురు బోధామృత" మను గ్రంథమును ప్రకటించి మా వంశమునకు కీర్తిని దెచ్చినది. మా వంశమున కేదిచ్చినను రానిండు. తెనుంగు భాషయొక్కటి మాత్రము అక్షయముగ నిలచి యుండినఁజాలును" అని యందలిచివరి పేరాలో వ్రాసియున్నారు.

"తనయుఁడు, చెఱువును, గావ్యం
బు, నిధానము, గుడివనంబు, భూదేవస్థా
పనమును, నను నియ్యేడును
జను శాస్త్రములందు సప్త సంతతులనఁగన్"

అన్న కాకునూర్యప్పకవి "ఆంధ్ర శబ్ద చింతామణి" ఒకటవ ఆశ్వాసము 120 వ పద్యమునందలి యర్థమును బట్టి సప్తసంతానములలోఁ గావ్యనిర్మాణమును సంతానసమ మగుట తన వంశములోని నరసమ్మ వరదరాజ శతకమును వ్రాయఁగా, తన తమ్ముని భార్యయైన తిరుమలమ్మ "గురు భోధామృతమును" వ్రాసి వాసిగాంచినది.

ఆ కాలమున నందఱు కవిత్వము చేయరాదనియు తాఱతమ్యము లెఱుంగక పద్యముల నల్లినచో ఆవంశమున కెద్దియో కీడు మూఁడుననియు, యిత్యాది మూఢనమ్మకములు కొందఱకుండెడివి. అదే విశ్వాసము కట్టుమంచి కుటుంబము నను వ్యాప్తిలో నుండెను. అట్లగుట తమ యింటఁగల సొంపై దాయిక విశ్వాసము మేరకైనను సరియే, తమ వంశమున కేహాని సంభవించినను తెనుఁగు భాష ప్రపంచమునై నున్నంత కాలమును ఆ కావ్య సంతానము ఖిలముగాక చిరంజీవముగ నుండఁగలదని వారి యీ అభిభాషణమునందలి ఆశాభావము.

"మా వంశమున కేది వచ్చినను రానిండు" అను మాటలను జెప్పి సందర్భమున యింత యుదాత్తమైన ఆశ యమును శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు వెలిబుచ్చిరి. అట్లయ్యును వక్తవ్యదోషమున నాయీ విషయమున అప్ప కవి యన్నట్లు చెప్పనలసిన వాక్యములు సముచితమై, భావ బోధకముగ నుండఁ జెప్పక సంకుచితముగఁ జెప్పుటచే సందర్భము కూడక కుంటువడి భావము బోధపడక పాఠకులపార్థమునఁ బడిపోవుటకును, వారి హృదయక్షేత్రములో సందేహ బీజావాపమునకును శ్రీ రాజారాంగారు దోహద మొసంగిరి.

"గుండ్లపల్లె, ఎల్లంపల్లె, వల్లివేడు మొదలైన గ్రామాల్లో రెడ్డిగారికి బంధువు లుండేవారట! బడి సెలవుల్లో ఏడాది కొక పర్యాయం ఆయన యీ బంధువుల వూర్లకు 'జైత్రయాత్ర' సల్పి వచ్చేవారట! గుండ్లపల్లె నరసమ్మ గారు ఆయనకు జేజమ్మ వరుస లెక్కలేనన్ని డూకుడు కథలు చెబుతూ ఆమె పిల్లల్ని అలరించేదట." (1)* అన్నారు.

ఇక్కడ అవ్వకు మాటుగా వాడిన 'జేజమ్మ' శబ్దము సాహిత్యనిధానము లనఁదగిన నిఘంటువులలో లేని ఁశీ యములలోనైన జేరని గ్రామ్యమా? అట్లయినను 'జయ జయ' యని దీవన సల్పెడి వయోవృద్ధురాలని మన మ్మ

---

*కుండలీ కరణమునందలి సంఖ్య రాజారాంగారి పుస్తకము నందలి పేజీని, పేరాను తెలుపును.

'యము చేసికొనవలసియున్నది. బంధువుల యూర్లకు 'చైత్ర యాత్ర' సల్పుట యని ప్రయోగించుట కిది యుద్ధవర్ణనమా యేమి? వేసవికాలమున చైత్రమాసమున పాఠశాలలు మూసి వేసిన సందర్భమున చెప్పవలసినది విలాసమును సూచించెడి చైత్రయాత్ర యనుట యొప్పునుగాని, జైత్రయాత్ర శబ్ద వ్యుత్పత్తి యిటఁ బొసఁగ నేరదుగదా! నైఘంటికులు 'ఊఁకర', 'ఊఁకొను' అను శబ్దములను తీసికొనియుండిరి కాని, ఊకుడు శబ్ద మేసాహిత్యసంప్రదమున బుట్టిన గరళమో యెఱుఁగరాదు. ఎట్లయిననేమి? దానినీ సర్వజ్ఞుడుపయోగించి యుండె. సమ్మతింతమా!

కాని ఈనాటి పాఠశాలలు విద్యార్థి దృష్టిని ఎంతగా సాహిత్యం వైకి మళ్ళిస్తున్నాయన్నదే ప్రశ్న. ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థినే తీసుకున్నా, అతడి పాఠ్యపుస్తకంలోని పద్య గద్య పాఠాలను తప్పితే మరొక పుస్తకం చదివే అల వాటు లేదుగదా! అధవా చదివితే, అవి యిటు భాషాభి వృద్ధికిగాని, ఱటు నైతిక ప్రవర్తనకుగాని తోడ్పడని చెత్త పుస్తకాలేగదా! మూడు దశాబ్దాలనాడు దేశంలో యిన్ని పత్రికలు లేవు. పుట్టలోని యీసిళ్ళలా (శ్రీ పూతల పట్టు శ్రీరాములు రెడ్డిగా రన్నట్లు) యిలా యిన్ని నవలలూ వెలువడేవిగావు..... చిత్తూరు జిల్లావారికి ప్రాణాధికమైన గ్రంథాల జాబితా యిది—మహాభారతంలోని ఆది పంచకం, అందునా ముఖ్యంగా ఆది సభా పర్వాలు, పోతన్నగారి భాగ వతం, గోన బుద్ధారెడ్డిగారి రంగనాథ రామాయణం (3)

పై పేరా యందలి శబ్దజాలమునుఁ బరిశీలించితిమేని యీ రచయిత సాహిత్యము మీఁద దృష్టి యెంతగా నిల్పి యీ పుస్తకమును వ్రాయఁగలిగెనో యన్న ప్రశ్నయే మిగులును. వికల్పార్థమునుఁ దెలియఁజేసెడి 'కాని' యను శబ్దము నియ్యెడ నుపయోగింపఁదగునుగాని, 'కానీ' లు దుగ్గానులతో నిటఁ బనియేమి? పాఠాలను తప్పితే మరొకయని వ్రాయుట సమంజసమగునా? పాఠ్యపుస్తకమునందలి గద్య పద్య భాగములనుఁదక్క మరెయొక—అని వ్రాయనగును. 'విద్వత్క-వికులతిలక' బిరుద విభ్రాజితులైన శ్రీపూనాలపట్టు శ్రీరాములు రెడ్డిగారు 'యీసిళ్ళలా' అని చెప్పియుందురా? అసంభవము! అది 'ఊసిళ్ళ', వలెనో కాక 'ఇసుళ్ళ' వలెనో అయి యుండ వలెను. 'అందునా' అనుటలో తూగుటూయెలదై నూగు చున్న నందితిమ్మన్నతో "తాతా ఊతునా" యని తాంబూల చర్వణము చేయుచున్న తెనాలి రామకృష్ణుడన్నట్లు 'చెప్పు దునా' యను నర్థమున నీ పదము ముఖ్యముగ స్ఫురించుట లేదా? కనుక అది యిట 'అందులో' లేక 'అంశమను' అని యుండవలె ననుకొందును. 'పోతన్నగారి భాగవతం' కాదు. పోతనగారి భాగవతం అని యుండఁదగును. పోతన్న—పోతు గడ్డ, అను పదము లుద్దేశపూర్వకముగ నుపయోగించుటం జేసి పుంస్త్వ విశేషములపై యీ రచయితకు మక్కువ యెక్కువగా నున్నట్లు తోఁచెడిని!

సాంగోపాంగముగ, శబ్ద, శాస్త్ర; సాహిత్య దృక్పథ ముతో సమీక్షింపఁబూనిన వో నిది నిజముగ 'శవేశ్యాగుడి పేట'

(2-2) కాదు, శనైశ్చరుని పీడ కాగలదని తలంచి, యెంత చూచినను నీ రచయితకు సంప్రదాయ మంటలేదని తలంచి 'భాషానిషయికముగ జూచినచో నిది మిక్కుల దురదృష్టకరమైన సంగతి' (2-3) కనుక చంక్రమణవిధానమున సాహిత్యచరిత్ర మును చర్చింపఁబోవుదును.

"మళ్ళీ మొదటికే వస్తున్నాను. బహుశా 1941 లో కాబోలు సి. ఆర్. రెడ్డిగారిని చూచే అవకాశం, ఆయన ఉపన్యాసాన్ని వినే అదృష్టం యిగా రచయితకు దక్కింది. చిత్తూరు జిల్లాబోర్డు ఉన్నతపాఠశాలలో హైస్కూళ్లు విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఉపన్యసించాను." (2-4) అని వ్రాసిరి. రెడ్డొచ్చినప్పుడు మొదలాడ కేమిచేయగలను! పాపము!! 'ఆయన ఉపన్యాసాన్ని వినే అదృష్టం నాకు దక్కినది అని ఉత్తమ పురుషమున వ్రాయక 'యీ రచయితకు' దక్కింది అని మధ్యమ పురుషముగ వ్రాయుట యేలనో దుర్జ్ఞేయము.

ఉన్నతపాఠశాలలో హైస్కూళ్లు విద్యార్థులేమి? 'పేపరు కాగితం' 'బ్యాగు తిత్తి' అన్నట్లు. ఎలిమెంటరీ స్కూళ్లు పిల్లలు, కాలేజి విద్యార్థులునుఁగూడ 'వీరు వైస్ ఛాన్సెలర్' అయిన కాలమున ఉన్నతపాఠశాలలో కలసి చదువుకొందురు గావును.

శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు సీమనుండి మన దేశమునకు క్రీ॥ శ। 1907 లో తిరిగి వచ్చినప్పటికి "ఆనాటి

కింకా ఉత్తమసాహిత్యంయొక్క- లక్షణాలనుగురించి తెలుగు వారి కొక నిర్దిష్టమైన అభిప్రాయం ఏర్పడలేదు. అరసున్నలు, బండి 'ర' లు, కవులు పుట్టినచోట్లు మున్నగువాటిని గురించిన వాగ్యుద్ధాలే సాహిత్యవిమర్శగా భావింపబడుచుండేవి." (3-4) అని వ్రాసిరి.

దేశభాషలలో వ్రాయుట—ప్రజల యాచార వ్యవహారములను ప్రతిఫలింపజేయుట-విశ్వశ్రేయమును కాంక్షించుట- అను నివి సాహిత్యముయొక్క- పరమప్రయోజనములు. ఈ విషయమును

సూ: "స్వస్థాన దేషభాషాభినుతా స్సన్తో రసప్రలుబ్ధియుః
లోకే బహుమన్యన్తే వైకృతకావ్యాని చాన్య
దపహాయ."

అని నిగర్వచూడామణియైన నన్నయభట్టారకుడు ఆంధ్ర శబ్దచింతామణిలో భాషా పరిచ్ఛేద మూలసూత్రము : 5 నం దెన్నడో రూఢ మొనర్చియుండెను. ఆ యా నియమావళి ననుసరించియేకదా భారతాది యుద్గ్రంథము లాద్యముగ ప్రబంధ నవలా రచనమువకు కొనసాగినవి.

అట్లుగావున పరిష్కరణాపేక్షణీయమైన చరిత్రమును వ్రాయుచు, అజసున్నలపై నెఱిమన మ్మ్మించక - బండి 'తా'ల పైన బండ'ర'లు వెట్టక, ఉత్తమసాహిత్య మనగానేమి, వాని లక్షణము లెట్టివి? అన్న విషయము లితోధిక ముగ దెలిసియుండిన-చో నీ ప్రమాణ మీమాంసకు - మూల

ముట్టుగ - ముందుగనే నిర్వచించియున్నచో అందముగ నుండెడిదిగదా !

దైహికపోషణమున కాహారమాధారముకాగా మానవత్వమున కాధారభూతములగు మానసికాధ్యాత్మికాభివృద్ధికి సారస్వతము ప్రధాన పోషకద్రవ్య మగుచున్నది. అధ్యాపన లేనిచో మానసికాభివృద్ధియు, చింతన లేనియెడల నాధ్యాత్మిక దృష్టియు కలుగుట కల్ల ! ఈ రెండును నొనగూడి పశ్చాత్తాపముచే హృదయము సంక్షాళితమైనప్పుడు సంస్కృతి సిద్ధించును. ఇట్లు సిద్ధించిన సంస్కృతియే మానవత్వ ముఖ్య లక్షణము. మానసికమగు శక్తి నఖండముగ మార్చుటయేగాక సంఘజీవితమును సంస్కరించి, సమన్వయమునుగూర్చి, మానవత్వమును పరిపూర్ణముగఁజేసి అనిర్వచనీయమగు సాత్త్విక్ కానందమును గల్గించుటయ భారతీయ సంస్కృతీ లక్షణము ! కనుక యుత్కృష్టమగు నిట్టి చిత్తసంస్కారమును కలుగ జేయుదానినే సత్సారస్వతమని సాహితీవేత్తలనిరి.

పద్యయుగము గడచినతర్వాత గద్య బ్రహ్మశ్రీ కందుకూరు వీరేశలింగఁపంతులుగారి కాలము (1848-1919) నందును, శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహము (1867-1946) తెలుఁగున వ్యాసకర్తలలో ప్రథమగణ్యులైన శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు (1865-1940) గారల కాలమునమునఁ గావింపబడిన వాఙ్మయసేవ— ఆంగ్లసారస్వత సహవాసమున అప్పుడే ప్రారంభింపబడిన నవల, నాటక, ప్రహసన, విమర్శనాదికము లుత్తమసాహిత్యవర్గమునకుఁ జెందినవి కావా ?

ఉత్తమ సాహిత్య లక్షణములు యీ విద్వద్వరేణ్యులకు దెలి యవా ?

"శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి 'గయోపాఖ్యానము' నందలి, కృష్ణార్జునుల దెప్పిపొడుపులు ఆత్మ గౌరవముగల ఏ పెద్దమనుష్యుడును మాట్లాడియుండడము." అన్న కవికోకిల కూజితము లోకవేళ నీ రచయిత చెవులలో గింగురుమని ప్రతిధ్వనింప తాదాత్మ్యమున వ్రాసి యుండె నేమో యని సమర్థించుకొన్ననను, అది వారి నాటక కళా సంస్కరణమునుగురించిన యభిప్రాయముగాని సాహిత్య చరిత్రయెడల మాత్రము గాదని నాదు విన్నపము.

ఇంతి చెప్పనను ఆనాఁటి కుత్తమసాహిత్య లక్షణ ములు తెలుఁగువారికిఁ దెలియవని శ్రీ రాజారాంగారు యింకను వివాదము సేయుదురేని వీరి గిడుగు, గురజాడల కృషిని గుర్తింపనట్లగును. ఒక ప్రక్క వ్యావహారికభాషను ప్రోత్సహించుచు, మరి యొక దెస సంస్కృతాంధ్ర భాషా సముద్రముల నాపోశనముఁ బట్టిన అగస్త్యులైన శ్రీ గిడుగు వేంకటరామమూర్తిపంతులు (1863-1940) గారు కూడ తెలుఁగు తీరు నుద్ఘాటించి పాంచజన్యమును పూరించిరి. గుర జాడ వేంకట అప్పారావుగారు (1861-1915) 'ముత్యాల సరాలు', 'కన్యాశుల్కము' లను రచించి వ్యావహారిక భాషలో రచనలకు మార్గదర్శకు లయిరి. మహామహో పాధ్యాయ కొక్కొండ వేంకటరత్నంపంతులు (1812-1910)

గారు, జయంతి రామయ్య పంతులు (1860-1941) గారు మొదలైన పెద్దలు వ్యావహారికభాషోద్యమమును ప్రతిఘటించి ఆంధ్ర మల్లినాథ శ్రీ వేదము వేంకటరాయశాస్త్రులు (1853-1929) గారివంటి పండితులు ప్రాసిన గ్రంథములలో తప్పులు నిరూపించి ఆంధ్ర పండిత భిషక్కులు భాషాభేషజ ముజమును ప్రపంచమునకుఁ దెలియ జేసిరి. శ్రీ రెడ్డిగారికి పూర్వము ఉత్తమసాహిత్యోద్యమ చరిత్ర యిట్లుండెను. ఐనను, ఆనాఁటి కుత్తమసాహిత్య లక్షణములు తెలుఁగు వారికిఁ దెలియవని రాజారాంగారు పలుకుచున్నాఁడు గనుక దేశమున "సాంస్కృతిక పునరుజ్జీవనము వీరేశలింగంగారితోనే ప్రారంభమైనది" అనిన వారును, అకాడమీ బహుమతి ప్రదాతలును, ఐన శ్రీ దేవులపల్లి రామానుజరావుగారికేగాక దేశమున కంతటికిని యీ విషయమున జవాబు చెప్పవలసి యుండును. కనుక రామలింగారెడ్డిగారు విదేశీ విద్యావిధానముల నలవఱచుకొని వచ్చినప్పటికి ఉత్తమసాహిత్య లక్షణములనుగూర్చి తెనుఁగువారి కొక నిర్దిష్టమైన 'యభిప్రాయమేర్పడలే' దని చెప్పుట అసమంజసము, అసమీక్ష్యకారిత్వము నైన సాహిత్యసమీక్ష యని చెప్పవలసియున్నది.

అర్ధానుస్వారములు, శకటరేఫములు గ్రాంథికభాషయందలనాటినుండియు నేటివరకును ప్రయుక్తము లగుచునే యున్నవి. 'రేఫము' నకును, 'ఱకారము' నకును, అర్థముల సామ్యము లేదనియు, అర్ధానుస్వారము కలిసి లేములచే నొకొక్కప్పు డర్థము భేదించుటయగాక అపార్థమునుఁగూడ

బోధింపబడునని, చంద్రాలోకము (అడిదము సూరకవి), రేఫ, అకార నిర్ణయా (అప్పకవి పెదతిరుమలాచార్యుడు) ని గ్రంథకర్తలైన శబ్దములును, వీనియెడల యతి ప్రాస ములయందు మైత్రి కుదురదని కాకునూర్యప్పకవ్యాది లాక్షణికులునూ దమ తమ గ్రంథములలో బేరొక్కనియుండిరని వీ రెరుంగరు.

వ్యావహారికభాషలో నీ విభేదము నేరును, ముఖ్యముగ వీరును, పాటింపకుండిన నుండుదురుగాక ! నిర్దుష్టమైన యుచ్చారణమున కలవాటుపడిన పూర్వుల యీ విజ్ఞానమును, శబ్దస్వరూపము నైన, పారము పుట్టఁ బరామర్శ జేయక, యీ రచయిత యిట్లు యిద్దానిని కించపఱచుట యంతవ్యము కాదు.

కవులు పుట్టినచోటులనుగూర్చిన వాగ్యుద్ధములే సాహిత్య విమర్శనమనియు, తెక్కొనది కాదనియుఁ బూర్వులెవ రెక్కడ చెప్పిరో యీ విషయమును వీరు గ్రహింపరేల? ఇప్పట్టున నొక్క యుదాహరణమును చూపించుట యప్రస్తుతము కా దనుకొందును. బమ్మెరపోతన యొంటిమిట్టవాడా? కాక యోరుగంటివాఁడా యన్న యీతఁడే పుట్టనయించినప్పు డా యీ ప్రాంతముల నలవాటుగా నున్న దంతకథలు, స్థలపురాణములు, శాసనాద్యాధారములు, మొదలగువానివలన వాదోపవాదము లుత్పన్నమై సహేతుకముగ స్థలనిర్ణయము గావింపంబడువఱకును జరిగెడివి సాహిత్యదోహదములైన

విమర్శలుగాక మఱేమగును ? మానవజాతి యున్నంతవఱకును, భావప్రకటనమునకై భాష యుండవచ్చుగాని, కవి లేనిదే సాహిత్యము లేదు. అది లేని ప్రపంచము జడము. సమకాలీన సాంఘిక, వైజ్ఞానిక, రాజకీయాది విషయములు కవియొక్క సాహిత్యతపఃఫలమైన కావ్యమందు ప్రతిబింబితమగుచుండును. కాబట్టి ఆ యా కారణములచేత గవుల జన్మస్థలాదికమైన చర్చ సాహిత్యమునకు సన్నిహితమై యేల సహేతుకముగ విమర్శింపఁదగియుండదు ? కనుకనే చరిత్రపరిశోధకులుకూడ నిట్టిని విమర్శలు కావని భావించి చెప్పిన శ్లాఘనైనఁ గానము. హేతువాదరతులైన పండితులు వీరి వ్రాఁతలను వాడుకసేయ రనుకొందును. ఆ కాలమున శ్రీ క. రా. రెడ్డిగారు నవ్యసాహిత్య సర్వాతిశాయిత్వమున నొక్క వెలుఁగు వెలిఁగిరని చెప్పుటను కాదన మేమెంత వారము ! కాని, విమర్శ వ్రాయు పద్ధతి యీ కాలమునఁ జక్కఁగ నేర్పఱుపఁబడి యున్నయంతమాత్రమున, ఆ కాలమున కవుల పుట్టినతోటులనగూర్చి చర్చించుట సాహిత్య దోహదప్రక్రియ కాదనుటమాత్రమునఁ వీరి శాస్త్రీయోగ సౌకర్యమునుఁ జాటి చెప్పుచున్నది.

కవిత్వతత్త్వవిచారాన్ని రచించి ఆయన తెలుఁగు నాట సద్విమర్శాపద్ధతులకు శంఖుస్థాపన గావించారు. చిట్ట చివర తమ సాహిత్యాభిమానానికి గుండ్లపల్లె నరసమ్మ (జేజమ్మ) తండ్రి సుబ్రహ్మణ్యారెడ్డిగారు, గురువు కుప్పనయ్యంగారు—వీరే మూలస్తంభాలని సవినయంగా చెప్పుకొన్నాఁడను."

(4–1) అని వ్రాయుటలు సునిశితముగఁ బరిశీలించినచో ఆయ నను కనుఁగొన్న నాఁటికి తాను చెప్పినట్లు వాకిర్తినిగురిం చియే గాక, యానాఁటికిని వారి 'నవయామి' న్యాది పుస్త కములనుగూర్చికూడఁ దమ కేమియు తెలియదనియే చెప్ప వలసియున్నది. ఏలననఁగా—క. త. వి. విమర్శనము చిట్టచివ రన వీరన్నట్లు శ్రీ కట్టమంచివారు పై విషయములేమియు జెప్పకపోఁగా మొట్టమొదటనే "చిన్నతనమునుండియు నన్ను ఆంధ్రమున శక్తికొలఁది శిక్షితునిఁజేసిన గురుండును, భారత సారరత్నావళి, భాగవతసారముక్తావళి, యను గ్రంథము లను విరచించిన సరసుండును, అగు నా తండ్రి కీర్తిశేషుఁడు కట్టమంచి సుబ్రహ్మణ్యరెడ్డిగారియొక్క చరణములకు భక్తి ప్రీతు లమై నీ గ్రంథమును సమర్పించు చున్నా" నని వాసి వ్రాసి యున్నారు.

ఇంతకును "సాహిత్యాభిమానానికి మూలస్తంభా" లేమిటో తెలియరాదు. అది సాహిత్యభవనమునకు మూల స్తంభములవునా? కాదేని, పైని వ్రాసినట్లు శ్రీ కుప్పనయ్యం గారినిగూర్చి అ 'ఒకచోట' గ్రంథమునందో మరి మౌఖికము గనో చెప్పియుండవలసినది! దాచుట యేల? దాచిరి పో! దానిఁ దెలుసుకొనవలయునన్న అభిలాష మున్నవారికొఱకు విషయముల నిట యుట్టంకింతును. కట్టమంచివారి యింటికి హితులు, పురోహితులుగాగూడ నుండిన యీ కుప్పనయ్యం గారి యింటిపేరు శ్రేష్ఠలూరివారు. వీరి నామాంతరము శేషాచార్యులు. శ్రీ రెడ్డిగారికి నామకరణముఁ జేసి విద్యా

గురుపుగకూడ నుండి క్రీ॥ శ॥ 1894న స్వర్గస్థులైన నాటికి యీ అయ్యగారి వయస్సు యెనుబది యేండ్లని ప్రసిద్ధి. వీరు 'సర్వలక్షణసారసంగ్రహ' మను పేరున నొక గ్రంథమును ప్రాసిరి. ఆ యీ విషయము లన్నియు జిజ్ఞాసువులు రెడ్డిగారి 'వ్యాసమంజరి' లో నితోధికముగ కాననగును.

"ఇంతలో సాహిత్య క్షీరసాగరమథనంగూడా ప్రారంభమైంది. వేదం వేంకటరాయశాస్త్రి, జయంతి రామయ్యపంతులు, కొక్కొండ వేంకటరత్నంపంతులు మొదలైనవా రొకవైపున, గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు గారిలాంటివారు మరొకవైపున ఈ సాగరాన్ని మథింపసాగారు.

అక్కడ సాగరమథనం జరుగుతుండగా, చిత్తూరు జిల్లాలో ఏం జరిగింది?" (ర-శి)

ఉత్తమసాహిత్య లక్షణములనుగురించిన ప్రసక్తిలో యీ ప్రశ్న కుత్తరము చెప్పబడినది. పృచ్ఛ సేసిరి గనుక యిక్కడ చిత్తూరు జిల్లాలో యిప్పుడు సాహిత్య చరిత్ర గ్రథనము చేయబడినదని సూటిగ సమాధాన మొసగి యీ సాహిత్యవ్యూహమును చక్కదిద్దుదము. సారస్వత మొకడు బాలసంద్రమైనచో దానిని మథించిన ఉభయ వర్గములవారు బృందారక పుణ్యజనంబులని చెప్పుట వీరి మాటలలో వ్యంగ్యముగ తొంగలించుచున్న ధ్వని.

అనఁగా గ్రాంథిక భాషావాదులు పడగఁ బట్టుకొన్న దానవు లనియు, వ్యావహారికవాజ్మయవాదులు తోఁక పీకుడుగాండ్రైన దేవతలనియు, నన్నచో లభింపనున్న అమృతమంతయు నమగుల దేకదా? మరి అంతకు ముందుగ పుట్టిన నంజు? ఇంతకు నయ్యది యుద్భవింపలేదు కాబోలు! ఇఁక నంజుండని ప్రస్తి యేల?

గతించిన పురుషాంతరములలో జరిగిన సాహిత్యవ్యవ సాయ మంతయు నా పట్టున దానవత్వముగనుఁ, ఎయ్యది నూత నమైయున్నదో అయ్యది యంతయు దివ్యముగను అభివర్ణించి సాహిత్యమును సాహిత్యరాహిత్యముగ చర్చించుట యున్మాద మనఁదగునా?

మాటనగుసకు రాక్షసులును దేవతలు నొక తండ్రి బిడ్డలేగదా యని సమర్థింపఁజూచినను, దాయభాగమైన కీర్తిని పంపకముసేయువరుస సరిగా లేదుగనుక, అది సహేతుకము కాఁజాలదు. ఇప్పట్లు నిది ప్రాచీనమా? అర్వాచీనమా? అనెడి వివఁటును వీడి యుత్తమసాహిత్య మెచట నున్నను గ్రహింపవలసియున్నది. అవగుణ మాత్మీయమైనను, అనా దరణీయమే! గుణ మన్యులదైనను గ్రహణీయమే!।

2

"ఆధునిక కాంధ్రసాహిత్యంలో ప్రారంభమైన రగడ పద్యరచనకు సంబంధించినది గాదు. నన్నయ్యగారు వేసిన రాజమార్గంవెంట నాటికీ నేటికీ పద్యం ఒక ప్రధానమార్గంగా సాగిపోతోంది. లేదంటే సమర్థులైన కవులు పద్యాన్ని తమ భావానికి అనుగుణ్యంగా నడిపించారు. సమర్థులు కానివారు అలా కాకుండా తమ భావాలనే అక్కడికక్కడ మార్చుకుంటూ పద్యంచేత నడిపింపబడ్డారు. ప్రబంధకవిత్వం కాలక్రమాన మరిన్ని వైరివాలకాలు పోయింది. వ్యర్థపదాలతో వాపెక్కింది. శృంగార మన్నపేరుతో బూతు పరవళ్ళు ద్రొక్కింది. గణభంగం గాకుండా గురువును లఘువుగా కుదించి, లఘువును గురువుగా లాగి, యతులకోసం మతులు పోగొట్టుకొని, ప్రాసలకోసం గాసిపడి, చచ్చి సేయంగల విన్నపాలతో ఒక పద్యాన్ని ప్రాసి ముగించడం ఘనకార్యంగానే భావింపబడుతూ వచ్చింది."

శ్రీ రాజారాంగారు తమ సాహిత్యచరిత్ర రెండవ ప్రకరణమున మొదటనే — 'ఆధునిక కాంధ్రసాహిత్యంలో ప్రారంభమైన 'రగడ' పద్యరచనకు సంబంధించినది కాదు' అని చెప్పుటజూడ వీరికి లక్ష్య లక్షణ బోధకమైన ఛందశ్శాస్త్రము దురవగాహమై యుండ గ్రంథపరామర్శాది శేషుషీవిశేషచారంధర్యముగూడ నంతంత మాత్రమే

యని దోఁచుటయ గాక భావప్రకటనావేశమునఁ బ్రౌఢా
ణ్యముల నధ్యాసచే నేఁ దాగోడము చేసిరనుట యొప్పునఁ.

క్రీ॥ శ॥ 1660 వ సంవత్సర ప్రాంతమువాఁడైన కాకునూరి అప్పకవి తన కృతి తృతీయా శ్వాసమున నవ విధ ములైన రగడలఁ బేర్కొని విపులమైన లక్ష్య లక్షణముల నొసఁగి యుండుటవలన నంతకుఁ బూర్వ మేశతాబ్దము నుండియో 'రగడ' పద్యకవిత్వమునకు సంబంధియై ఛందో బద్ధమై యలవాటునం దుండియుండి యీనాఁటికే పిలక్షణమై యొప్పియుండుటవలన నయ్యది కావ్య ప్రబంధ కాలారంభము (1380-1650) నుండియుఁ నాధుని కాంధ్రసాహిత్య ప్రపంచమువలెనుఁ క్రమక్రమముగ గమియించినట్లు నిస్సం శయముగ జెప్పవచ్చునాఁటను పండితు లంగీకరించుటయ గాక ఏ సాహిత్యాభిమానియుఁ గాదనఁజాలఁడు. "సూనుని పూర్ణతిలకావిలాస" కర్తయైన శ్రీ చెళ్ళపిళ్ళ నరసకవి (1800) ప్రభృతుల కాలమునుండియుఁ బ్రవర్తిల్లిన దాని నాధునికాంధ్రముగ వ్యవహరించి వాఙ్మయపరిశోధకులు తమ గ్రంథములయందు భాషా శాస్త్ర విషయముల నుల్లేఖించు తఱి యుద్ఘాటించియుండఁ, నీ 'రగడ' నిజముగ రగడ యౌనని యెఱుంగక సాహిత్యస్థానమున నలఁతి యలంతి వాక్యము లచే వ్యత్యస్తము చేయఁజూచుట దుస్సహము! దుస్సా హసము! దుర్మేధావిలసితము!

భారతీయ సంప్రదాయమున నాంధ్రులయౌన్నత్య మును పదిలపఱచెఁ వాఙ్మయ వ్రజపేటిక యనఁదగిన సాహిత్య

చరిత్ర వంటి గ్రంథమును సక్రమవిమర్శనాంజనసాహాయ్యమున గ్రహించి సాధించిన నిజ నిధానములఁ జూపించి-

"ఓరా! హరి వచోరసస్థితి, యహా
హా! శబ్దదాంపత్య, మ
య్యారే! పాద ద్వయక్రమంబు, భళి! శ
య్యారీతు లోహో! చమ
త్కారం బద్దిర! జాతి వార్తలు ఫురే!
ధారా సహూరూఢి మం
చారా! రాజదలంకృతుల్ కవులలో
మాన్యుండ వీ వన్నిమాన్."
(సూచన సోమనాథుఁడు.)

అని యనిపించుకొనినట్లు గ్రాయక మనసునందలి మక్కువ కొలఁదిని కలిగిన సంకల్ప స్వప్నపరంపరలోని యూహా గానములు సేయవచ్చునా? రగడ విషయమున నీతఁడు నిరర్గళించిన కళాభిజ్ఞతనుబట్టి యీ కృతి యెంత వఱకు కృతార్థతఁ జెంది రెండవపుటలో వీరే వచియించినట్లు చెత్త పుస్తకముగ గాక వాఙ్మయమున నేస్థాన మాక్రమించి కొనఁగలదను విషయము నభిజ్ఞులు నిర్ణయింతురుగాక!

'ఇది ఉంతవ్యము గాఁ' దని, నే నింత జెప్పినమీఁదట జగడమునకుఁ బర్యాయపదమైన 'రగడ' నిప్పట్టున వాడితినని తాను సమర్థింపఁ జూచినప్పుడు నేను నుపక్రమణికలో చెప్పినట్లు భావోచితమైన పదమును వెదకికొనఁజాలక సందర్భ

శుద్ధిని గమనింపఁడయ్యెనని మఱియొకసారి పాఠకలోకము మోల పరిస్ఫుటము గావించినట్లగును. అంతియేగాక— నన్నయ్యగారు వేసిన రాజమార్గమువెంట నాటికీ నేటికీ పద్యం ఒక టేరకంగా సాగిపోతోంది—అని యాకొందనే వారన్న వాక్యము నాయీ ఖండనమునకు మండనము గావించును. 'లేదంటే సమర్థులైన కవులు..... *పద్యంచేత నడిపింపబడ్డారు—' అన్న వీరి మాటలనంగీకరించి సమర్థులైన చారిత్రకులు సత్యమును తమ యన్వేషణముతో సంధానము చేసి రచియింపఁగా— అసమర్థులట్లుఁగాక, సత్యముల నక్కడి కక్కడ మఱుగుపఱచి యీ రచయితవలె చరిత్రచేత నడిపింపఁబడిరని చెప్పుదును!

"ప్రబంధకవిత్వము కాలక్రమాన మరిన్ని వెట్టివాల కాలుపోయి" వా వెక్కిఁతే వీరి సాహిత్యరచన ఏకకాలమున యిఁకిన్ని మొట్టికాయలువేసి వ్యర్థాలాపములతోఁ నష్టపిని గల్గించి చరిత్రవేరిటి బూతులబుంగయైనదని చెప్పుట యస మంజసము కానేరదుకదా!

"గురువు లఘువుఁజేసి కుంచించి కుంచించి,
లఘువు గురువుఁజేసి లాగి లాగి
కవితఁజెప్పినట్టి కవి గులామును బట్టి

---

*.....ఇట్లు సూచింపబడిన స్థలమునందలి విషయము పూర్తిగ ముందే వ్రాయబడినదని మనవి.

ముక్కు గోయవలయుఁ ద్రొక్కిపట్టి— "అను కవిత్వ మును— 'కాళ్ళపాకవరి కవిత్వము కొంత తన పైత్యం కొంత' అన్నట్లు మార్పఁజేసి— 'గణ భంగముకాకుండా... భావింపబడుతూవచ్చింది." అని వ్రాసి వీరు తమ భావుకత్వ భాండాగారమును సాహిత్యసంపాదకులకు జాలి వెట్టుచున్నారు.

ఇట్లు శ్రీరంగనీతులు చెప్పి "చేసింది కవితా తపస్సు— అర్జించింది చిరయశస్సు—వారిది నిండుమనస్సు (7-4) ఈకకు ఈక గా, పోకకు పోక గా, (12-1) చాటునా మాటునా (12-2) అష్టావధాన కష్టావలంబనాన్ని (14-2) నజ్జుగుజ్జయిపోతున్న దీనులు హీనులు (25-2) అతుకులుకోతుకులు (26-7) నిద్రనుక సరి నిశాకాంతను కొసరి, లౌకికమైన ఆలోచనలు అవ్వలికి విసరి (30-1)" అనుచు కోడలికి బుద్ధిచెప్పి..... అన్నట్లు తాము చేసినదేమి? ఇది ప్రాసము కాకిపోయినచో అంత్య ప్రాసమా! చింత్యప్రాసమా?

ఇప్పట్లు కవి సామర్థ్యమును గురించి యించుకవివరించుట యప్రస్తుతము గాదనుకొందును.

కవియొక్కకర్మయే కావ్యము. దశరూపాత్మకముగ నీ కావ్యశబ్దమును మొట్టమొదట వాడినవాఁడు భరతుఁడు. ఈ కావ్యశిల్పమునుగూర్చి యాలంకారికులు నిర్వచనము చేసి యున్నారు. కళాకారుడు వ్యస్తశిల్పమున కేవలము చంచల సితినే చిత్రీకరింపగలఁడు. కాని, కావ్యశిల్పమున కవి క్షణ క్షణ చంచల్యమాన వివిధదశావిశేషములను శబ్దవర్ణసహాయ

మున చిత్రించి కన్నులకు కట్టినట్లు చూపింపఁగలడు. ప్రతి భావంతుఁడైనయాతఁడు హృద్యమైయనవద్యముగ గద్యమున సౌష్ఠవోపేతముగఁదోచిన యదార్థమైన కావ్యభాషకు లయా న్వితమగుచందస్సనుగతమగుచుండ, ప్రకృతికి భాష్యప్రాయ మైయ్ దృశ్యాదృశ్యములయందేదేని మూలికమైనభావము నొండుగైకొని కార్యకారణ శృంఖలబద్ధమైనయూహను దానికి జోడించి, పూనసృష్టిగ పరివర్తనముఁజేయు నపేక్షించి, రహస్య దర్శనదక్షుఁడై యద్దానిని పద్యకావ్యముగమార్చి నీరస లోకమునుండి రసమయప్రపంచమునకుఁ బయనించునను విష యము—శ్రీ రాజారాంగారికి హేలీయము. కనుక అందుల కియ్యకొనక ఛందస్సాహిత్యరాహిత్యమైన సందుగొందుల వెంబడిఁబడి పయనించుచు తమగణమునకు భంగముగాకుండ దక్షులపై బహుపాతముంచి శబ్దస్వరూపమైనఁదెలియని వారికిఁ జక్రవర్తిత్వమునంటఁగట్టి పెద్దవాఁడని పొట్టిగకుదించి, చిన్న వారినిఁబెద్దగ సాగదీసి గౌరవమును లాఘవపఱచి, లఘుత్వము నకు గురుత్వమిచ్చి, యాత్మీయప్రక్రియాజన్యవిన్యాస సామర్థ్య మును లెస్సగా ప్రకటించుకొనిరి.

"మహారచయితలకు నమస్కారములు*," పెట్టి సాహిత్యనందనోద్యానమున వికసింపనలసివ తోడిరచయిత లకు అభినందనలుజేసి, మిగిలినవారి కీమూటలనుఁ జెప్పు చున్నానుగనుక, ఆ మిగిలిన కవిమాత్రులకుఁగూడ గురువును

---

*వీరు కవికులములో చేరరు గనుక కవులకు నమస్కారము వైర్థకము.

లఘువుగ కుదించి, లఘువును గురువుగా లాగి పాదపూరణము కొఱకు శ్రమపడవలసిన పనియుండదు. చేతగాని చచ్చుచదద్దమ్మ యెవ్వండైన నొక్కడొకవేళ యట్లుచేసినను, వీరి సాహిత్య చరిత్ర సస్మాదృశులనలె నద్దానిని కవిత్వముగఁబరిగణించు సంఘముండదు. కనుక ఘనకార్యముగ నట్లీవిషయమును భావించినవారెవ్వరూ యెప్పటినుండి యీవిధమునుస్మృత ముగ వచ్చుచున్నది. అను విషయమించుక వికస్వర స్వర ముతో నిస్పృతముగ చెప్పక తప్పుకొనుట యేల?

అధ్యయనమునందలి షడంగములలోనొకటియైన ఛందస్సునభ్యసించిన యనంతర మాత్మస్పృష్టికై కవిత్వమల్లు నప్పుడభ్యాసికి తాత్కాలికముగ ఛందమునుబంధముగనుండినను, గ్రంథపఠనానుభవమువలనను, గురుముఖముననుఁ బదబంధ ప్రభుత్వము సంపాదించి పట్టుభద్రుడైనతరువాత 'నడువఁగా నడువఁగా నడుగులు తడఁబడక' వరుసపదములయుండైనను విజయమునుగాంచు బాలుని పగిది, ప్రతిభాపాండిత్యములధికమై, ఉత్కృష్టమైన చిత్తసంస్కారమునుఁగలుఁగజేయు, కావ్యహేతుకములయిన, శక్తి, వ్యుత్పత్తి, అభ్యాసములను నీతియము ప్రయోగయందుపలెఁగలిసికొని ప్రయోగసామర్థ్యముఁగల్గింప హృదయమున నేమూలనోదాగియున్న భావములు కైశికాద్యివృత్తిభేదములచే వివిధ సంయోజనావిశేషములు పొంది, యుద్రిక్తములయి రసనిష్యందమగు రమణీయ వాక్యరూపమైన సూక్ష్మశరీరముఁదాల్చి ఉత్తేజితములై ఛందోమయమైన స్థూలరూపముగమారి, అభిధ, లక్షణ, వ్యంజ

నాద్యలంకారములతోఁగూడి పరాకాష్ఠనుఁజెంది, పిమ్మట లయా సౌందర్యముల సాహచర్యమువలన నుత్పత్తిమములై నిరర్గళమైన కవిత్వసుధారయై ప్రవహించునని వాసనలేని వారికెట్లు తెలియును ?

తగినంత శబ్దసంపద సంపాదింపనందున హృదయమున భావములున్నయంతమాత్రమున, కవిగాని పండితుడు మూగ వానివలె నెంత శ్రమించినను, ఎన్ని నానార్థరత్నమాలలు త్రిప్పినను రసవత్తరపద్య మొకవేళ వ్రాయనేర్చునేకాని, వచింపనేరడుకదా ! వశ్యవాక్కయినకవి యీ పనిని మేధా ప్రధానమైన సంవిధానకల్పనలతో సహజసుందరముగ ననా యాసముగఁజేయఁగలడు. ప్రతిభతోబాటు పదజాల మెంత వశంవదమయియుండునో కవియంతగ రాణించును.

"కావ్యాలంకరణజ్ఞమేవ కవితాకన్యా వృణీతే స్వయ"మ్మను సుభాషితము ప్రకారము విహాయన సార్థకాభిధమయ్యును చరణాయుధము ధరణీతలముననే సంచరించినట్లు సముద్ధతుఁడైన యీ రచయిత సాహిత్యమునుగూర్చిన వాగ్మిత కొఱఁతవడ నీపుస్తకమున యుదాత్తమైన భావోద్ధరణమును చేయఁజాలక, సత్యము వక్ష్యమాణ విధమున ముచ్యమానమయియుండననవసరముగ అధ్యారోపములుఁజేసి యుపజాపకుడయ్యెను.

మహాకవులగు శ్రీరంగం శ్రీనివాసరావువంటి 'శబ్ద ప్రపంచసమ్రాట్టు' లు ఛందస్సున తోసిరాజని భావావేగ

మఁతో పరువిడినను, ఛందస్సును దానిపిఱుందన పిలువకయ పరువిడినది. రచయితకు—అనఁగా—కవిగానివానికది బంధ మగునని యితఃపూర్వమునఁనే వచియింపబడినది.

చచ్చినపిమ్మట విన్నవించుట యననేమి! అట్టిది జఁగ బోదుగనుక అది ఘనకార్యమైనను జరుగుటకు వీలులేదు. అట్లగుటఁజేసి మరియొక పుట్టుకయందైనను తాను వ్రాయఁ గలుగుదునను నమ్మకము వీరికిఁ గలయందేనియుఁగలుగఁ బోదని గట్టినమ్మకముండుటవలననే పద్యములు వ్రాయుటయే, మహాపాపమని కవిత్వముమీఁదికసిత్వమున ఛందశ్చర్యా మర్యాదాపర్యవస్థముగ సందేశము చేయఁబూనినట్లున్నది.

నేనింతగఁజెప్పినప్పటికిని రాజారాంగారంగీకరింపక పోయినచో నీవిషయమున శ్రీకట్టమంచివారు వీరియభిమానము నకుఁబాత్రమైన "వరదరాజ శతకము" నందలి పీఠికలో నుట్టం కించిన మాటల నీకిందఁబొందుపఱతును. కంటితో చూచి చూచి గణములను, యతులను, ప్రాసములను పరీక్షించు కొనుచు పద్యములు వ్రాయునట్టి మూఢులు తఱచుగలేరు కాఁబోలు! పద్యమునుచవువునప్పుడును, భావములోఁదీపు నప్పుడును, శబ్దమునుబట్టియే యదిసరిగానున్నదా, లేదా యనుట కవిత్వశక్తిగలవారికన్నను అప్రయత్నముగదోచును" అనుటను వీరంగీకరింతుననుకొందును. ఇది ప్రసిద్ధులైన ప్రాచీనుల యుదాహరణము, కనుక కాదనజాలరు.

శ్రీ రెడ్డిగారికి యింటిపేరే స్వగ్రామమనియు ఆ (చిత్తూరు) తాలూకాలోనే మొగసేగుప 'కట్టమంచి' యని

రెండూళ్లుండఁ దానుచెప్పిన మైలుదూరములోని కట్టి
మంచియే కట్టమంచి యగునన్నెడి యపోహను ముందుముందు
పాఠకులకుఁ గష్టమగుననియును వీరికేఁ దెలిసియుండినఁగాఁగుం
డును. "కవులు పుట్టినచోట్లు సాహిత్యవిమర్శలు కా" వని
కాఁబోలును రెడ్డిగారి జన్మస్థలాదికములనుగూర్చి యింత
కేనియుఁ బేరొక్కనరైరి. ప్రసిద్ధులైన పాఁకాల రాజమన్నాపు
గారి దీపాకాలయే యనుకొనుటట్లు పొసగును, ఎందఱుకు దెల
యును? క్రీ॥ శ॥ 1630 ప్రాంతమువాఁడైన "చేమకూరి
వేంకటకవి విజయవిలాసం తర్వాత జాదాపుగా రెండునందల
ఏండ్లదాకా ఆమాత్రం కావ్యంగూడా వెలువడ లేదంటే, అది
సాహిత్యచరిత్రలో క్షీణయుగంగాక మరేమౌతుంది? జాతి
పరపీడనకింద ప్రమగ్గినకోఁజులు, కవులు చిల్లరజమీందారుల
ప్రేమాల భట్రాజులగా మారిన దుర్దినాలు. సాహిత్యాకాశ
మంతటా అమావాస్యచీకటే చిందులుద్రొక్కంది." (6-2)
అని నన్నయ్యమొదలు నిన్నటివఱకు నన్నియుఁజదివినవారి
పలె మనయన్నయ్యగారు వ్రాసిరి. ఇది వీరి డొక్కశుద్ధికి
నిదర్శనము. తాపేవారి హృదయోల్లాసవ్యాఖ్యలోగూడ నీ
విషయముండదనుకొందును.

తంజావూరు, గద్వాల, మధుర, బొబ్బిలి, పిఠాపురం,
నిజయనగరము, వేంకటగిరి, వనపర్తి, అమరావతి, ఆత్మ
కూరు— ఇదియదియననేల, సమస్తాంధ్రదేశములోని సామం
తుల, ధనికుల సభలును "విద్యానగర భువనవిజము" లంతరిం
చిన తర్వాత వాఙ్మయరంగములై విలసిల్లినవి. సరస్వతీ

పుత్త్రిలనఁదగిన నాయకరాజుల కాలమున సలక్షణమైన యాంధ్రశారద, పుత్త్రినియింటంబలె ఘోషింపఁబడలేదా? కావ్య; ప్రబంధ; లక్షణ; శాస్త్ర; అనువాద; శృంగార; శ్లేష; శతక; గేయ; దండక; గద్య; నాటక; కవులెందరో వెలయ నాకాలమున నాంధ్రవాఙ్మయ మహోద్యానము విరిసోనలం గురిసి దేశమంతటను సుగంధమును వెదజల్లుచు సుమనోమనో మోదనముగావింపలేదా? సుంత యోచింపుడు.

పిఠాపురము జమీందారీలోని చంద్రమపాలెమున జన్మించి కందరాడకుఁగరణమైన కూచిమంచి తిమ్మకవిసార్వ భౌముఁడు కాలము (1690-1756) నను, గంభీరోహుళ్యను ననుప్రబంధ లాక్షణికకవులును, అయ్యల—భాస్కరాఖ్యులు (1760), కానాల నరసింహకవి (1750), పరశురామపంతుల గంగులింగమూర్తి (1770), మొదలైన శాస్త్రకవులును.

---

*కవులకాలములు స్థూలముగఁ దెలుపఁబడినవి.

వక్కలంక వీరభద్రకవి (1720), మంగళగిరి ఆనందకవి (1750), వేంకటగిరి సంస్థానాస్థానకవియైన గోపీనాథం వేంకటకవి (1820), ప్రభృతియాంధ్రీకరణకవులును, శుద్ధ ద్రావిడదేశమున విజయవిలాసముంబోలె కృతులను వెలయించిన సముఖము వేంకటకృష్ణప్పనాయకుడు (1770), లింగనమఖి కామేశ్వర కవి (1660), శేషమువేంకటపత్యాది (1710) శృంగారకవులును, గద్వాలప్రభువుల నాశ్రయించియుండి, శబ్దాలంకార చిత్ర, బంధకవిత్వములు కుప్పలుతిప్పలై యుండ, గ్రంథరచన గావించిన కాణాల పెద్దనసోమయాజి (1750), మరింగంటి సింగరాచార్య (1750), కంకంటిపాపరాజు (1780), నారన సూరనాది (1780) కావ్యకవులును, పోడూరి వెంకరాజమాత్యుడు (1800), నెల్లూరి వీరరాఘవకవి (1715), మున్నగు శ్లేషకవులును, కామసముద్రం అప్పలాచార్యులు (1775), రత్నాకరము అప్పప్పకవి (1790), ప్రయాగకామేశ్వరకవి (1780), కాళ్ళకూరిగోవిందకవి (1320), పుట్టుకతోడనే మూగవాడైన కంఠీరవరాజు (1800), యిట్లెందరెందరో కవులెన్నియేని గ్రంథకుసుమములతో ఆంధ్రభారతి నర్చించి యుండ, విజయవిలాస విశేషములబునికి పుచ్చుకొని యద్దాని సరసను నిలువగల గ్రంథమూరెండుశతాబ్దులలో నొక్క టియు, వెలువడలేదని కవికృతికి ఏకృతియొదవ గృహనామ కృతి విషయమైనజేయక-"ఏగతిరచియించిరేని సమకాలము వారలు మెచ్చరేగదా!" అని వేడినిట్టూర్పులతో నిర్వేద

మునుఁ బ్రకటించిన చేమకూరవెంకటరాజుకవి నాశ్వాసింప సమకట్టిన యీరచయిత తన్నుతాఁసుదెలియక యిట్లుడ్డాడిడ్డి మైన యొరగొడ్డెములాడి కావ్యములపేరెత్తి విమర్శించుట భావ్యమగునా? గ్రంథపరామర్శనము, యుగలక్షణసమన్వయ విధానము, వలసినంత డెలిసికొనకనే—'అభ్యాసము కూసు విద్య'—గా కథనువలె సాహిత్యచరిత్ర వ్రాయఁబూనుచో నయ్యది 'ఋణయుగము' గాక మఱేమగును? 'ఆమాత్రము కావ్యమెట్లగుపడును' అనమనసొచున్నది.

రాజకీయముగ చూడ్కులు నిగుడించి "జాతి పరపీడన క్రందమ్రగ్గినరోజులు ..... (గీ-2)" అని చేమకూర వేంకట రాజు తర్వాత సర్వాంగణముగ నభివృద్ధినొందిన యిర్వది దశాబ్దముల కాలపు (1630-1830) సాహిత్యచరిత్ర నభినర్ణించిరి. ఇది శుభాస్పదమందుమా?

వాల్లభ్య లభ్యులైన వల్లంపాటి వెంకటసుబ్బయ్య, కలువకొలను సదానంద, రాజేంద్ర, కాసారం కుప్పుస్వామి ప్రభృతి మిత్రగణము విషయమున శ్రీ రాజారాంగారు చేసి నదిమాత్రము—"బొంకరా, బొంకరా పోలిగా అంటే తంగు టూరి మిరియాలు తాటికాయలంతేసి" అన్నట్లు, భట్రాజుల స్తుతిగాక మరి యేమగును? ముందుగఁ బ్రస్తుతాంశమగు-'సరస్వతీ కమనీయనృత్యము' ప్రారంభమైన స్థలమునుగూర్చి పరామర్శించి, విజ్ఞులేమనుచుండిరో విని యవ్వల నాయా వ్యక్తుల ప్రస్తుతి వచ్చినప్పుడు వీరి హృదయసౌహార్ద్రతకు,

విమర్శనమ్ము

సత్యనిష్ఠకు మచ్చుతునకలవంటి యుదాహరణములను ముచ్చటించితును.

"ఆచీకటి విచ్చిపోయి, సుప్రభాతంకావడానికి చాలకాలంపట్టింది, మళ్ళీ గోదావరీ నదీతీరంనుంచే కవితాసరస్వతి కమనీయనృత్యం ప్రారంభమైంది. సాంప్రదాయిక కవితాపద్ధతులు చెక్కుచెదరకుండా శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు ఒక్కచేతివీదుగా భారత, భాగవత, రామాయణాలు ప్రాయడానికి పూనుకున్నారు. (6-3)" అన్నారు. మార్గాయాసమున మైమఱచి సిద్ధాశ్రమోపాంతభూముల నిద్దరవోయిన రామలక్ష్మణులను—"ఉత్తిష్ఠ ఉత్తిష్ఠ గోవింద, ఉత్తిష్ఠ గరుడధ్వజ" అని గాధేయుడు ప్రబోధించిననాడే—అనగా ప్రొద్దులోనే చీకటివిచ్చిపోయి సుప్రభాతమయియుండినది. కాబట్టియే ఆదికవి యావిధముగ ప్రవాసియుండెను." హేలాపుర ప్రాంతమున గోదావరీ నదీతీరమునందలి రాణ్మహేంద్రవరమున వాగనుశాసనుడు భారతమును రచియించిన తర్వాత అనిచెప్పకయే "మళ్ళీ గోదావరీ..... ...అన్నాను. ఆమాటయును సాహిత్యచరిత్రకు సన్నిహితముగలేదు. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు(1866)మొదలైన విద్వత్కవులీ యితిహాసాదులను, మరలనాంధ్రీకరించుటగూర్చి—"ఆధునికులలోనొక్కరు తెనుగుభారతము, సంస్కృతమునకు సరిసైనభాషాంతరీకరణముగాదనియు, నందుచే విషయగ్రహణముగూర్చినబాధలు కొన్నివాటిల్లెననియు, సెలవిచ్చియగాక, యధికారణంబుగ దాను నూతనాంధ్రీకరణము

నకుఁ బూనవలసినవాఁడై తమ విధిని. కవిత్రయసువారి యుదాసీన్యమును నిందించుచున్నట్లు తోచెడిని," అన్న కవిత్వతత్త్వ విచారము (ముద్రణ 1914) 7వపుటలోని శ్రీ రెడ్డి యభిప్రాయము నీ రచయిత యంగీకరించెనో లేదో చెప్పఁజాలము. కాని ఆంధ్రవాల్మీకికోకిల శ్రీ వావిలకొలను సుబ్బారావుగారు (1863) పినాకినీ నదీతీరమున నొంటిమిట్ట లోని సాహిత్యోద్యానమునందలి మాకంద తరుశాఖికపై నుండిపలికిన కలకూజితములు వీరి తలంపునకు రాకపోయిన వేలకో ?" గడియారాలవంటి విద్వత్కవులు రాయలసీమలో కావ్యసృష్టికిపూనుకొన్నది "వేంకటపార్వతీశ్వరకవులు[1880-82] 'ప్రకాంతసేన'తో మేలుకొల్పినతరాతనేనా ? అంతకు ముందీరాయలసీమలో కావ్యగానమే వినఁబడలేదా" ఆ సంరంభంకూడా చిత్తూరుజిల్లాకు మరింతఆలస్యంగా వచ్చినదా ? [7-1] ఇది నిజమేయగునా ? పదార్థమే తెలియని యీ బ్రహ్మకోశ వ్యాఖ్యానములేల ? అని నేను ప్రశ్నింతునేని—"పాఠక మహాశయా ! ఇది కవులచరిత్రకాదు, రచయిత్రీమణుల చరిత్రకాదు, చిత్తూరుజిల్లా సాహిత్యచరిత్ర సుమా ! ఈ విషయమును, యిదిసమగ్రమైన సమీక్షకాదు, ఒకరచయిత యొక్క- అభిప్రాయవేదికమాత్రమే" అని తొలిమాటయందే నుడివియుంటినని హెచ్చరించినను, పేరుకుఁదగినట్లు సాహిత్యచరిత్రము సంకల్పముగను, వివేచనముతోడను సమీక్షించియుండవలసినది. అట్టిసమీక్ష వీక్షగ్రంథమున పదిలింపఁబడకవదిలింపఁబడియున్నది. గనుక, సాహిత్యపరముగ, తొలి

మాటలో చెప్పినదొకటియు, మలిఘుడియయుందుఁ జేయున దొకటియునయ్యెను.

చరిత్ర జెప్పువై కరియందలి శుష్క-త్వమును తగ్గించుట కొఱకును, స్వభావోక్తిదక్క-తక్కిన యతిశయోక్త్యాద్యలం కారము లెడనెడనేక దేశగతమైయుండఁజొప్పించినను, అయ్యది అంతరూఢమైయుండునేకాని వాచ్యమైయుండఁ జనదు. తప్పనిసరియై సకృత్తుగ నొకవేళ యట్లుండవలసినచో నచ్చటనైనను అలంకారప్రాచుర్యమువలనఁజరిత్ర గతి కూంతిత మైనదనియే చెప్పవలసియున్నది. సత్యమయమైయుండఁదగిన చరిత్రమున వాచ్యమైన వక్రోక్త్యాదులకధికమైన స్థానములేదు.

కీర్తికాముకత్వమున కర్తవ్యమునుమఱచి ఆవేశకావేష ములతో భూషాదోహముసేయువాఁడై చరిత్రమునకు వ్యత్య యముగల్పించెఁ గచయిత గ్రంథమును విమర్శచేసిన నకృ త్యమా, సుకృత్యమూ? మఱి సాహిత్యారాధకులై, స్వార్థ మునువీడి, నిరంతరభూషాభ్యుదయ జాతీయోజ్జీవన సంఘో ద్ధారణాప్రయత్నములఁజేసిన వారినేల ప్రీతిపాత్రులుగ చేయువఁ జేపుచ్చుకొనరాదు? మొత్తమీఁద నీపొత్తము, బదువువారికే తిక్క-లకును మెడమీయక, చిత్తమున కెక్క-నట్లు వివరణము సేయఁ గేల? అను సందేహమునకు పలుపోకలఁబోవు చిత్తము, ప్రహరీగోడలచే నెట్లువిరుద్ధముకాఁజాలును? సకలగుణసంప న్నుండైన చక్రవర్తిపై విసుగుదగిలిన మనస్సుతో సాహిణి సహావాసమున పేక్షించిన సందర్భములు లేవాయని సమాధా నము సెప్పుకొనవలసియున్నది.

విఖ్యాతచరిత్రులయిననను మన రాజారాంగారు తమ గ్రంథమున స్థానమునీయక చరిత్రహీనులఁజేయఁజూచిన కొందఱి సాహిత్యసాధకుల యుదంతమును సోదాహరణముగఁ జూపించి యవ్వలికిఁబోవుదును.

1. పొన్నకవి [క్రీ॥ శ॥ 950 సం॥]

క. "వేంగీవిషయవతై్రభువ
నంగళొళగ్గళ దవిషయముపమాతీతం
... ...

ఉ. "అధరణీవధూతిలక ... ...ప్రియాకటా
క్షోదర విభ్రవ భ్రమణమ గ్గళవగ్గదొక్కమ్మనాడు వి
ద్యాధర లోకమే... ... ..."

క. "పుట్టుదొదు పుంగనూగొడ
పుట్టు దుదపరిమిత ... ..."

అను శాంతిపురాణవచనమునుబట్టి యలనాటి వేంగీ విషయమునందలి కమ్మనాటిలోని పుంగనూరు [ప్రస్తుతము చిత్తూరుజిల్లా] యీ పొన్నకవి నివాసస్థానమని తెలియుచున్నది. కర్ణాటభాషాకవులలో 'రత్నత్రయ' మని పేరెన్నికఁగన్న 'పంప, పొన్న, రన్న' లనువారిలో ద్వితీయుండయ్యును, నద్వితీయుండైన యీతండు క్రీ॥ శ॥ పదియవ శతాబ్ది యుత్తరార్ధ ప్రాంతమున జీవించియుండి 'శాంతి పురాణము' 'జినాక్షర

మాల', 'భువనైకరామాభ్యుదయము' లను గ్రంథములను రచియించియుండినట్లు సాహితీవేత్తలు చెప్పిరి. ఇట్టి మహా కవిని,— చిత్తూరు జిల్లాలోనివానిని— కన్నడిగుఁడు కదా యని మన కథారచయితయైన శ్రీ రాజారాంగారు కన్నడించి తమ గ్రంథమున నైకొనరోయనూహ్యము.

2. కురవి రామకవి (1720)

క్రీ. పదునెనిమిదవ శతాబ్దము పూర్వార్ధాంతమున జీవించియుండి కార్వేటినగర సంస్థానాధీశ్వరులచేఁ బోషింపఁ బడిన యీరామకవి అరశాణిపాల వేంకటాధ్వరి విరచితమైన 'విశ్వగుణాదర్శ చంపు' వను గ్రంథమునకును; అప్పయ్యదీక్షితులవారి 'కువలయానంద' మునకు 'మకరందరుచి' యను పేరను; అనంతభట్టకవి శిగోమణివిరచితమగు చంపూభారతమునకు 'లాస్య' మనుపేరను, విఖ్యాతమైన వ్యాఖ్యలువెలయించుటయగాక 'దశరూపకపద్ధతి' యనుపేర నాటకకళకు సంబంధించిన యొక ప్రత్యేకశాస్త్రగ్రంథమునుకూడ నీ మనీషిసత్తముఁడు రచించియుండెను. అలభ్యము, అముద్రితమునైన వీరి 'విశ్వగుణాదర్శ వ్యాఖ్య' ను 'టూరెంటో' విశ్వవిద్యాలయమున సంయుక్త సంస్కృతాధ్యాపకులుగానున్న శ్రీ టి. వెంకటాచార్యులుగారు ఆంగ్లానువాద లఘుటీకలతో ప్రాసి ప్రకటించిరి. (E. Hultzsch) హల్ట్‌చ్ అను పాశ్చాత్య సంస్కృతపరిశోధకుఁడు తన ప్రథమ నివేదికలో నీతడప్పటి కార్వేటినగర సంస్థానపాలకుఁడైన యొక జమీందారుని

యాస్థానకవిగనున్నట్లు చేరొక్కనియున్నాడు. ప్రస్తుతము వావిళ్ళ (మద్రాసు) వారివద్దనభించెడి ఏతద్గ్రంథ చంపూ రామాయణవ్యాఖ్యానము శ్రీమధుర సుబ్బాశాస్త్రిగారిచే వ్రాయబడినది.

3. మునిపల్లె సుబ్రహ్మణ్యకవి (క్రీ. శ. 1760)

ఆంధ్రవాగ్గేయకారులలో నుత్తముండని పేరువడసిన యీ సంకీర్తనకర్త తొండమండలములోని శ్రీకాళహస్తినివాసి. కాళహస్తిప్రభువులకు నాచార్యుండై వారియాస్థానము నలంకరించియుండినతడు శేషాద్రినాథస్వరూపుండైన శ్రీరామ భక్తుడు. అమలినమధురోదాత్తమై యొప్పెడి యేబదెన్మిది రాగములతో, 104 కీర్తనలుగల "ఆధ్యాత్మరామాయణ" మనెడి కృతిని శ్రీరామపట్టాభిషేకాంతముగ గద్యాకథనముఁ జేసెడి దివ్యమైనశైవ్యప్రబంధమును, హేయమగు శృంగార మును, లీలామాత్రముగను, స్పృశింపక భక్తిభావమున పర్యవసింప రచియించి, రామాయణముఁగూర్చి—'పాఠ్యగేయేచ మధుర' మ్మను లోకోక్తిని సార్థకముగావించినవాఁడు. ఈతని కీర్తనలలోని రచనాకౌశల్యమే యితరవాగ్గేయకారులకును, అలవడియున్నట్లుతోఁపదని తమ్ములయభిప్రాయము.

తానును 'వివిధభారతి' రేడియోకార్యక్రమములో ప్రసారమగునట్లుగ గేయములు వ్రాసినవాఁడయ్యును, ఆత్మీయ మండలములోనివాఁడైన యీ వాగ్గేయకారచక్రవర్తిని ఆత్మసాక్షీకముగ చరిత్రయందు గైకొనక యీ రచయిత విస్మరించిన విధము విచారమూలకము!

4. కానాల నరసింహకవి [క్రీ॥ శ॥ 1750]

ఈ కవివర్యుడు చిత్తూరుజిల్లా వావిలి [వాయల్] పాడు తాలూకా తరిగొండగ్రామవాసి. వేంకటేశయ్యగారి కుమారుడు. నందవరీక నియోగి బ్రాహ్మణుడు. తరిగొండ వెంకమాంబకంటె నొక శతాబ్దము ముందుండినవాడు. "సాంబ నిఘంటువు", "ఆనందరంగరాట్ఛందము" లను గ్రంథములను రచియించి నిస్తుల లాక్షణిక కవియైన వెచ్చ కస్తూరీరంగ సుకవి సమకాలీనుడు. ఈ నరసింహకవి హరివం శమునందలి 'యాశ్చర్యపర్వ' మాధారముగ 'శేషధర్మములు' అను కృతిని బ్రాసి తరిగొండక్షేత్రాధిదైవతమగు నరకేసరికే యంకితమిచ్చి ధన్యతగాంచినవాడు. ఇట్టి సరసకవితా విధే యుని వీరు విడువనేల ? బరువుండెదనియో, పగువుండ దనియో !

5. సారంగపాణి [క్రీ॥ శ॥ 18వ శతాబ్దాంతము]

చిత్తూరుతాలూకాయందలి వాన్నేరిగ్రామనివాడైన యీతడు పదునెనిమిదవ శతాబ్దాంతమున జీవించియుండి కార్వేటి నగర సంస్థానాధీశ్వరుడైయుండిన సాళువ నూక రాజునాశ్రయమునసుండి శృంగార, దేశీయ, జాతీయ, సంకీర్త నాదిపదములను రచియించి, శ్రీ వేణుగోపాలస్వామికంకితమిచ్చి పదకవితలో క్షేత్రయ్య తరువాత గణనీయుడైయుండెను. ఈతడును రాజారాంగారి దృష్టిగానబడకపోవుట మిక్కిలి శోచనీయమైన విషయము.

6. తరిగొండ వెంకమాంబ [1850 క్రీ॥ శ॥]

చిత్తూరుజిల్లాయందలి వాయల్పాడు తాలూకాలోని తరిగొండ గ్రామనివాసియైన యీమె నందవరీక బ్రాహ్మణుడైన కృష్ణయ్యగారి కుమార్తె. క్రీ॥ శ॥ 19వ శతాబ్దము ఉత్తరార్ధప్రాంతము యీమె జీవితకాలమని చారిత్రక పరిశోధకుల యభిమతము.

ఈ కవయిత్రి తిలకము 1. కృష్ణమంజరి, 2. రాజయోగసారము, 3. వేంకటాచలమహాత్మ్యము, 4. శివలీలావిలాసము, 5. విష్ణుపారిజాతము, 6. ద్వాదశస్కంధము [ద్విపద-భాగవతము] అను కృతులను రచియించి నట్లింతవఱకు తెలియుచున్నది. ఆంధ్ర గీర్వాణములు సుపరిచితములుగ, శతక, యక్షగాన, ప్రబంధ, ద్విపద రచనలలో నగ్రతాంబూలముగైకొని, 'తలలుబోడులైన తలపులుబోడివా?" అన్న యీరోక్తికిమేరకు అలనాటి సాంఘిక దురాచారములకు మారొడ్డినిలచి, శిరోముండనమును వ్యతిరేకించిన ధీమంత. ఇట్టి కవయిత్రీ రత్నము చిత్తూరుమండలము నందలి దేయై భక్తి పారమ్యమున బమ్మెర పోతనామాత్యాది భక్తి కవులలో నెన్నదగియున్నను, మన చిత్తూరుజిల్లా సాహిత్య చరిత్రగ్రంథమున ఏతత్కర్తలీ మహిళామణికి తమ గ్రంథమున నింత తావీయకేలనో !

7. రాయదుర్గం నరసయ్యశాస్త్రి [1854–1929]

సర్వ కళాశాలాపరీక్షలలో నాంగ్లనాటకములు పరసీయభాగములుగ వెలసిన, 19వ శతాబ్దమునం దెనుఁగు సార

వివర్శనము

స్వాతమునకు నాటకము నాధునిక ప్రక్రియగఁ ప్రవేశపెట్టిన సందర్భమున భారతీయ నాటకఫక్కి-ని తెలుఁగువారికిఁ బరిచయపఱచుటకై 'నరకాసుర విజయ వ్యాయోగము" ననువదించి ప్రపథమమున ఆంధ్రులకు తెలుఁగుభాషలో రూపకమును వెలయించినవారు మహామహోపాధ్యాయ శ్రీకొక్కొండ వేంకటరత్నం పంతులుగారు [1842-1910]. తరువాత శ్రీ కందుకూరు వీరేశలింగంపంతులుగారిచే శ్రీ శ. 1883వ సం॥ ననువదింపఁబడి విభుధుల దృష్టినాకర్షించిన నాటకరాజము "అభిజ్ఞానశాకుంతలము." తర్వాత పదునొకండేండ్లకు మరల నీ శాకుంతలమునే శ్రీ రాయదుర్గం నరసయ్య శాస్త్రిగారు పూర్వానువాదములకన్న నొక్కింత విలక్షణ ప్రాయమగునట్లనువదించిరని శ్రీవేదము లక్ష్మీనారాయణ శాస్త్రిగారు వ్రాసిరి.

ఈ రాయదుర్గం నరసయ్యశాస్త్రిగారి యింటిపేరు నాలోచించినచో వీరు బళ్ళారిమండలములోని రాయదుర్గ ప్రాంతమునకు సంబంధించినవారేమోయను భ్రాంతికల్గును. కాని నిజమునకువీరు చిత్తూరుజిల్లాయందలి మన రాజారాంగారి పొరుగూరైన 'ఐరాల' వాస్తవ్యులు, 19వ శతాబ్దమున అనఁగా 1894లో వీరు మద్రాసులోని క్రైస్తవ సర్వకళాశాలలో నాంధ్ర పండితులుగఁబనిజేసిరి. అప్పుడు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణపండితుఁడీతని శిష్యుఁడు. ఈ వరసయ్యశాస్త్రిగారి పుత్త్రుఁడైన శ్రీ విశ్వేశ్వరయ్యగారు నాకు సుపరిచితులు. ప్రస్తుతము (1969) వీరు మదనపల్లెలో అపరాధపరిశోధకశాఖలోఁబని చేయుచున్నారు. ఈ నరసయ్య గారాంధ్రదేశమున నింటిపట

నున్న (వావిళ్ళవారి) భాగవతమునకు వ్రాసిన పీఠిక వీరి వైదుష్యమును చాటిజెప్పుచున్నది. 19వ శతాబ్ద్యుత్తరార్ధమున వెలసిన యాంధ్ర పండితప్రకాండులలో వీరొకరు. ఆకాలమునఁ జెన్న పట్టణమునందలి ఆనంద ముద్రణాలయ ప్రచురణములలో వీరి కరస్పర్శతగులని గ్రంథమే లేదనిన యత్యుక్తి కానేరదు. ప్రాచీన గ్రంథములనుఁ బరిష్కరించి, ముద్రణాయోగ్యముగ నొనరించుటలో సిద్ధహస్తుఁడైన యీ కవివర్యుని యాంధ్రీకృతాభిజ్ఞాన శాకుంతలము పండితులమన్ననలందినది. శాకుంతలము చతుర్థాంకమున శకుంతల నత్తవారింటికిఁబంపెడు సందర్భమున నామె పెంపుడు తండ్రియైన కాశ్యపుని (కణ్వుడు) మనోవస్థను కాళిదాసు—

శ్లో॥ యాస్యత్యద్యశకుంతలేతిహృదయంసంస్పృష్ట
ముత్కంఠయా
కంఠస్తంభిత బాష్పవృత్తి కలుషశ్చింతాజడం దర్శనం,
వైక్లబ్యం మమతా వదీదృశమపి స్నేహా,దరణ్యౌకసః;
పీడ్యంతే గృహిణఃకథంను, తనయా విశ్లేష
దుఃఖైర్నవైః॥

అన్నశ్లోకమునే శ్రీరాయదుర్గంవారు—

ఉ॥ నెమ్మనముత్తలమ్మఁగను
నేఁడు శకుంతలయేఁగునంచు భా
ష్పమ్ముల యాఁకచే వెలుఁగు
పర్యాకరాల్పడుఁజింత, చూడ్కినూం

ద్యమ్మున బొందునెమ్మని న
నస్తుఁడనే నిటు గుందుదుంగటా !
ఎమ్మెయిఁ గ్రొత్తయుమ్మలిక
యేఁచునో, కూఁతులువాయగేస్థులన్.

అని యతికరుణముగ ననువదించి చిత్రించిన విధము సహృదయహృదయైకవేద్యము.

ఈ ఐరాల గ్రామము చిత్తూరుజిల్లా సాహిత్య చరిత్ర రచయితయైన రాజారాంగారి స్వస్థలమైన 'మొగరాల' కెంతయోదూరమునలేదు. ఇట్టి విద్వత్కవులు పునాదులు లేని యిసుకపాతరలోఁ బచ్చియిటుకఱాలతోఁ గట్టిన భవనమువంటి యీ గ్రంథమున గన్పట్టరు. ఇది తెలియకవిడిచి పెట్టిన విషయమని విశ్వసింపవీలులేదు.

ఆకాలంలో శ్రీ శాస్త్రిగారిని గురించి "ఆయన అక్కడి [కాళ్వేటినగరం] తెలుఁగుపండితుఁడని తెలియదు. కోర మీసాలు, పద్ధతిలేకుండా కట్టుకున్న తలపాగా, పొడుగాటు కోటు, మెడకు రెండుచుట్లుతిరిగి యిరువైపుల క్రిందికి వేలాడు తున్న అంగవస్త్రము, పాదాలకు కిరుచెప్పులు. పండితుఁడైతే అయ్యాడుగానీ ఆయన అందుకుతగ్గ వేషాన్నిమాత్రం సంత రించుకున్నట్టుమాత్రం లేదు. వేషంకన్నా వాచికము, అంగి కమూ ముఖ్యమైనవే ! కాదనలేము. కానీ మొట్టమొదట కంటికి కొట్టవచ్చినట్లు కనిపించేది వేషమే. నరసప్పగారు పాఠం ఎలాచెప్పగలరో ఆ పనికి ఆయన యెంతగా తగుదురో లోకులకు తెలియును. వారిదృష్టిలో ఆయన పరసంలో ఎన్నుల

బేరగాడిలా వుండేవాడు. బటవాసంచీ భుజానికి తగిలించుకుని సంతకు వెళ్తున్న పెదకాపులా వుండేవాడు..... ....."
అని యింతగా శ్రీ శాస్త్రిగారి వ్యక్తిత్వమునెతెంగి, "ఆ మన ఐరాలలో ఉన్నాడని హఠాత్తుగా తెలిసి లోకమంతా గొడ్డు పోయినట్లు ఆయన యీ వూరిలో వున్నాడా?" అని నిర్భాంతుడై - కలిసికొన్నతరువాత వారి పుస్తక భాండాగారము నంతయు తమకప్పగించినట్లు క్రీ॥ శ॥ 1928 కార్తీక శుద్ధ షష్ఠిలో కీర్తిశేషులైన శ్రీ రాయదుర్గంవారి కథను తాత్మోపణము చేసుకొని ఆయన వ్యక్తిత్వమునకు వారసుడైనట్లు 1930 అక్టోబరు 5వతేదీన పుట్టిన రాజారాంగారు, 1968 అక్టోబరులో జరిగిన చిత్తూరుజిల్లా రచయితల మహాసభలను పుర స్కరించుకొని వెలువడిన ప్రత్యేకసంచిక ముప్పదియవ పుట లోని "హాలికులు కుశలమా" అన్న కథానికలో సవిరముగ వ్రాసిరి. కాని, తనకేమియు దెలియనట్లు చి. జి. సా. చ. గ్రంథమును మాత్రము శ్రీ రాయదుర్గం నరసయ్యశాస్త్రిగారి పేరైనఁ బ్రస్తావించిన పాపమునబోరైరి.

ఇదికదా—"తెనుఁగు సాహిత్య నందనోద్యానం నానా వర్ణసుమశోభితమై, తనకమ్మని తావులను దశదిశలకు పరి వ్యాప్తంచేసే మహోద్యమానిక దోహదక్రియ!"*

8. బడికాయలపల్లి నరసింహాచార్యులు

ఈ బడికాయలపల్లిగ్రామము మదనపల్లె తాలూకాలో నున్నది. ఆచార్యులవారు మహాపండితులు. అసుకవి చక్ర

---

*చూ. చి. జి. సా. చ. 'హాలికులు'

వర్తలు. వీరు హరికథలుచెప్పుటలో ప్రవీణులు. పాండిత్య పరిశోధనములతోగూడిన వీరి హరికథా పీఠికలను సామాన్య ప్రజానీకముగూడ ఓర్పుతో వినెడివారు. వీరు కథను ప్రపంచించుటకై వేదికమీఁద సాక్షాత్కరించినప్పుడు సభాస్తారులైన పెద్దలు తమకిష్టమైనకథను కోరుకొందురు. అప్పటికప్పుడే వీరు పద్యములు, పాటలు అల్లి కాలక్షేపములొనర్చెడివారట. వీరి కథను వేలాది జనులు వినుచుండెడివారు. అనన్యమైన వీరి మేధాశక్తి, అపారమైనదని యీనాటికిని ప్రాంతీయముగ వృద్ధులు చెప్పుకొనుచుందురు. ఈ విషయము శ్రీమాన్ సరస్వతీపుత్ర ఘట్టపర్తి నారాయణాచార్యులుగారు 1969 సంవత్సర తరగతికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు నిర్ణయించిన తెలుఁగు ఉపవాచకములో వ్రాసిరి.

9. కాట్లగల్లు వెంకటనరసప్ప (20వ శతాబ్దము)

వీరు చిత్తూరుమండలమునందలి మదనపల్లెతాలూకాలోని కందుకూరుప్రాంతమునఁ గాట్లగల్లుగ్రామమున ఘన సబుగనుండిరి. క్రీ. శ. 1903లోనే భాస్కరాచార్యుని లీలావతిని—"గణితరత్నాకర" మనుపేర నాంధ్రమునవెలయించి, తదుపరి "శశిరేఖాపరిణయ" మను రూపకమునుగావించి. యటుపిమ్మట 'విచిత్రసారంగధర' నాటకమును వ్రాసి, 1923 ప్రాంతమున మదనపల్లెయందే ముద్రించిరి. వీరు సహజ పాండిత్యులని మదనపల్లె తాలూకాయందలి రంగసముద్ర నివాసులైన సాహసీలకంఠశాస్త్రుల వారాగ్రంథపీఠికలో వ్రాసి యున్నారు. ఉదాహరణమునకు సారంగధర నాటకము తురీ

యాంకము ద్వితీయరంగమున మాత్సర్యమును, మహారాణియు నైన రత్నాంగి సారంగధరుని సత్యసౌశీల్యమును జెప్పెడి చొప్పును గనుఁడు;

చ. సుతుఁడు పరాంగనాజితుఁడు సూనృతవాది దయా
సముద్రుఁడ
చ్యుత పదసేవకుండు పరిశుద్ధచరిత్రుఁడు మాతనంటునే?
పతితుఁడుగాఁడు నిక్కము గఁ బార్థివశేఖర!
వైరమూని యీ
మతకరిమాట నమ్మి సుకుమారుని దండన సేయు
టొప్పనే!

ఇఁక వీరి గణితరత్నాకరము ఏకాదశ గుళుచ్ఛము, శ్రేఢీ గణితము, చోర సంఖ్యాసూత్రము 107 నుండి యొక పద్యముదాహరింతును.

ఉ. ఆఱు కవాటముల్గలుగు నబ్బలురాజ గృహాంగణమునన్
వారువముల్ హరించుటకు వచ్చిన దస్యులు సంఘమంతయుం
దాఱువసాంశమల్పితి గృహాంగణసీమలఁ జొచ్చియశ్వ
ముల్
వారణలేక యేకచయవర్తననంత్యులు గొంచునేఁ గితా
రారయఁబంచతుల్యముగనైనను దస్యులఁ దెల్పుమానినీ!

నరసప్పగారి వైదుష్యము నెఱుంగుటకీ యుదాహరణముచాలును. కాని శ్రీ రాజారాంగారి పుస్తకమున నీవిధమైన సహాజకవులుండరాదేమో?

10. పంచాలమట్టి కృష్ణధీసచివులు

వీరిని గుఱించి రక్తాక్షి [1925] సం। చైత్రశుద్ధ అష్టమీ శనివారమునాఁటి 'ఆంధ్రపత్రిక' సారస్వతానుబంధ సంచికయందు—

"భారత సంగ్రహము [సంస్కృతము 3332 శ్లోకములు] కర్త: పంచాలమట్టి కృష్ణధీసచివులు.

భారతగాథ యిందు చాల సంగ్రహముగ వర్ణింపఁబడినది. శ్రీకృష్ణ, ద్రోణ, భీష్మ, వ్యాసాదులు, దుర్యోధనునకు సీతిసఁ గఱపుపట్లఁ జక్కఁగ విస్తరింపఁబడియున్నది. కవిత్వము మధురముగనున్నది. భారతకవిత్వమునంది చూచుచున్నదగును."

అని సమీక్ష చేయఁబడినది.

ఈ గ్రంథకర్తగారి నివాసస్థానము చిత్తూరుమండలము నందలి మదనపల్లె తాలూకాలోని తంబళ్ళపల్లె గ్రామము. "అందఱును నాటకాంతముగ సాహిత్యము నభ్యసించిన తమ తండ్రిగారు నాటకములతోఁ బ్రారంభించి సాహిత్యమును సాధించినవా" రనియు, వీరు కౌండిన్యస సం॥ మాఖి బసు షష్ఠినాఁడు కీర్తిశేషులైరనియుఁ బ్రస్తుతము తంబళ్ళపల్లెలోనున్న కృష్ణధీసచివుల జ్యేష్ఠపుత్త్రికు శ్రీ చెంగ్రలావుగారు నాతో స్వయముగఁ జెప్పియున్నారు. ఇఁకఁ బూర్వోదాహృతమైన గ్రంథమునందలి మయసభలోఁ బ్రవేశించిచూతము గాక!

శ్లో: ప్రణిపత్యయయాశ్రీ ర్ధార్తరాష్ట్ర సభాలయం
ప్రాజ్యవ్రజ ప్రభాభ్రష్టం తమసాఽండ మివావృతమ్
ప్రసన్నా భిన్నవి స్తీర్ణ వలభిన్నణి కుట్టిమమ్
కార్త స్వరలతాస్యూత గరుత్మన్మణి శోభితమ్
విచిత్ర వివిధక్లుప్త వీటంకమణి పుత్త్రికం
హీరకుడ్యావతీహార మిందూపలవితర్దికమ్
కలా సర్వాంకష ప్రాజ్ఞ గంభీరమివసాగరం
భాస్వరం భైరభయివీ ప్రవేక మణిమ ణ్డానైః ॥

ఈవిధముగ నిరర్గళమై ధారాశుద్ధితోఁగూడిన గీర్వాణ వాణిగల ధీవర్యునిఁ దమ యభిప్రాయవేదికమీఁద యుప విష్టులఁగానీయక యుద్వాసనఁజేసి శ్రీమధురాంతకంగారు నిజ ముగ నతిమధురము గావించిరి.

11. డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుఁడు [1888 క్రీ॥ శ॥]

మేధావులలో మేధావియైన 'యీ లని వేదాంతము నెఱుంగని విద్వాంసులీ ప్రపంచమున నుండరన్న' చో నతి శయోక్తి కానేరదు. వీరు మన చిత్తూరుజిల్లాయందలి తిరు త్తణి తాలూకాలో క్రీస్తుశకము 19వ శతాబ్దాంతము జన్మిం చిన తెనుఁగుబిడ్డ. ప్రాక్పశ్చిమ సంస్కృతీప్రవంతులు గంగా యమునలవలె నీతని హృదయక్షేత్రమున సంగమించినవి. బహుగ్రంథకర్తలును, 'భారతరత్న' బిరుదభూషితులును, మీఁదుమిక్కిలి భారతాధ్యక్షపదవి నలంకరించినవారునునైన వీరిని మనవారని చెప్పుకొనుటకు రాజారాంగారికి మనస్సైనది కాదనుకొంచును. వీరి జ్ఞాపకార్థమొక గొప్ప పుస్తకభాండా

గారము తిరుత్తశియుండుండుట్ రాజారాంగారి కేల తెలియకుండును ? ఉండినను అయ్యది యిటీవల భాగ్యోద్యమ ములమూలనున మండిపోయినదిగనుక విషయము దుస్సం ధేయమని నిడిచిపెట్టిరా ? ఇంతకును యిది క్షంతవ్యమగునా?

12. కలుబండి సుబ్బరామప్పగారు

వీరు మదనపల్లె బిసెంటు దివ్యజ్ఞాన కళాశాల మరియు నున్నతపాఠశాలలలో నాంధ్ర గీర్వాణాధ్యాపకులైన పండిత శ్రీ కె. సుబ్బాశాస్త్రులుగారి జ్యేష్ఠపుత్త్రులు. వీరు క్రీ॥ శ॥ 1913వ సం॥ జన్మించినవారు. బాల్యమునుండియు వీరు మదన పల్లెయందే పెరిగి విద్యాభ్యాసానంతరము తండ్రిగారుద్యో గముచేసిన విద్యాసంస్థలలోనే తాము, ఉపాధ్యాయులుగను తర్వాత యుపన్యాసకులుగను నుండి యీమధ్య 1949 ప్రాంత మున మైసూరు రాష్ట్రమునకుఁబోయి అచటి విశ్వవిద్యాల యమునందు ఆంధ్రశాఖాధిపతులుగను, పాఠ్య నిర్ణాయక సంఘాధ్యక్షులుగను నున్నారు.

వీరు రచించిన ఆంగ్లవ్యాసములు—

1 'Relative influences of Kannada and Telugu'' Literatures, 2. Kannada and Telugu 3. A common script of Kannada and Telugu 4. Telugu Literature in Karnataka అనునవియు, ఆంధ్రమున 1. రత్నత్రయము, 2. కోలారు, 3. పాల్కురికి సోమనాథుని మాతృభాష కన్న డమా ?, 4. తెలుగు కన్నడ భాషాసాహిత్యాల సంబంధం, 5. పంపకవి-కన్నడిగుల ఆదికవి, 6. భారతదేశ పంచాంగ

పద్ధతులు, 7 ఆధునిక కన్నడ నాటకాలు, 8. గోమటేశ్వరుని మహామస్తకాభిషేకము, 9. ఆధునిక కన్నడ నవల, 10. పాల్కురికి సోమనాథుడు-భీమకవి, 11. తెలుగు కన్నడభాషలకు ఏక లిపి ఆవశ్యకత, 12. విక్రమార్జున విజయమను కన్నడ భారత గ్రంథకర్త పంపకవి-ఆంధ్రుల ఆదికవి నన్నయభట్టు, 13. తెలుగువారు - కన్నడిగులు—వారి సంస్కృతి— అను వ్యాసములును, కన్నడభాషయందు— 1. మైసూరు రాజ్యములోనుండిన తెలుఁగు కవులు, 2. పోతన భాగవతం, 3. త్యాగరాజు తెలుఁగు యక్షగానములు, 4. మన పొరుగు తెలుఁగు భాషాసాహిత్యము-దాని అభివృద్ధి, 5. విజయనగర కాలమున దశరా ఆచరణ, 6. మనచరిత పరిచయము, 7. తెలుగు కన్నడ ఏక లిపి, 8. తెలుగు ఛందస్సు, 9. సర్వజ్ఞ-వేమన అను వ్యాసములును రచియించిరి. ఇవి భారతి మొ॥ పత్రికలయందు ప్రచురితమైయుండుటయేగాక, కొన్ని రేడియోద్వారాకూడ ప్రసారితములైనవి.

వీరి భాషాసేవ గణనీయమైనది. వీరెన్నియో పుస్తకములను సమీక్షించిరి. అంతేకాక, పలువురు సాహిత్యసాధకులు వీరి మార్గదర్శకత్వమును Ph. D. సిద్ధీలు సంపాదించుకొనియున్నారు. అట్టివారిలో ప్రస్తుతము తిరుపతి విశ్వవిద్యాలయ ప్రాచీన సాహిత్యశాఖాధిపతులైన శ్రీ జీ రెడ్డి చెన్నారెడ్డిగారొకరు. ఆంధ్రప్రదేశ్ లిపి సంస్కరణ సంఘమునందును, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ శిష్టసభలోను, బహుమతిప్రదానార్హమైన తెలుఁగుపుస్తకమునెన్నుకొనుటలో భారతీయ జ్ఞానపీఠము (కలకత్తా) నందును, వేంకటేశ్వర—ఆంధ్ర—బెంగు

భూగు—మైసూగు !విశ్వవిద్యాలయ పాఠ్యనిర్ణయక సంఘము లోను—సుబ్బరామప్పగారు సభ్యులుగనున్నారు. తెనుఁగు—కన్నడ ద్విభాషా నిఘంటు రచనకై ఆంధ్రసాహిత్య అకాడమీ వారిటీవల కొంతసొమ్మును విరాళముగనొసంగిరి.

13. వనంవంశ కవులు

ఇరువదియవశతాబ్ది పూర్వార్ధములోనివారైన యీ వనంకవులవంశము– విద్వద్వంశము. శ్రీ తిరుమలప్రాంతము నందలి నెఱబైలుసమీపమునందలి 'తనకోనయ' యనబడెడి, ఉదయమాణిక్య గ్రామము వీరి వాసస్థానము ఈ కవులంద రును ఆఱువేల ఐతరాజాన్వయులు, కౌండిన్యసగోత్రులు.

ఈ వంశములోనివారైన రామకృష్ణార్యామరమాంబల సంతానపంచకమునందు రామరాయాఖ్యుఁడు జ్యేష్ఠుఁడు. ఈ కవి నెఱబైలు పురవరులకోర్కెఁజేసి తలకోనమహాత్మ్యమనెడి మూడాశ్వాసముల పద్యకృతిని రచించియుండెను. ఈతనికిఁ బూర్వుఁడును, పులికినాఁటివాఁడునునైన వనంఅప్పకవి విషయములు పర్యాలోచింపఁగ మూడవ యాశ్వాసమువలనఁ దెలుయవచ్చుచున్నవి. ఇతఁడు ప్రశస్తమైనవాక్పటుత్వము గల వాగ్గేయకారుఁడు. 'బృందావనవిహారము' అనెడి పద్యకృతికర్తయైన వనం గంగాధరకవి ప్రస్తుత పాపనాశతీర్థ జలప్రపాతమునకుఁదిగువనున్న కొలనునకించుక ప్రాగ్దిశయంచున్న సిద్ధేశ్వరనామ కోద్భవలింగవరప్రసాది. ఇతఁడు వాయల్పాడు తాలూకా మడిచెఱువు గ్రామమునందును, కొంతకాలము నివసించియున్నట్లు తెలియుచున్నది.

మ. సమిదంధో గుగుండంబురాట్ప్రభువుండ
చ్చిద్విద్దగుత్పత్రుండా
గమజాతో దయుహేతు వక్ష్మండచల
గ్రావ ప్రభాగౌరుండిం
గ్రమఖాదిత్య సురార్చితుండుద్రిజగ
ద్వశ్యండి రాజ్ఞోతుస
ద్వినులస్వాంతు, సజాగృతీశ్వకుని సం
దీర్ఘాయుంగాగ్రబోచుతన్ !

ఇది 'బృందావనవిహార' మునందలి కృత్యాదిపద్యము. ఈకృతి తొల్త మదనపల్లెతాలూకా కోటకొండగ్రామం మజరానాయునివారిపల్లి పాళేగాండ్రుగానుండి తర్వాత మంగళంపేట జమీందారులై, ప్రస్తుతమచటనే యూవాస మేర్పఱచుకొనిన ఏకిలదొరలకంకితమివ్వబడినది.

పేసుపాటి వెంకటాచార్యులు

ఈ విద్వద్వరేణ్యుడు వాయిల్పాడుతాలూకా మట్లిపాడు గ్రామవాసి. వీరు శ్రీవైష్ణవులు, పురోహితం వెంకటాచార్యులు, పండిట్ వెంకటాచార్యులు అనికూడ వీరినిఁబిలుచుచుండిరి. క్రీస్తు 20వ శతాబ్దిరెండవపాదమున జీవించియుండిన వీరు శ్రీమద్రామాయణము, మూడున్నర వ్రజము కథ, శశిరేఖాపరిణయము, చంద్రహాసోపాఖ్యానము, మొదలగు హరికథలు ఆంధ్రదేశమంతటనుచెప్పి, గజారోహణాదిగౌరవము లందినవారు.

జిడ్డు కృష్ణమూర్తి.

నిశ్చలసమాధి నిష్ఠాగరిష్ఠుండై వేదాంతబోధనలఁ బంచి, 'ప్రపఁచోపాధ్యాయ' బిరుదభాజనుఁడైన యీ, మహామనీషి మదనపల్లెయందు 1895వ సం॥ జన్మించినవాడు. డా॥ అనిబి సెంటమ్మగారికభిమానపుత్త్రుఁడై పెద్దవిద్యలనేర్చి, అచల తత్త్వములను గూర్చి బహుగ్రంథములనువ్రాసి, జగద్విఖ్యాతి నొందిన యీపూతచారిత్రుడు మనమండలములోనివాడ య్యును, వీరిని గురించివ్రాయుట విస్మరించిరేలొకో!

మాడభూషి అనంతశయనం అయ్యంగార్

న్యాయశాస్త్రప్రవీణుడు, రాచకార్యదక్షుఁడు, అఖిలభారత సంస్కృతిపీఠాధ్యక్షుఁడు, మహావక్త, గ్రంథ కర్తయునైన వీరు 1891లో చిత్తూరుజిల్లాయందలి తిరుచా నూర్‌లోజన్మించిరి. వీరిని మనపార్లమెంటు సభ్యుఁడుగను, లోక్‌సభస్పీకరుగను, తెలియని భారతీయుఁడుండడన్నచో నతిశయోక్తిగాదు. వీరి "కమలాలెక్చర్స్" అను ఆంగ్ల గ్రంథము సాంఘికప్రగతికి మహోన్నతమైన అభ్యుదయమార్గ ముఁజూపెడిరచన. "అవర్ పార్లమెంట్" అను మరియొక గ్రంథము పాలకప్రతినిధి, సభాసంఘములను సవిస్తరముగఁ దెలియజేసెడి యొకరాజకీయ గ్రంథము. ఇయ్యది తమిళము, హిందీ, గుజరాతీ, మున్నగు భారతీయభాషలలోనికిగూడ ననూదితము గావింపఁబడియున్నది. ఇట్టి రాజకీయచతురుని మనజిల్లా సాహిత్యచరిత్రమునఁజేర్చుకొనుటకే తత్కర్తకు మనస్కరించలేదా, మరచిపోయిరా? కాక, ఆఁ!.....

వీరేమికథలు వ్రాయలేదులెమ్మని విడిచిపెట్టిరా ? ఈ విషయమును సాహిత్యచరిత్రపాఠకులే తమంతన సమాలోచించి సమాధానముఁబొందుదురు గావుత !

గంజిగుంట శ్రీనివాసయ్య (1900–1950)

ఈ కవి చిత్తూరుజిల్లాలోని పుంగనూరుతాలూకా యందలి చెంబుకూరు నివాసి. 'హరిశ్చంద్రచరిత' మనెడి యీతని పద్యకృతిని క్రీ. 1921 ప్రాంతములోనే మదనపల్లె లోనిబోర్డు ఉన్నతపాఠశాలలోని ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులకుఁ బఠనీయగ్రంథముగఁబెట్టియుండిరి. గ్రామీణుఁడని యీ విద్వత్కవిని తమ గ్రంథమునఁబేర్కొనలేదేమొ ? కథాం రచయితకు — అందునను, సాహిత్యచరిత్రకారునకు, నిష్పక్షపాతిక బుద్ధి సమంజసముకానేరదుకదా !

బొడ్డల రామకవి

వీరు పుంగనూరుతాలూకా బండినాయునిపల్లె వాస్తవ్యులు. ప్రస్తుతము మైసూరు యువరాజుగారి కళాశాలలో తెలుఁగులెక్చరరుగ పనిచేయుచున్నారు. వీరు "శ్రీకృష్ణకథావిపంచి" అనుకావ్యమును వ్రాసి ముద్రింపించియున్నారు. 'లేపాక్షి' కావ్య రచనాసమయమునుండియు నేను వీరిని బాగుగ నెఱుఁగుదును. ఇట్టివానినిఁదమయాలాపకలాపమునఁ జెప్పకపోవుట మిక్కిలియాశ్చర్యకరమైనవిషయము.

నాగపూడి కుప్పస్వామయ్య (1865–1951)

వీరు చిత్తూరుజిల్లాలోని నాగపూడి గ్రామమునందు నివసించిన సామశాఖీయ ద్రావిడబ్రాహ్మణులైన యజ్ఞనారా

యణశాస్త్రిగారి కవిమిత్రులు, భాషాకోవిదులు, విమర్శకులు, గ్రంథకర్తలు, మద్రాసులోని ఆనందముద్రణాలయాధిపతులు.

1. భారతసారము, 2. భోజరాజీయము, 3. కాళహస్తీశ్వరశతకము, 4. పారిజాతాపహరణ పద్యమళోల్లాసము, 5. స్తవరత్నావళియను గ్రంథములను రచియించుటయేగాక వేదమువారి సాహిత్యదర్పణము, భాగవతము, నిర్వచనోత్తర రామాయణము, మొదలైన గ్రంథము లెన్నిటికో అమూల్యములైన పీఠికలు వ్రాసిరి. కొంతకాలము వీరు పుంగనూరు యందు నివసించియుండిరి. ఆ సందర్భమునసే సాహిత్యదర్పణమునకు పీఠికను సమకూర్చిరి. ఇట్టి విద్వత్కవికి మన రాజారాంగారు తమ సాహిత్యచరిత్రమున తావీయకబోయిరిగదా!

చిత్తూరుజిల్లాలో జన్మించినవారు కాకపోయినను జీవితశేషము నిచ్చటగడుప స్థిరనివాసమేర్పఱచుకొనిన మనీషివరేణ్యులను మఱుగుపరచుట నా యభిమతముకాదు.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

సంగీత సాహిత్య సర్వంకషచక్రవర్తియగు వీరు ప్రస్తుతము తిరుపతిలో గోనింద రాజుల దక్షిణమాడవీధి యందున్నారు. సంస్కృత, ప్రాకృతాంధ్రాంగ్ల కర్ణాటభాషాకోవిదులైన వీరు తమ పదియవ సంవత్సరమునసే మైసూరునందు రవీంద్ర కవీంద్రుని సమక్షమున నాతని గేయమునకు వెనువెంటనే స్వరములఁగూర్చి మన్ననలనంది మహారాజావారి

యాస్థాన విద్వాంసులైనవారు. కట్టమంచి రామలింగారెడ్డి గారికి మిత్రులైన వీరి నెఱుంగని అక్షరాస్యుడైన యాంధ్రుడుండడు. నాటకోపన్యాసములు, గాథా సప్తశతీసారము, కడచిన (1962) అష్టగ్రహకూటమి సందర్భమున శ్రీ వేదాంత దేశికులవారి 'అభీతిస్తవము' నకు చేసిన యాంధ్రానుకృతి ప్రసిద్ధములు. వేమనను కవిగా లోకమునకు తెలియజేసిన వారీయన. ఇంకను అనేకములైన వ్యాసములు, విమర్శలు వెలయించియున్నారు. ఇట్టివారికి మనజిల్లా సాహిత్యచరిత్రమునఁ జోటిచ్చుట తప్పా ?

టేకుమళ్ళ కామేశ్వరరావు

బహుముఖ ప్రజ్ఞాశాలియైన వీరు చిత్తూరు పట్టణమున జీవితశేషమును గడుప నిశ్చయించుకొనియున్నారు. కలువలు సాహిత్యచిత్రములు, పూర్వాంధ్రకవులు, నా వాఙ్మయ మిత్రులు మొదలగు గ్రంథములు, యింకను యెన్నియో వ్యాసములు, విమర్శలు, పరిశోధన చేసియున్నారు. నా వాఙ్మయమిత్రులు అనుగ్రంథము శ్రీ గుంటూరు వీరభద్ర శాస్త్రి (1846) గారు మొదలు శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారి వఱకుగల 102మంది విఖ్యాత సాహితీవేత్తల జీవిత విశేషము లను తెలియజేయు అపూర్వగ్రంథము. ఈ గ్రంథసంధానము చిత్తూరులో చేయబడినదిగనుక మండలమంతయు వీరి సాహితీ సేవకు ఋణపడియున్నది. అది తీర్చుకొనుట సాహిత్యారాధకుల బాధ్యతగదా !

పింగళి లక్ష్మీకాంతముగారు

కుటుంబమ్మ వెంకటరత్నంగార్లకు వీరు 10-1-1894న జన్మించి తిరుపతి వేంకటకవుల శిష్యులుగా కవిత్వ సాంప్రదాయముల నాపోశనముపట్టి కాటూరివారితో కలసి 'తొలకరి' పంట పండించి కావ్యక్షుధార్తులకు కలమాన్నములు పంచిపెట్టిరి. ఆ కాలములో తాతాచార్యుల ముద్రవంటి కట్టి మంచివారి ఆమోదముద్ర యీ గ్రంథం వేయించుకొన్నది. చెళ్ళపిళ్ళవారి శిష్యత్వం, కట్టమంచివంటివారిచే గుర్తింపు వీరి ఉజ్వలభవిష్యత్తుకు మూలమైనది. ఎం. ఏ., లో ప్రథమ శ్రేణిలో వుత్తీర్ణులైన తర్వాత, మదరాసు యూనివర్సిటీవారి ప్రాచ్య పరిశోధనశాఖలోను, ఆ తర్వాత సరస్వతీ మహల్ లైబ్రరీలోను, ఆలిండియా రేడియో అడ్వైజరుగాను, ఆంధ్రా వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలోను పనిచేసిరి. గౌతమ వ్యాసములు, గౌతమ నిఘంటువు, రేడియో ప్రసంగాలు, మధుర పండితసారము, సాహిత్యశిల్ప సమీక్ష మొదలైన గ్రంథాలు ప్రకటించినారు. ప్రస్తుతం వీరు తిరుపతిలో వుంటున్నారు.

ఆచంట జానకిరాం

వీరు సుప్రసిద్ధ విద్యావేత్తలయిన వీరు 'నా స్మృతి పథంలో', 'సాగుతున్న యాత్ర', అన్న శీర్షికలతో నానా సాహితీ వేత్తలతోడి తమ యనుభవములను ఆంధ్రప్రభ-ఆంధ్రపత్రికలలో ధారావాహికముగ ప్రకటించియున్నారు. ప్రస్తుతము తిరుపతి క్షేత్రమున బాలాజీ కాలనీలో నివసించుచున్నారు.

ఇట్లైనచో రెండవతో సాహితీవేత్తల చరిత్రము మనసీమ [రాజారాంగారి] సాహిత్యచరిత్రయనెడి పొత్తమునఁ బూరింపక యుత్తదిగఁజేసిరి. పోనిమ్మా. రాజేంద్ర యిప్పుడు వీల్లేక మిన్నకున్న జిల్లా రచయితల సంఘపు స్వీచ్‌ని (33–1) సహసించి ఆన్ చేసి అన్ని దీపాలనూ వెలిగించిన శ్రీ ఎస్. మునిసుందరం, జనసంబంధశాఖ, సాహిత్య అకాడెమీ బహు మానములకు పాత్రుడైన 'ఋతుసంహిత' కారుడు శ్రీ మేడ వరం వేంకటనారాయణశర్మ, దొండవీట భావుల్లోలా లోతుకుపోయిన సాహితీ జలాశను శాయశక్తులా తోడు తున్న శ్రీ నూతలపాటి గంగాధరం ప్రభృతి ప్రతిభావంతులైన యువకవుల ప్రస్తావనమైనం జేయదగదా!

పూర్వోక్తములైన యుదాహరణముల ప్రకారము చరిత్ర యందు వస్తైక్యము లేదందునేని 'సాహిత్యవిమర్శనము తగినంత విపులముగను, కవుల రచయితలయొక్క చరిత్ర యేతత్సాహిత్యమునకు సంబంధించినంతవఱకు వివరించితిని. అందుచేతఁగొందఱుకవుల పుట్టినచోట్లు వదలిపోయియుండిన ను ఫరవాలే' దన్నను వారేచెప్పిన ముందుమాటలో వలె నాదర్శయుతమైన సాహిత్య చరిత్ర—లేక సమీక్ష యిందులోఁ గానరాదందుమేని 'చరిత్ర వివిధకాలముల యందలి వివిధ వ్యక్తుల సాహిత్యవృత్తాంతములను చెప్పవలసి యుండును గావున నందు వస్తైక్యతను సమకూర్చునవకాశమే లేదని యాలంకారిక మత' మని నాప్రస్తావమునకు జవాబిత్తు రేమో! వస్తైక్యమనగా నిట త్రివిధములుగ నాలంకారికులు చెప్పినవానిలో—అనఁగా—ప్రఖ్యాతోత్పాద్య మిశ్రమములను

వానిలో—దేనిని ఆశ్రయింపక కావ్యకర్తృనుండి తొలగి యాత్మీయాభిమాన వ్యక్తుల గుణములత్పేక్షించి చరిత్ర రచనా నిష్ఠను నిష్ఠూతముగావించుటయే స్థాయీభావమనుట గ్రహింపవలయును.

ఇక గ్రంథస్థవిషయమునకు వత్తము.

శ్రీ రాజా·రాంగారన్నట్లు పూతలపట్టు శ్రీరాములు రెడ్డిగారు బహుగ్రంథకర్తలు. వారి కంబరామాయణము సుప్రసిద్ధము, కాదనము. కాని, 'లావొక్కింతయులేదు, ధైర్యము విలోలంబయ్యె.. ...'యను బమ్మెరవారి పద్యము నకుదుల్యమైనదిగ శ్రీ శ్రీరాములు రెడ్డిగారి "అరయంగా సద సద్వివేక మది రాదయ్యెన్ ..... " అను 'తెలుగు సందేశము' లోని తొలిపద్దెమును సూచించినారు. విద్వత్కవికుల తిలకులైన రెడ్డిగారీపద్యమునుఁజక్కఁగ వ్రాసిరనుట వాస్తవము, కాని, బమ్మెరవారిపద్యముతో నీపద్యమును పోల్చిచూడ పద్యకవిత్వమున నీకథారచయిత కెంతపరిచయమున్నదో బోధపడకపోఁగా—యీ రెండుపద్యములకును, భావములోగాని, శైలియందుఁగాని, వైవిధ్యమునందుగాని పోలికలు పొలఁకు వయ్యెనఁగానరాదని, చెప్పవలసియున్నది.

"తెనుగు సాహిత్యానికి సంబంధించినంతవరకు కట్టి మంచివారి తీర్పులు తిరుగులేనివి." (9-4) అని వ్రాసిరి. అనఁగా శ్రీ కాళూరి వ్యాసమూర్త్యాదులు చేసినదంతయును వృథాశ్రమమయని స్థిరీకరించుటయా! రామలింగారెడ్డిగారెంత పెద్దకవియు, విమర్శకుడునైనను వారినింకెవ్వరును ప్రపంచ

మ:న మీఱురాదనితలంచుట సంకుచిత దృష్టియేకాని విశాల దృష్టికాదు. కాళూరి వ్యాసమూర్త్యాదులితనింగూడ మించి రని విమర్శకులంగీకరించియున్నారు. శ్రీ రెడ్డిగారుకూడ నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగ్గడ, నాచనసోమన, శ్రీనాథాది పూర్వకవులనుండి నేర్చుకొనఁదగినది. నేర్చుకొని, తానునొక కవిగా, విమర్శకుడుగా విఖ్యాతినందినవాడు కదా! అట్టిగుట రెడ్డిగారి తర్వాతికవులతనిని మించరాదని గాని, యతనికి మెఱుఁగు పెట్టలేరనియు భావించుట సమంజసముకాదు. ప్రతిభ యనేకవిధములుకలది. ఒకే యితివృత్తమును గ్రహించిన మహాకవులలోఁగూడ నొకరిలోనొక విశిష్టగుణము భాసించును, మరియొకరిలో నింకొకటి ప్రకాశించును. విమర్శకుఁడా లక్షణములను తారతమ్యవిచారముచేసి యున్నన్నట్లు చూపుట దోషము కాదు కదా! శ్రీనాథుని శృంగార నైషధ రచన హర్షనైషధ కావ్యమునకు మెఱుఁగు పెట్టినపుడు కవి రాజకీర్తినిఁ గొంచెపఱచిన వారమగుదుమా? అది యదార్థ మగునేని అందు దోషమేమియునులేదుకదా! అయదార్థమైనపుడు లోకము విశ్వసింపదు. పూర్వకవుల నుత్తరకవులు మించుటలో వింతయేమియుండదు. ఈ పరిణామము సహజము, సక్రమము, సమంజసముఁగూడను. లబ్ధప్రతిష్ఠుఁడైన కవిని పొగడుట సర్వజనాంగీకారమే, కాని వుత్తరకవులేరును నాతనితోఁ బోల్పనైననుఁదగరను భావముతో రచనము సాగించుటమాత్రము సరసముకాదు. పైఁగా నిట్టిదానిని యుచితజ్ఞులైన రసజ్ఞులంగీకరింపరు;

చరిత్ర రచనా వ్యాసంగములోగల యొడుదుడుకులను గుఱించి తమపుస్తకము (1-10)లో వివరించుచు "చెప్పవలసిన విషయాన్ని చెప్పవలసినంతగా చెప్పకపోవడము, చెప్పనవసరం లేని విషయాన్నిగురించి సాగదీసిచెప్పడంలాంటి దోషాలకు తావుండకపోదు. చెప్పవలసిన విషయాన్నిగురించి చెప్పకనే పోవడం క్షంతవ్యంకాని దోషం. కానీ సహృదయులు రాజ హంసలవంటివారు తప్పొప్పుల మిశ్రమంలో వారు ఒప్పుల్ని మాత్రమే గ్రహించగలదన్న విశ్వాసం నాకుంది." అని చమత్కారముగ నభివర్ణించియున్నారు.

జగద్ధితమైన దృష్టితో నిష్పాక్షికముగ చరిత్రను వ్రాసినప్పుడు ధారణనుండి జారిపోయి తన బుద్ధికతీతముగ నెక్కడనో నొకటి రెండుచోట్ల దోషములు దొరలియుండినను దూష్యముగఁ బరిగణింపరాదు. అద్దానిని పొరబాటుగ గ్రహింప వచ్చునని తనకు బాగుగఁదెలిసిన విషయములనైనను నన్యుల వగునెడల స్పృశింపక విడిచిపెట్టి బుద్ధిపూర్వకముగ తన యను చరులయొక్కయుఁ బ్రౌఢమిత్రులయొక్కయు చరిత్రలు మాత్రము వాసు చెప్పకపోయినను, సాగఁదీసితీసి యత్యుక్తులు, నతిశయోక్తులును జోడించి వారిలోనే యొండు రెండు రచనా సంబంధమైన సుగుణము లుండనంతమాత్రమునఁ గోరంతలు కొండంతలుగఁజేసి తక్కిన వారెంతటివారైనను, పూర్వో దాహృత ముద్రిత మనస్సుతో బొత్తిగ వ్రాయకయు, నొక వేళ వ్రాసినను, రెండు మూఁడు వాక్యములలో సంక్షేపించి వ్రాయుచు, మనఃపూర్వకముగఁ జెప్పవలసినదానిని చెప్పక

విడిచిపుచ్చుటయు, నల్పాల్పప్రకరణమైనను, ఆత్మీయుల విషయములుదాత్తముగ వివరించుటయు, నా వివరణమునకు వారి ఏకావ్య సాహిత్యకృషి యెట్లు కారణభూతమైనదో వ్యాఖ్యానింపకయే, కొన్ని ఘట్టములలో వందివలె స్తుతించుటయు, నెట్లు ఉంతవ్యముకాగలదు మఱి?

తన మతమున-అందును చి. సా. చ. గ్రంథమున స్థానమాక్రమించుకొన్న వారందఱును కవులేయైనరు రచయితలేయైనను, లేక యుభయ రచనాసమర్థులైనను నీసాహిత్యచరిత్రమున మాత్రము కవులకన్నను, కథారచయితల యొక్క-యు, మీఁదుమిక్కి-లి యాత్మీయులయొక్క-యు, విషయమే మెండుకొనియున్నది. రచయితకుఁ దత్సంబంధము నించుకయు మాననలవిడునదిగాదు. విస్మరింపఁ గోరికయు నున్నట్లగుపడదు. కనుకనే తదాధిక్యత తత్తౌక్-వారము, తత్కారణ్యము, సర్వదా ప్రస్ఫుటములగుచుండ తద్ధితముగఁ బల్కుట విషయగ్రహణ పారీణులయిన విమర్శనాచక్షువుల కెవ్వరికేని సంవేద్యము గాకమానదు. చరిత్రకారులు సత్య విషయములఁ జారవెట్టి నీ కథకుండు చరిత్రాకారుఁడై- సార స్వత పరమార్థములను స్వాయత్తముఁజేసికొనఁజాలక జాలి వెట్టి మిత్రసందోహ జీహరాహూయమానుఁడయ్యెనని యు, మొత్తంమీఁద నీగ్రంథగోళమునందలి గంధర్వ కోలాహలమే గందరగోళముగ వినవచ్చుచున్నదనియు నేనన్నచో జిజ్ఞాసువులు వై మత్యమునుఁ జెందరని భావింతును!

3

"'కుమారదేవ అంటే ఎవరో ఎరుగుదువా?' ఒక విజ్ఞుడు ప్రశ్నించాడు." (11-2) అని వ్రాసిరి. ఆ విజ్ఞుని నామము దవిలి ఏ యక్షరములు పావనమైనవో సాహిత్యాభిమానులకు దెలియజెప్పియుండిన వీరికేనష్టము సంభవించి యుండునోకదా !

తాళ్ళూరి ఆదుర్తగంపిల్లిగారు ఎప్పుడు మాట్లాడినా వ్యావహారిక భాషావాదాన్ని ఈకకు యీకగా, పోకకు పోకగా విమర్శించడమే పని. 'వాడాలి, వీడాలి అనడ మెందుకు? వాడవలెను, వీడవలెను అంటే నష్టమయ్యే దేముంది? వచ్చాను, తెచ్చాను ఏమిటి? వచ్చినాను, తెచ్చినాను అనరాదా? వ్యావహారిక భాష అన్న తరువాత అది జిల్లాకు, జిల్లాకు మారుతున్నది గదా? అలా మీరు వ్యావహారిక భాషలోనే వ్రాయదలచుకుంటే,మనం మాట్లాడ కునే భాషలోనే వ్రాయరెందుకు? వచ్చుచున్నది- అన్న క్రియకు వాడుక భాషలో ఎన్ని రూపాంతరాలున్నాయి? వస్తున్నది, వస్తావుంది, వస్తూవుంది, వస్తూంది, వస్తోంది- వీటిలో ఏక్రియను స్వీకరిస్తారు మీరు? ఏది సాధురూపం ?" (12-1) అన్నట్లు వ్రాసి, 'వచ్చుచున్నది' అనుక్రియకు వాడుక భాషలో నెన్ని రూపాంతరములున్నవో చూపించి, శ్రీ పిల్లై గారు 'ఏ రూపమును స్వీకరింతురా' ని పృచ్ఛ సేయుదురని

చెప్పఁబోయి— 'ఏ క్రియను స్వీకరిస్తారు ఏది సాధురూపం" అని క్రియాకాంక్షా అసమాపకముగనే వాక్యము ముగించిరి.

పదములయందలి భావముల నన్వయము చేసికొను టలో మీమాంసకులు ముఖ్యముగ రెండు మతముల నంగీక రించిరి. అందు అభిహితాన్వయవాదులు. మొదటఁబదముల వలన నర్థబోధ, పిమ్మట వాక్యార్థబోధయందురు. ఇఁక అన్వి తాభి ధానవాదులు మొదట వాక్యార్థబోధ, పిమ్మటఁ బదార్థ బోధయందురు. కాని సర్వసామాన్యముగ తాత్పర్యార్థం జ్ఞానమునకు హేతువులైన సంయోగ; విప్రయోగ; సాహా చర్య; విరోధిత్వ; ప్రయోజన; ప్రకరణ; చుహ్న; అన్యశబ్ద సాన్నిధ్య; సామర్థ్య; ఔచిత్య; దేశ, కాల, వ్యక్తి స్వరాధి సాధనములచే వాక్యమును విన్నవాడందలి యర్థములందలం చును. అటుపైని వాక్యార్థము తెలియంబడును. ఆ తెలి వియే 'శాబ్ద బోధం' బనియు, 'అన్వయ బోధం' బనియు, ద్వివిధా చెప్పఁబడును. అట్టి జ్ఞానముకల్గుటకు ఆకాంక్ష, యోగ్యత, ఆసత్తి, తాత్పర్యజ్ఞానములనునవి సహకారు లగును. ఏపదములేనిచో నేపదమన్వయభేదమును బుట్టింప జాలదో, ఆ పదముతో నా పదము కూడియుండుటయే 'ఆకాంక్ష' యనఁబడును. అనఁగా పదార్థోపస్థితికి పర్యవ సానము లేకుండుట. దాని స్వరూపము వినువాని జ్ఞానేచ్ఛ యగును. 'పట్టణమున దొర గలఁడు' అనుచో నాకాంక్ష గలదు. పట్టణము-దొర-కలుగుట అన్నయెడల నాకాంక్ష లేదు. అట్లగుట నిరాకాంక్షము వాక్యమగునేని గుఱ్ఱము,

గాడిద; నీవు, ఆవు, నేను, ఏనుగు, పీనుఁగు– యిత్యాది శబ్ద ములకును వాక్యత్వము సిద్ధించును.

అర్థమునకు బాధలేకుండటయే 'యోగ్యత' యనఁ బడును. 'నిప్పుతోఁదడుపుచున్నా' డన్నచో యోగ్యత, లేక పోఁగా 'నీటితో తడుపుచున్నా'డనిన చోట నా యోగ్యత గఁలదు.

పదములయొక్క– యవిళంబోచ్చారణము 'ఆసత్తి' యగును. దీనికే 'సన్నిధి' యను పర్యాయముకూడ నున్నది. అది లేనిచో పదార్థోపస్థితి కలుగనందున శాబ్దబోధంబుపుట్టదు. పసువును; తోలుకొని; పొమ్ము; అని జాములనకొక్క– పదంబు చొప్పున చెప్పినచో నా సత్తి యెట్లుకలుగును ?

వక్త బుద్ధియందు నెలకొనియుండి వాక్యముచేఁ దెలుపఁబడు వాక్యార్థరూపమగు, రసాధిభావము తచ్ఛబ్దముచే చెప్పఁబడును. 'తత్' అనగా ఆ రసాదిభావమందు పరులు ఆసక్తులు, అట్లగుట వారు తత్పరులనంబడుదురు. అట్టివారి యొక్క భావమే తాత్పర్యమున ప్రసిద్ధము. తాత్పర్యమనగా ప్రయోగించువాని తలంపు. దీనికిఁ బూర్వోక్త సంయోగ విప్రయోగాదుల జ్ఞానమనివార్యముగ నావశ్యకము. భోజ రాజు కాలమున శుద్ధాంతమునందు భోజనప్రకరణమున "హే భృత్య సైన్ధవ మానయ" అని యాజ్ఞాపించినపుడు సేవ కున కుప్పతేవలయునని తెలియఁబడును కాని, ప్రయాణ సన్నాహ సంరంభసమయమునందు వోలె 'గుఱ్ఱముఁగొని తే మనుమా ?'

ఒకరిభావము లొకరికిఁదెలియుటకు, భాష ముఖ్యము. అయ్యది శబ్దమూలకము. అది యర్థసంబంధిమణిని కాంతివలె పువ్వును తావివలె చంద్రునిఁ జంద్రికవలె శబ్దము నర్థము నాశ్రయించియుండును. శబ్దార్థముల కవినాభావ సంబంధము కలదు. శబ్దములేనియర్థమును, అర్థములేని శబ్దమునుండవు. వాగర్థములకు పార్వతీపరమేశ్వరులవలె నవినాభావసంబంధ మైనటులు. కావ్యాతయకర్తయైన యుజ్జయినీ కాళిదాస కవిశేఖరుడు గానముసేసియుండెను. కనుక తనకుఁదెలిసినది యన్యులకు బోధపడినదా లేదా, యని శబ్దార్థశక్తులఁదెలిసి కొనినవక్త వాక్య ప్రయోగముఁజేసి, తన్మూలమున నితరులకు అర్థజ్ఞానముఁగలుగఁజేయుట యెంతయు నావశ్యకము. అన్య బోధకు హేతువులగు పదముల నుపయోగించు సామర్థ్యము సాహిత్యోపాసనమువలనఁగాని సాధ్యముగాదు. ఏశబ్దము యొక్కయర్థ సంకేతమునైనను, గ్రహింపవలయుననన్నచో వ్యాకరణము, ఉపమానము, కోశము, ఆప్తవాక్యము, వ్యవహారము, వివరణము, అన్యపద సాన్నిధ్యము, లనియెడి యీ సాధనములలో నేదేని యొక్కదానిసహాయము తప్పక కావలసియుండును, శబ్దశక్తిని గ్రహించుటకు తక్కినవి సాధకము లని యెఱుఁగనివాఁడుండిన నుండుఁగాని, వ్యాకరణము, కోశము, యివిమాత్రము, శబ్దార్థసిద్ధికి సాధకములెగాక, శరణ్యములనియు నెఱుఁగనివాఁడు అక్షరాస్యులలోనఁడు. ధారణా శక్తి తక్కువపడిన నేటికాలమున నీరెండింటియందును, శబ్దకోశమే జనసామాన్యము ముఖ్యముగ నభిలషించు బాధకము గాని సాధ్యమైయున్నది.

ఇక ప్రస్తుతాంశమునకు వత్తును. "పిళ్ళైగారి వాదం సహేతుకంకాదని చెప్పలేము ! ఈ వాడుకభాష విషయంలో వీరిది, పూతిలపట్టు శ్రీరాములురెడ్డిగారిదీ ఒక్కటే అభిప్రాయం. వాళ్ళవాదం మాకు రుచించేదికాదు. చాటునా మాటునా వాళ్ళది (వీరశైవంలాగా) వీరగ్రాంధికవాదమను కునేవాళ్ళం. (12-2)

రెడ్డిగారికీ, పిళ్ళైగారికీ క్రొత్త రచయితలమైన మాపై ఎనలేని వాత్సల్యాభిమానాలున్నాయి కానీ మేము వాడుక చేస్తున్న వ్యావహారికభాషపైనమాత్రము వారికి ఆనగింజంత సానుభూతైనాలేదు. అది మాదురదృష్టం." (12-3) అని వ్రాసిరి.

సజాతీయుఁడనెడి యభిమానమును సయితము వెనుకకు నెట్టి సహజములైన భాషాపద్ధతుల నవలంబించి హాయువాద వ్యాకృతీ నిష్టాపరిష్టములుగ నుండి, శ్రీ ఆర్మ్గం పిళ్ళైగారును శ్రీరాములురెడ్డిగారును, వీరికి రుచించునట్లు వచింపక పోవుటవలన బహిరంగముగనిది 'వీరగ్రాంధిక మనవసర' మని చాటి చెప్పుటకు బలముచాలక వికృతి పరిశిష్టముగ వీరువాడుక చేసికొనిన భాషమీఁద ఆవగింజంత ప్రమాణమైనను సహానుభూతిని చూపింపరైరని, వాపోవుట మన యదృష్టము ! జాతీయములను, సంప్రదాయములన వీడి యింతటి యాత్మవంచన కార్యక్రమమునకుఁబూనుకొని, సర్వావర్ణములవారిని, చాఁపకూఁడు భుజింపఁజేసి సంఘసంస్కరణము సేయసమకట్టి, తనకు రుచించినదానినే లోకము చేతఁదినిపింపనో—వినిపింపనో

పమకట్టుటఁజూడ, శోకతెగిన నక్కకథ స్ఫురణకు వచ్చు చున్నది.

చ. "తమవలె నన్నిసంగతులుఁదత్పరులై గ్రహియించి
పిమ్మటన్
విమలమతి న్విచారమున వీడిన వీడు దురంతెకాని, మొ
ట్టమొదటనే త్యజించి యకటా! యతిమూర్ఖులు
బాలురైన నిం
కమును రచింపఁబడ్డ యొకగంథము నర్థముగాదురా!
హరీ!!

"......మహాపండితులు మానవల్లి రామకృష్ణ కవి గారి చివరిరోజులను గురించి తలంచుకుంటే గుండెతరుక్కుపో తుంది. పట్టెడుతిండికిగూడా వెరవులేక ఆయన నానా బాధలు పడ్డారట! ఆ బాధలుపడడంగూడా సంస్కృతికి నిలయమైన తిరుపతిపట్టణంలోనని తెలిస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగు తుంది." (13-2) అనివ్రాసిరి.

నిజామీరాష్ట్రమందలి వనపర్తి సంస్థానమునకుఁ జాల కాలము శ్రీ మానవల్లి రామకృష్ణకవి (1868–1957) గారు ముఖ్యులుగనుండిరి. సంస్థానమువారి బ్రహ్మవిద్యావిలాస ముద్రణాలయమున వీరు తమపరిశోధనల కొటపట్టయిన యుత్తమ గ్రంథములను ముద్రింపించిరి. వీరి జ్యేష్ఠపుత్త్రులైన దొరస్వామిగారు రాయదుర్గం నరసయ్యశాస్త్రిగారి దౌహి త్రినిఁబరిణయమయ్యెను.

ఆంధ్రభాషా సంప్రదాయతత్త్వమును, సంస్కృత ద్రవిడ, కర్ణాట, మళయాళ, ఆంగ్లేయాది బహుభాషా పాండిత్యమును, ఆలంకార ఛందశ్శాస్త్రవైదుష్యములోను, బూర్తిగానాపోశనముబట్టి భారతదేశములోని విఖ్యాత సంస్కృత పండితులాఱ్వురిలో నొక్కఁడైన యీ పండిత మండనుఁడు బాధలుపడుటఁజూచి—కేవలము రచయితలమైన మేము, ప్రతికలవలన నెంతోకొంత ప్రతిఫలము ముట్టుటఁ జేసి—హాయిగ బతుకుచుండగా, మహాసమర్థులైన వీరికేమాత్రము వెసులుబాటైనను లేకపోయెనుగదాయని వెక్కిలిగా నెక్కిరించి యాశ్చర్యపడుటయేకాని, హృదయపూర్వకముగ జాలిపడుట యీమాటల వాలకముకాదు ఎందుకనఁగా, వీరు పండితుల జోలికిఁబోరు (47-5) పోయిరాఁగ! కనుక మెఱమెచ్చులకైనను, పండితులయెడనింతటి సహానుభూతిని ప్రకటించి నందులకీకొకునకు మాకై మోడ్పులర్పించుచు, నెంతమసి పూసి మారేడుకాయనుఁజేయుఁజూచినను, వీరి పరిహాసకుశలత, భావవైద్యము, ప్రస్ఫుటముకాకపోలేదని చెప్పనవసరము లేదు.

"తిరుపతికి, తాళ్ళపాకవారికీవున్న అనుబంధం జగద్విదితమే! ఎంతొచ్చి మదనపల్లె కిలాంటి ప్రాచీనచరిత్ర వున్నట్టు తోచదు" (13-4) అనియనుచున్నారు. ఇది నిజమగునా? 'ప్రాచీనము' అన్న వీరిమాటకు కాలపరిమాణ మెంతవఱకో సెలవొసంగియుండిన లెస్సగ నుండెడిది. మర్యాదరామన్న పురమే కాల్క్రమమున 'మదనపల్లె'గా రూపొంది వ్యవహరింప

బడినదనియెడి సాంప్రదాయిక విశ్వాసమునువీరంగీకరింపరా" "రీడర్స్ డైజెస్ట్ అసోసియేషన్ లిమిటెడ్ (లండన్)" వారు ప్రకటించిన 'దిగ్రేట్ ఏన్ సైక్లో పెడిక్ డిక్షనరీ (వెలలు.134) వంటి యుద్గ్రంథమునఁ ప్రపంచప్రఖ్యాతములైన లిప్పుల యాకృతులఁచోప్పుచుఁ దెనుఁగున కుదాహరణముగ మర్యాద రామన్నకథలోఁ గొంతభాగమును ముద్రించుట కేమియుఁ ప్రాముఖ్యతయుండదా! అనంతపురంజల్లాలోని 'యాడికి' వాస్తవ్యులును, వేద భూగోళ గ్రంథకర్తలునునైన శ్రీ శుభ్రవేటి తిప్పా జోస్యులవారి 'మదనపల్లె చరిత్ర'ను వీరు చూచినట్లులేదు. ఒకవేళఁ దెలిసియున్నను ప్రయోజనమేమి? అయ్యదియు, వీరి సాహిత్యములేని 'సాహిత్య వ్యవసాయము' వలెనే జిల్లాలో మున్నూట్ల కళాశాలను మదనపల్లెలో స్థాపించిన మాన్య మాతృశ్రీ అనిబిసెంటుగారి పేరైనను లేకున్నది కదా!

ఆ వెనువెంటనే వ్యాకరణ విద్వాప్రవీణ శ్రీ ఊటుకూరి ఆంజనేయశర్మ ఎం. ఏ., గారినిగురించి వ్రాయుదము, వీరు ఆశ్చర్య చూడామణి. జ్యోతిర్లత మొ॥ సంస్కృత నాటకములను తెనుఁగు చేసినట్లువ్రాసిరి. శ్రీ శర్మగారిది వాయల్పాడు తాలూకాలోని మేడికుర్తి గ్రామం. వీరు 'ప్రాచీన మత దూషణోద్ధారము' అను సంస్కృత వ్యాకరణశాస్త్ర విమర్శగ్రంథమునుకూడ వ్రాసియున్నారు. పైనిఁబేర్కొన్న గ్రంథములలో 'ఆశ్చర్యచూడామణి' మాత్రము ప్రాచీన మయ్యును, నవీనముగ మనకుఁగానవచ్చిన పూర్వ రామకథా శ్రయమైన శక్తిభద్రుని సంస్కృత నాటకమున కాంధ్రీకరణ

మగును. కాని, దానితోబాటు సామాన్య జనుని జీవితము నితివృత్తముగ స్వీకరించి రచియించిన కావ్యమగు 'జ్యోతి ర్లతఁ'గూడఁజేర్చి నాటకముగఁజేసివై చుటఁజూడ 'అపటీక మాఘన్యాయ' మనుషక్తమై యంతయు నాశ్చర్యమగుటయ గాక 'సన్నిహితమైన విషయములనైనను, సమ్మిశ్రమును గావింపఁజాలమి సాహిత్యచరిత్రమును వ్రాయంబూనుకొనిన బుధులంగీకరింతురా' యను శంకయైనను వీరికిఁబొడమక పోయెనుకదా! "నరసప్పగారు పాఠం ఎలాచెప్పగలరో ఆ పనికి ఆయన ఎంతగాతగుదురో, లోకులకు తెలియు" దని రాయదుర్గంవారి ప్రకరణముననిరి కాని, యీపనికి తామెంత మాత్రము తగుదురో తమకే తెలియకపోయెను!

"'నేలదుర్గం' లాంటి ఆ కళాశాల కట్టడం" (14-1)

అనిరి. సంస్కృతముమీఁద తెలుఁగులు సమసింపవనునంత మాత్రము, వ్యాకృతీపరిజ్ఞానమైనను లేక, 'నేలదుర్గం' వంటి పదమును వీరేల యుపయోగించిరో తెలియదు. ఆయాప్రదేశ నైసర్గిక స్వరూపమునుఁబట్టి, భూ; జల; స్థల; వన; గిరి — దుర్గములనియు నిర్మాణవిధానమునను సరించి,

1. మహేంద్ర (చతుష్కోణ), 2. సర్వతోభద్ర (చతురస్ర), 3. సింహావలోక (అండాకృతి), 4. నంద (షట్కోణ), 5. నందాయత్త (నక్షత్రాకృతి), 6. అష్టదళ (అష్టాస్రము), 7. పురుషాకార (శృంగాటక) ములన నేడువిధములుగ దుర్గ ములు పేర్కొనఁబడుచుండును. కాని, శ్రీ రాజారాంగారు మదనపల్లె కళాశాలను భూ దుర్గములేక నేల (మాళిగవంటి)

దుర్గమనియు రవీంద్రకవీంద్రుఁడు మకాము వేసినపుడు, 'ఆటో గ్రాపులకోసం ఎగబడేతీరు' (లేకేవ పుటయంచు వల్లంపాటి ప్రకరణమున అన్నట్లు చేపలవలెగాదులెండు !) ప్రత్యక్ష్యముగఁ జూచిజెప్పియుండిరా ? అగుచో—నందఱికిని, సమతలమున నగుపించెడి 'కళాశాల'ను వీరు మాత్రమింతలోఁతుగ దిగఁబడ జెప్పనేల ఈ కళాశాలకుఁబూర్వపుపేరు ఉడ్ నేషనల్ కాలేజి అనియుండినదనియైన వీరికిఁదెలియునా ? యను సందేహము పొడవకయుండుగదయ్యెను.

"విజయనగరసామ్రాజ్యం గతించినతర్వాత అనేక సంస్థానాల్లో, అందంలోనూ, ఆకృతిలోనూ చిన్నవైన భువన విజయాలు ఏర్పడసాగాయి. అభినవ అష్టదిగ్గజాలు పుట్టుక రాసాగారు. అలాంటి సంస్థానాల్లో కార్వేటినగరంఒకటి (15-2) అనివాసిన వీరేనా సారంగపాణి, కురవిరామకవి ప్రభృతులనుమఱచి రఘునాథరాయల 'విజయభువనము' మొఱవిఱచి రెండవప్రకరణము రెండవపేరాలో 'క్షీణయుగ' పదప్రయోగముఁజేసి, చి. జి. సా. చ. విరచించినది—యిది ప్రక్షిప్తమా, లేక అన్యకర్తృకమా, యనెడిసంశయము మాబోఁటి కించిద్బుధులకుఁగలుగుటలేదా ? కాదన్నచో వాదేల? ఇచియేమిపరిశోధనము ! ఎంతప్రశస్తాభిప్రాయము !!

4

శ్రీరాజారాంగారు తమచరిత్ర పుస్తకము నాలుగవ ప్రకరణము నామూలాగ్రము సాహిత్యతపస్వియైన శ్రీ శంకరం

శాడి సుందరాచార్యులవారికొఱకు ప్రత్యేకించిరి. వారి సాహిత్య కార్యకలాపములనుఁగూర్చి చాలచక్కఁగ, సహజ సుందరముగ, నుడుగుతడబడకుండగ వ్యాఖ్యానించి మంచిపని చేసినారనుకొందును. ఆచార్యులవారి 'రంగిలాస్యము' నుండి దండిగుండెతోనుదాహరించిన—"రక్షమునేనై తేను, రంగి చక్రాలు"—అన్న చక్కఁరలొలికెడి యీ యొక్కయు క్కఁటి ముక్క రసపిపాసువైన వానిహృదయమును, రాగరంజితము చేయఁజాలియున్నది. కాని, తామేటివీస్పుమోఁదఁగూర్చున్న తేలువలెఁదుదకు "మండుటెండలకు మాగొడ్డి నిలబడగలిగిన జీవనదిలాగా, వారికవిత నిరంతరాయంగా ప్రవహిస్తూనేవుంది. నదీనదాలన్నీ సాగరాభిముఖంగా పరిగెత్తినట్లు చివరికది ఎక్క డికివెళ్ళాలో అక్కడికే వెళ్తున్నట్లుగూడాతోస్తుంది." (19-1) అని చివుక్కుమనిపించు వీరి కవిత్వము తుదకు సముద్రము పాలగుచున్నదని వ్యంగ్యస్ఫోరకముగ చెప్పటఁజూడ, ఒకా నొక పట్టభద్రుఁడు తండ్రికి ఉత్తరము వ్రాయుచు, 'కీర్తిశేషు లైన తండ్రిగారికి' అని వ్రాసినట్లున్నది. ఏదియెట్లున్నను, రాజారాంగారి గ్రంథమునందిది నిజముగ సుందరాధ్యాయ మని చెప్పనొప్పును.

ఇంటిదగ్గర గృహిణితో "ఆకలిగానున్నయది! అన్నము వడ్డింపుము" అనడఁలేదు.

"ఆకలిగాఫ్ఫుంది. అన్నంవడ్డించు" అంటున్నాఁం.

మొదటిది కేవలం గ్రంథాల్లోమాత్రమే కనిపించే భాష. అందువల్ల గ్రాంథికభాష, రెండవది నిత్యవ్యవహారంలోవున్న భాష. అందువల్ల వ్యావహారికభాష. ఒకటి స్తంభించిపోయిన చెరువు. నీటిలాంటిది. మరొకటి ప్రవహిస్తున్న నదిలాంటిది. (ప్రవాహినీ దేశ్యా) ఆ మాటకొస్తే దానికీ దీనికీ పెద్ద తేడా లేవీ లేవు.

1. క్రియారూపాలు భేదించడం—(వచ్చెను; వచ్చాడు, వచ్చినాడు) 2. పదాంతంలో మువర్ణానికి బదులు అనుస్వారం రావడం (అభిమానము; అభిమానం.) 3. చువర్ణం తువర్ణంగా మారడం (నవ్వుచున్నాడు; నవ్వుతున్నాడు) ఇలాంటి స్వల్ప విభేదాలవల్ల నష్టమయ్యే దేమీ లేదు. కథ, నవల, నాటకం లాంటి సాహిత్య ప్రక్రియలన్నీ ప్రజాజీవితంలోనుంచీ పుట్టుకుని వచ్చేవి. అందువల్ల ఆ ప్రజలు మాట్లాడుకుంటున్న భాషలోనే పై రచనలన్నీ రావడంసబబు. గ్రాంథికభాష కృత్రిమం. వాడుకభాష సహజసుందరం. సాహిత్యం సర్వాంగ సుందరంగా వికసించాలంటే వ్యావహారికభాషను విధిగా వాడితీరాలి—" (20) అని తామే ధైర్యముగ ననలేక—

"ఇదే గిడుగ్గు, గురజాడల వ్యావహారికభాషావాదం." (20-6) అని, గిడుగు (వేంకటరామమూర్తిపంతులు) పిడుగును వెనుకవేసుకొని వచ్చుట వీరి దడకు కారణముగనున్నది.

ఇంచుమించు యీ 'మధుపర్క' మంతయు. రచయిత తోడకత్రిప్పుచు యీకకు నీకగ— పోకకు పోకగ (12-1) పీఁక చించుకొనిమాట్లాడి, గ్రాంథికభాషపై కండ్లెఱఁజేసి

భార్యకడ పరియాచకములకాడెడి భాషయే పఠనీయ గ్రంథ ములయందును, ప్రయుక్తము గావలయుననిజెప్పటలు కఠోర ముగ ప్రతిధ్వనించుచున్నది. అట్లగునేని వ్యాకరణశబ్దము నందలి యాద్యవర్ణమును వైకల్పికముగ్రహించి యాతని లెక్క (ల) మేరకన్వయించుకొనవలసియున్నది.

భాషకు ముఖ్యాంగములు రెండు. అందు శబ్దశాస్త్ర మైన వ్యాకరణము బహిఃప్రాణము, సాహిత్యశాస్త్ర మంతఃప్రాణమునై వర్తించును. వీనియందు మొదటిది శబ్దశుద్ధిని, రెండవది యర్థరామణీయకమును బోధించును. ఇది వ్యాకరణ శాస్త్రమునొక్క పుచ్ఛభూతము' అని విజ్ఞులు చెప్పిన మతము వీరికి రుచియించినట్లులేదు.

చెఱువులో నిల్చియున్న యుదకమును దప్పికదీర గ్రాగవచ్చునుగాని, ఉదక్యాన్తం దాకరాదుగదా! పఱచుచు భారావారముంజేరెడి జలము పానయోగ్యముగాదని యూహు నిక ఆరోగ్యశాస్త్రములుసైతము రూఢిచేయుచుండ నింతయు నాలోచింపక, గ్రాంథికభాషను స్తంభించిన చెఱువు నీటి తోడను, వ్యావహారికభాషను ప్రవహించుచున్న నదితోడను ఉపమించుటఁజూడ, వీరి లౌకిక శాస్త్రానుభవ మతిలాఘవమై కన్పట్టెడిని.

వ్యావహారికభాషనుగూర్చి వివరించుచు, నాంధ్రశబ్ద చింతామణిలోని భాషాపరిచ్ఛేద మూలసూత్రములందలిదైన- 'ప్రవాహినీదేశ్యా' యనెడి పదవసూత్రమును- భక్ష్యమునకు భోజ్యమువలె- లక్ష్యముగ నుదాహరించుట జూడ చింతా

మణినిగాని, బాలవ్యాకరణమునుగాని యీ లేఖకుండును పరి
తముగావించినట్లు తోఁపదు. చదువలేదు సరిగదా ! రచనావ
సరమునన్నైన, నాయాగ్రంథములను కేవలము సకృద్వీక్షణ
మైనఁగావింపకయ, వ్యాకరణసూత్రములనుగూడఁ దనచావ
ముల కనుగుణముగ, నన్వయించుకొని సాహిత్యచరిత్రవంటి
పుస్తకమును వ్రాయఁబూనుకొనుట సాహసము.

"ప్రవాహినీదేశ్యా." యనెడి సూత్ర మాయాదేశ
మునఁబుట్టి ప్రజల వ్యవహారములయందున్న దేశీయపద సము
దాయ మాత్ర పరిమితంబగుటచేతనే శ్రీ పరవస్తు చిన్నయ
సూరిగారు వైసూత్రమునననుసరించి— "త్రిలింగదేశ వ్యవ
హారసిద్ధంబగు భాష దేశ్యంబు." అని సంజ్ఞాపరిచ్ఛేదము—
21వసూత్రమునఁజెప్పి— "ఊరు, పేరు, ముల్లు, ఇల్లు, కోట,
పేట, దూడ, మేడ, కోఁత, లేఁత, తావి, మోవి యిత్యాదు
లరయునది" యని యుదాహరించిరి. "అనియమాద్ధ్రాస్వ్యం
హి" యను చింతామణి పదునొకండవ సూత్రము వ్యక్తము
సేసెడి యర్థ మాదర్శముగఁ గైకొని— "లక్షణవిరుద్ధంబగు
భాష గ్రామ్యంబునాఁబడునని నియమమునకుఁ బట్టువడని
వ్యావహారికమునకు, యిరవై రెండవసూత్రమున లక్షణముఁ
జెప్పి— వస్తాడు, తెస్తాడు మొ॥ యుదాహరణములిచ్చి, ఈ
భాష ప్రయోగంబున కనర్హమని యా సూరి సత్తముఁడు
నుడివియుండెను. కనుక వ్యావహారికభాషావిషయప్రస్తావనము
నందీ రచయిత, తన యుద్దేశ్యముప్రకారము 'ప్రవాహినీదేశ్య'
యను సూత్రమును మనపై రుద్ది, తెలియనివన్నియుఁ దప్పు
లని దిట్టుతనమునఁబట్టుకొఁజూడ—

"రామాండ కతలెల్ల మేమెరుంగనియవె
కాటమరాజుకు కర్ణతోడె
బోగోత కథలంత పోలనెరుంగ మే
యిగ్నేసుడర్జుని నిరగబొడిచె
భారత గాదలో బాలరాజొక్కడు
కుంబకర్ణనిబట్టి కూలదన్నె
కందపురాణాన గద పిల్ల కాటేరి
యీరబ్రదుని మెడ యించి చంపె..."

అను పద్యమును స్ఫురింపజేయుచున్నది.

ఈ రచయిత వాదమే సరియైనదని యెవ్వరైనను బుజువుపఱుతు రేని నన్నయభట్టు, చిన్నయసూరియేగాక, భాషను సంస్కరించిన పాణిని, కాత్యాయన వరరుచి ప్రభృతులు ప్రయోజకులు కారనవలసియుండ, స్వతస్సిద్ధముగఁబెఱిగిన వెంట్రుకలను ఎఱుకు, ఏనాఁమలవలె నన్లే సంస్కారవిహీనముగనుంచుకొనక క్షురకర్మాదులఁజేసికొని తైలసంస్కారము గావింతు రేల? యడుగవలసియుండును. అప్పుడు "ఆ మాటతోస్తే పెద్దతేడా యేమీలేదు" (20) అందురేమో!

తర్వాత "అనుస్వారము, ముపర్ణ, చుపర్ణ, తుపర్ణ శములు, పదాంతములు, క్రియలు భేదించుట మొదలగు స్వల్ప విభేదములవలన నష్టమగునదేమియును లేదు. వ్యావహారికమున వాడవచ్చు"ననునివి వారి యాస్య గహ్వారమునుండి అవతరించిన యాగమ సూత్రములు. ఇతఃపూర్వమే వీరు వివరించిచెప్పిన మాన్యశ్రీ అయ్యగంపిల్లెగారి గ్రాంథికవాదమును

యిప్పుడు చెప్పిన యీ వ్యావహారిక వాదమును, వీకపక్షముగ విన్నపుడు వేనికవి తుల్యబలోపేతములై, వానివాని మార్గమునవి సమర్థించునట్లున్నపుడు శ్రీ రాజారాంగారు వ్యావహారిక వాజ్మయము నింతగ నుద్ధరింపఁబూనుకొనిరేని శ్రీ పిళ్లైగారి వాదమును సోపపత్తికముగఁబూర్వపక్షముసేసి తమవాదమును సిద్ధాంతముఁజేసి మద్దతునిచ్చట మంచిపనిగాని, హేతువాదమునకు నిలువని మాకలత్తో నీరీతిగ బులిపింపఁజూచుట సాహిత్య చరిత్ర వ్రాసెడి తాహత్తుగలవానిగుండవలసిన లక్షణము మాత్రముగాదు.

స్వల్ప విభేదమువల్ల నష్టమగునదేమియు లేదన్నంచుల కుదాహరణముగ భాషావిషయకమైన యొక వింతసంగతి జ్ఞప్తికివచ్చి విజ్ఞప్తిచేయవలసివచ్చినది. దీనిని కేవలము భావ సౌలభ్యముకొఱకే పాఠకులు గైకొననగును.

వెనుక నొక వైయాకరణునకును, వ్యాకృతి నెఱుంగని యర్థమాత్రగ్రాహకుండైన మఱియొకనికిని ప్రగాఢమైన పరిచయము మాత్రము పెక్కునాళ్లుగనుండెను. ఈ యుభయ కుటుంబములయందును రాణివాసము. అనఁగా భూషాపద్ధతి సంప్రదాయమైయుండెను. ఇట్లుండ రెండవ యాతండొకనాఁడు "సువర్ణ పదాలంకార శోభిత కావ్యరసజ్ఞులగు తమబోటుల చెలిమి గోరివచ్చుచున్నాడ" నని లేఖను వ్రాసి ఒకటివ యాతనికంపెను. ఇందఱుసున్న లేమిచే—తమబోటులనఁగ, నీ తలిదండ్రులఁబోఁడుల స్నేహమునఁ గోరియని యర్థము చేసకొని "శుద్ధాంత స్త్రీలని యొఱుంగక మిత్రరూప

ఘోరపాపాత్ముండిట్లు ప్రాయుటసరియగునా? యని వైయా
కరుణుండు కోపఘూర్ణితలోచనుండై మిన్నకుండెను. చెలిమి
కానివద్దనుండి ప్రత్యుత్తరమురానందున రెండవయాత్రడు
ప్రయాణము మానుకొనెను. భావభేదముచే మనస్తాపములుగలి
గిన పిమ్మటఁ గొన్నాళ్ళకీవిషయముదెలిసి మరల రెండవ
యాత్రడు "అయ్యా నే నరసున్న నుపయోగింపను. అర్థము
మాత్రము గ్రహించునలవాటుగలవాడను తమబోటులనఁగ,
మీవంటిసరసులని నాయభిప్రాయము. నా భావమును దెలిసి
కొనలేక కేవలము శబ్దముపైనాధారపడి అపార్థముచేసికొని,
పండువంటిచెలిమిని పాడుచేయదలచితిరి. ఇంతకాలము నా
తోడస్నేహముండియు, నిట్లగుట కెంతయు చింతించుచున్నాడ
నని మరియొకకమ్మ ప్రాసిపంపినంతట వైయాకరణి తాను
పొందిన యభిప్రాయమునుమార్చుకొని అర్థమాత్రగ్రాహకుఁ
డైన మిత్రునికడకేగి క్షమింపవేడెనట.

ఇట్లగుట నాంధ్రభాషలో శబ్దములయందర్థానుస్వార,
శకటరేఫ, పరుష, సరహాదుల కలిమిలేములం జేసి యొక్కొక్క-
ప్పుడర్థము స్ఫురింపకపోఁగా, ననర్థముగూడవాటిల్లుననెడి
భాషావిషయక భావభేదమైనయనుభవము పాలబుద్ధులవారి
కేలయుండును? ఇది తెలుఁగు. అందుకే తెలుఁగు తెలుఁగని
యద్ధానఁదిగుచెగాని సంస్కృతమ్మనకంచె కష్టము హెచ్చు;"
అని తిరుపతివేంకటకవులంతటి వారలనిరి.

"గ్రాంథికభాష కృత్రిమం ... ... వ్యావహారికభాష
విధిగావాడితీరాలి" అనువాదము—

"నందిగణంబెక్కి నడివీధినేవచ్చె
డైవమో, గంగమో, దమ్మరాజో ?
ఇసకాపప్పసీనుడో యీగుడో నీసృడో
నీసృడైతే యెనక యేదితోక ?
ఆళ్ళిరోగణపతో యమ్మ చీతమ్మరో
చీతామరైయుంకె చింగమేది ?
మంచిది చూతాము మారమ్మకాబోలు
మారమ్మయైతేను మూలయేది ...?"

అన్నట్లు సహజసుందరముగనుండును.

"వైవాహికధర్మం కృత్రిమం—లైంగిక స్వేచ్ఛ. సహజసుంపరం" అది జంతువులహక్కు. కాబట్టి వివాహ ధర్మమును త్రోసిపుచ్చి నరనారీమణులిచ్చానువృత్తిని విహరించడం మహామంచిది. ఏకపత్నీవ్రతములు, పతివ్రతాధర్మములు—మనం యేర్పఱచుకొన్న నియమములు. ఆదియాంధ్రుల కాదుకాదు—ఆదిమానవులస్థితివేఱు. అభ్యుదయముగూడ నావైపుకే అనురీతిగనున్నది వీరివ్రాత !

"చదివిరికావునం దమరు
చాలదు వ్యాకరణంబు, పూర్వపుం
జదువులు బాలకుల్గజువఁ
జాలరటంచని చెప్పినల్లెసల్
కదలిక పుట్టఁజేసిరటు
గా, కెది తాము వచించిరద్ధియే
మెదపుచ నందఱున్మలఁప
మేటి విధాతలెవీరు నెచ్చెలీ !"

క్రీస్తుశకము (19-20) శతాబ్దులలో వ్యావహారిక వాదము ప్రాదుర్భావమయ్యెను. ఆదినుండియునున్న గ్రాంథికభాష నియమములతో రగూడినది. అందులో నపార మైన వాఙ్మయమున్నది. ఇట్టిదంతయు సుందరముకాదనుట యేల ? నియతిహీనునిజీవితమువలె నియమరహితమైన భాష యుఁడక్కఁగ మనఁజాలదు. పనికట్టుకొని భారత, భాగవత రామాయణాదులు వ్యావహారిక భాషయందెంత సహజసుంద రముగ ప్రవాసిపోషించినను, పూర్వగ్రంథముల ప్రశస్తితఱుఁ గదు, వీని సౌందర్యముపెగుఁగదు. ఒకవేళ మన మధురాంత కముగారు వాడుకభాషలో ప్రవాసి వాడుక చేయుచో నన్న యూహుల కృతులకన్నచిన్నదైయుండునో ? ఉండును ! వ్యావ హారికభాషయను వంటావిడను నమ్మి గ్రాంథికభాషయనెడి యింటావిడనమ్మ్మకొన్నట్లు !!

"ప్రతికలు అంగీకరించడమంటే ఏమిటి ? దేశంలో నూటికి తొంభై మందిప్రజలు అంగీకరించడమన్ననూట !" (21-2) అనుచున్నారు. కాదనరాదు. పత్రికలనఁగా నన్నియుఁ బ్రతికలే !—రచయితలను గానందఱు రచయితలే !!—ప్రజ లనఁగా నందఱు ప్రజలే !!!

తాను పత్రికలకు కథలు వ్రాయుచున్నాననియు, నవి యందఱుచేత నంగీకరింపఁబడి, 'కథకచక్రవర్తి' యను పట్టము తామైకట్టుచున్నారనియు నిక్కడ నతినైపుణ్యముతో వీరు మనకుఁ జెప్పకజెప్పుచున్నారు. చెప్పెడువాఁడు చెప్పినను, వినఁజిన్నాబుచ్చినను, గొంచెపు వివేకముండకపోదని రాజారాం

గారికి తెలియదుకాబోలు ! "ఒక్కొకడుండు విలక్షణుడు." ఇంతకును పాఠకునిచేతనంగీకరింపఁజేయుటకై, పుస్తకప్రకటనలోని, సాధకబాధకములను, పురపురంబురాణించి పూరణము సేసినను 'భ్రమే !' యని సాధువాదముసేయువాఁడెవ్వఁడు ?

గ్రాంథికభాషయనఁగా, వ్యాకరణబద్ధమైనదనిగాని, కేవలము గ్రంథస్థమైనదనియు గాదు— వ్యావహారికభాషమీఁదను, మీఁదుమిక్కిలి యేతద్రచయితలమీఁదను, మాకే ద్వేషభావమునులేదు. జీవద్భాష యెప్పటికప్పుడు మారుచుండును. గనుక, ఆభాషయు, వారచయితలును, యధేష్టముగ దినదినప్రవర్ధమానమై, కళలతోవరలనిమ్మ. సంగతి, సందర్భముల వెంబడిని, ప్రాచీన సంప్రదాయముల కాఘాత మును గల్గింపక, యౌచిత్యము భంగముకానివిధమున నయ్యవి, సరళవిలక్షణముగ భాషాప్రియులు వాడుకసేయవలయునేగాని, చెఱుకులోని 'ఱ' ను తీసివేసి వెన్నుపోయిన చెరకు' గాజేసి రసోన్నమైన రసనతో వ్యాకరణ వ్యాకీర్ణమైన వచనములుపల్కి జాతియొక్కయు చరిత్రయొక్కయు, సాహిత్యముయొక్కయు, శాశ్వతపు విలువలు సన్నగిలఁజేసి, శ్రీసూక్తులు, సాయించరాదనుటయ, మా యాశయము. అంతేకాని, మధురాంతకం ద్రావిడదేశమున నున్నడిగనుక. ఆదేశపురాజపట్టమహిషి దాసినిఁగూర్చి మదరాసు మర్యాదప్రకారము 'మన' మగఁడు గారు ఏచ్చినారా ? అనరాదుకద !

చ. "దినమున కొక్కసారిగఁ బ
దింబదియేను దినంబు లొక్కచ

కఁ-ని కథ భారతాదులను
గాటపుమక్కువవల్లె వేసియం
దునఁగలగాఢ యర్థమును
దొడ్డప్రయోగము లాఁకళించుచుం
డినఁబదినూర్లు పత్రికలు
నేర్పినభాషకు నీడుగాదొకొ ?

21, 22 పుటలలో వ్రాయఁబడినదంతయు నెప్పటి నుండియొ చెప్పరుకాని, క్రీ॥ శ॥ 1945 వఱకు దాదాపు వీర గ్రాంథికభాషయే విలయతాండవము చేసినదనెఱి వీరి వింత వాదనను విమర్శింపఁబూనుచో నది యప్రస్తుతమనిపించు కొనును. కనుక స్థాలీపులాకముగ విడ్డూరమయిన విషయము లొకటిరెండు చూపి ముందునకుఁబోవుదును.

ఆంధ్రదేశమంతటా నీ యిరువదియవ శతాబ్దియారం భమునుండియు ననవై నచోటులలో సమర్థులైనవారి సంపాద కత్వమున నీలగిరి, తెనుఁగుపత్రిక, హితబోధిని, గోలకొండ, సుజాత, ఆంధ్రాభ్యుదయము. ఆంధ్రశ్రీ, దక్కన్ కేసరి, ఆంధ్రకేసరి, తెనుఁగుతల్లి, విభూతి, దివ్యవాణి, భాగ్యనగర్, ఆంధ్రవాణి, శైవప్రచారిణి, తెలంగాణమిూజాన్, పూల తోట, శోభ, సారథి, హైదరాబాదు, తెలుగుదేశము, ప్రగతి, జనశక్తి, ప్రజాశక్తి, మేధావి, జయభారత్, కాక తీయ, శ్రీకుసుమహారనాథ, పద్మశాలి, నేత, నవయుగం మొదలైన చిత్ర విచిత్రాదులగు దిన, వార, పక్ష, మాస పత్రికలు వెలువఱుచుండ— "ఈ రాయలసీమ వ్యావహారికం

లోనే రచనలు పుట్టుకరావడంకోసం, రచయితలను సృష్టించడంకోసం (22-5) పత్రికలు పెట్టలేదని పరిదేవనము పెట్టుటకంటెను, తాము వ్రాసిన పుస్తకములకు 'విశ్వప్రభ ప్రచురణలు' వలె 'తాము వాడుకచేస్తున్న వ్యావహారికభాష' (12-3) కొఱకొకపత్రిక కావలయునను పేరాస పెట్టుకొనుటకంటెను, తామే చెప్పినట్లు "తయారైనది నిజంగా మంచిదయితే యిప్పుడు కాకపోతే ఏమి భావిలో ప్రచురింపబడకపోదు" (45-8) బయటికి రాకపోదని తాలిమిఁగొనుటకు వీలులేకపోయినది. అలవఱచుకొన్న జ్ఞానమంతయుఁ బరోపదేశపరాయణ పరిమితమేకాని, ఆత్మసాక్షిక ప్రవర్తనము కొఱకావగింజంతయైనను కాదు కద! ఏతాదృశాత్మానుభవముతోడ వ్రాయఁబడిన సాహిత్యచరిత్ర పుస్తకములలో సాహిత్యమునకుఁగాని, సాహితీవేత్తలకుఁగాని, చోటెట్లుండును! అసలేలయుండవలయును !

"..................చిత్రగుప్తలాంటి పత్రికలు మదరాసునుండి వెలువడుతుండేవి- కానీ కాగడాపెట్టి వెదికినా అందులో ఈ ప్రాంతపు రచయిత కనిపించేవాడుకాడు." (23-3) అని యొకవంక ఘంటాఘోష జేయుచు, "శ్రీ ముంగర శంకరరాజు, సభాగార్ల రచనలు చిత్రగుప్తలో పడినట్లు గుర్తు" అని మఱియొకయెడఁ జెప్పి యీ ప్రాంతము రచయితలయొక్క కథలందులో ప్రచురింపఁబడినట్లు తామే యంగీకరించుచున్నారు" ఈ గుర్తు, జ్ఞాపకము, బహుశా, అనుకొందును, అర్థముకాదు, అవునోకాదో తెలియదు కానీ" అని తనకు విచికిత్స కల్గినట్లు వ్రాసినారు, మీ యుగాంతసమయములో

నేదియో యొకదాని నలవాటుగ వీను ప్రాయుచుందురు. 1951 మొ॥ 1953 వఱకునుగల చిత్రగుప్త సంచికలలో నీ ప్రాంతము వారి రచనలు లేకపోలేదు. వీను జాగ్రతగ వెతుకవలెను కాఁబోలు.

"ఆ దారుణ నిదాఘంలో ఒక చలిమలలా, రెండు బండల నడుమనున్న నెరియలోనుంచి వెలుతురు ముఖం చూచి ఆ బండలనే బత్తిగించుకుంటూ, జీవితంకోసం ప్రకృతితో పోరాడుతూ, పైకి ఎదిగిపోసాగిన రావిమొక్కలా ఒక రచయిత అప్పుడీ ప్రాంతంలో ఉద్భవించాడు.

ఎవరా రచయిత? ఏమా కథ? (వివే-ఏ) అని యడుగుచున్నారు. విశ్వాత్మల నరసింహామూర్తిగారు రచించిన పంచలంతము బొమ్మలకథలోని కథటకి-దమనకుల భాషాభంగిమతో!

రావిమొక్క రావిచెట్టు క్రిందగాని, రావిపండ్లనుండియు యెప్పుడును పుట్టదనియు, అది వాయనము భక్తించిన పిమ్మట, దాని రెట్టమూలమున మాత్రమే శిల్పశోభితములైన మంచిమంచి గుడులగోపురములందలి బండల నెఱియలలోబడి ప్రాదుర్భవించి కాలక్రమేణ పెరిగి పెద్దదై వానిని భగ్నమొనర్చుననియు, వీరి యనుభవములోని కందియుండిన చిత్తూరుజిల్లాలో ఆది రచయిత—(రాజారాం ఉవాచ) యైన శ్రీ సభాగారిని ఔచిత్యము నాదరించి, రావిమొక్క-తో నుపమించియుండవలెనుకొందును. ఈ సాహిత్యచరిత్ర యెంత మధురము! ఏమి మధురాంతకము!! ఏమి మాధూళీ మాధుర్య ధుర్యము!!!

6

"1946లో మొదటిసారిగా సభాగారిని చూడటం జరిగింది. ఆ కలయిక కేవలం చూడడంవరకు మాత్రమే పరిమితం. అప్పటికీ ఆయన ఏదో వ్రాస్తున్నారని తెలుసు. నా మట్టుకు నాకు ఆ వ్రాయడం అన్నది అత్యంత అద్భుతావహమైన పనిగాతోచింది. ఎందుకంటే నేనంతవరకూ చిత్తూరు జిల్లాలో కవులను మాత్రమే చూశాను. పండితులను మాత్రమే చూశాను. కానీ రచయితనుచూచి ఎరుగను." (24-2) అని వ్రాసిరి.

అనఁగా కవులు- పండితులవలెఁగాక రచయితయెన వాఁడు వీరికంటెను వైలక్షణ్యముగ నపురూపమైన వాలకము వ్యక్తిత్వములతో నొప్పారియుండునని యీతఁడు భావించెఁ గాఁబోలు ! "విశాలార్థంతో చూచినప్పుడు రచయితలు మాత్రం కవులు కాకపోరు" (49-2) అనినారు. అగుచో— విశాలభావముతోఁ జూచుచో కవులు మాత్రము రచయిత లేలకారాదు ? అని యడిగితిమేని, యీకసమువంక చూతు రనుకొందును. నా చెప్పిన చొప్పు నంగీకరింపవలసివచ్చినప్పుడు—"నేనంతవరకు చిత్తూరుజిల్లాలో ..... రచయితను చూచియెరుగను, ఆ చూచినది శ్రీ సభాగారి" ననుట సమంజసముగాదు; సభ్యత్వమునుగాదు. తన కానాఁడద్భుతావహమైన 'వ్రాయడం, యీనాఁడుద్భుతావహమై తన్నిపట్టుకొని వదలిపెట్టలేదు గనుక ఆదరబాదరా అరగడిలో యీ చి. జి. సా. చ.ను రచించివేసినారు. ఉరుములు, మెఱుపులతో క్రమ్ము

కొన్న కారుమెయిళ్ళనుఁజూచి మురిసి పురివిప్పి పారవశ్యమున నర్తనముచేసెడి వన మయూరములు మబ్బులలోనుండి దబ్బున జాఱి తనమీఁదనేపడనున్న చిచ్చఱపిడుగును గుఱిం చిన హెచ్చరిక యెటులుండును ?

"ఆ తరువాత ఆయన రచనలు తరచుగా పత్రికల్లో రాసాగాయి ఒకగంటసేపు. తనతో మాట్లాడిన వ్యక్తిని గురించి తానొక కథ వ్రాయగలిగినట్లు చెప్పుకొన్నాడు సోమ ర్సెట్ మాఘమ్" (25-2) షరా మామూలు. ఇది మాఘ మునుఁగాదు.— ఫాల్గుణముగాదు. Somerset Magham అని ఇంగ్లీషులోనున్నను 'సోమర్సెట్ మామ్' అని తెలుఁగులో వ్రాయవలసినది. పలుక వలసినదికూడ. A. D. Campbell అను నాతని 'తెలుఁగు-ఇంగ్లీషు' నిఘంటువును విద్యావిదులు 'క్యాంబెల్ నిఘంటు' వని యందురు. కాని 'క్యాంప్ బెల్' అనియనరు. "టి. యస్. ఇలియట్ (Thomas Stearms Eliot)కు అనువాదం." (35-1) చేసినవారికీమాత్రపు టుచ్చా రణము తెలియక భాష నిట్లుచ్చాటనను చేయనేల ?

"తెలుఁగేమో భగవంతుఁడే యెఱుఁగును
త్రిర్ణాంగ్ల భాషార్భటిస్
బలు బొసల్‌గల 'కాల్డు వెల్లు రచిత
వ్యాఖ్యానములూచి తా
మిల సర్వంబును సృష్టిచేసినటులే
యిందిట్టు లందట్టు లం

చు, లఘూక్తు లెవ్వలీ వుచ్చు వీరికోలువి
చ్చుచున్నికు నాశ్చర్యమున్."
అన్నట్లుమాలతముగ ఆంగ్ల భాషనుఁ గబళించి నమళి,
చప్పళించి, ప్రింగి, జీర్ణించుకొని, రక్తమాంసములఁగలుపు
కొన్నవారివలె చెప్పిరి.

"సభాగారికి తాను చూచిన ప్రతిపల్లెగూడా కష్టకు రంగస్థలంగానే కన్పట్టింది. పరిచితుడైన ప్రతివ్యక్తిలోనూ కష్టకు యితివృత్తందొరికింది... కొండల్లోకవెళ్ళి ఎండుబోద కోసుకొని వచ్చే కాపువారు..... రాళ్ళు కొట్టడానికివెళ్ళే కూలీలూ... బడిపంతుళ్ళూ... దీనులూ... హీనులూ... మొ॥ వాళ్ళందరూ సభా రచనల్లో కథానాయక గౌరవానికి నోచుకున్నారు." (25-2) అని యలంకారమును భూషించిరి.

శ్రీ సభాగారు నేటికాలపు గేయరచనలలోను, రాజకీయరచనలలోను, బాలసాహిత్య ప్రక్రియలలో చేయి తిరిగిన వారే. ప్రశ్నిక, వైతాంగ జీవితములను గుఱించియుఁ జాల ప్రాసిరి. నిజమే! కాదనము.

"మదరాసులో ఉద్యోగంచేస్తూ, మౌంటురోడ్డులో నడుస్తున్నప్పుడుకూడా సభాగారు మాదిగవాడలోని మంగయ్యను గురించే కవనల్లుకున్నారు." (25-2) అనిరి. సరిపోయినది. విజయవిలాసము తరువాత రెండువందల యేండ్లలో ఆ మాత్రం కావ్యముగూడ వెలువడలేదని ప్రాయసాహసించిన వీరిపట్ల "పుష్పవాటీ సమాకీర్ణే..." అని చెప్పియుండినను అడ్డువారెవ్వరు?

"ఇతిహాసపు చీకటికోణం— అట్టడుగునపడి కాన్పించని కష్టాలన్నీ కావాలిప్పుడు..... అలాంటి కష్టాలన్నిటినీ వెదికిపట్టి వెలుగులోకి తెచ్చినవారు సభా. (26-1) అని నుడువుచున్నాను. ఇతిహాసమనగేమియో తెలియక వాయల్పాడులోనే హాల్మ్ కాశ్రమముండెనని యితిహాసము నిట్టట్టు గావించుచు- 'ఆంధ్రప్రభ'లో ప్రవాసిన 'సభా' గారు యితిహాసపు చీకటికోణపుటట్టడుగునబడి కాన్పింపని కష్టాలనన్నింటిని వెదకిపట్టి 'వెలుగు'లోనికీడ్చుట నిజము. సరిగదా సర్వతోముఖముగ సఖ్యగుణముల నుద్ధరించి సాహిత్యచిత్రాపము చిత్రపటముగ నిట్లు చిత్రించిన రచయిత తెనుగు సాహిత్య చరిత్రలో నిజముగ గన్పింపడు !" చిత్తూరుజిల్లా సాహిత్య చరిత్రలోనిది యొక మఱపురాని సంఘటన" (27-5)ము ! అశేషాంధ్ర మనీషి హృదయంగమము—కాదు—హృదయాంగారము ! !

7

"నాయుడుగారు రాజకీయనాయకులుగా మాత్రమే దేశానికి సుపరిచితులు. నివురులోపలి నిప్పులా ఆయనలోగాఢమైన సాహిత్యాభిమానం దాగివున్నదన్న సంగతి చాలకొద్దిమందికి మాత్రమే తెలుసు." (28-2) అని ప్రవాసిరి.

బాపురే భాషా పరిజ్ఞానము ! క్రియావాచక విశేష్యశబ్దముల నేకీకృ మేకమని నేమందుము ? ఇట నామవాచక వస్తు

వాచక శబ్దములయెడ శ్లాఘనకై విశేష్యముగ నివుఱు, నీఱు, నిగుఱు అనియెడి శబ్దములనుపయోగింపఁదగునఁగాని, 'నివుము' అనంజెల్లునా? 'నివుము' అనఁగ, శరీరము నల్లనల్లనఁ జేతిత్రోబియముగ దువ్వుటయను నర్థమిచ్చెడి క్రియావాచక దేశీయ శబ్ద ప్రయోగమిట సామ్యమగునా? అగును. వీరు దిన్నది రసహీనమైన చెఱకు గదా! దానిలో బెలముగాక బెల్ల మెట్లుండును?

"అప్పటికే రచనారంగంలో లబ్ధప్రతిష్టులైన సభాగారు అప్పుడప్పుడే ఆ రంగంలో స్థిరపడుతున్న నేను. వ్రాయాలని కొండంత ఉత్సాహంతో వున్న రాజేంద్ర– మేము ముగ్గురమే ఆ కళాపరిషత్తు (చిత్తూరుజిల్లా) లో రచయితలంగా కనిపించాము." [28-4]

అని ప్రతిష్టకుఁ బ్రతిష్టకుఁ దిరుగుఁడు దెలియక యిష్టము వచ్చినట్లు ప్రతిష్టంభముగఁ బ్రవర్తించిరి. సాహిత్యచరిత్రలో నిట్టి దోషముల నుల్లంఘనీయములుకదా! ఇది యహోపురుషిక మనిపించుకొనదా? మేము ముగ్గురమే ఆకళాపరిషత్తులో రచయితలంగా కనిపించాము అని ప్రకరణమునందువలెఁ బ్రకాశముగ రసనిర్భరమైన స్వాగతము వలుకుకొని యీనాఁటి రచయితలలోఁ దనకు ద్వితీయ స్థానమనియు నందులో సాహిత్యశాఖా కార్యదర్శిత్వమనియు, నెఱుఁగఁజేయుట మూలమునఁ దన్ను గుఱించి, చి. జి. సా. చ. యందు చెప్పుకొనవలసిన యవసరమును దప్పించుకొని ఆత్మస్తుతిపరాఙ్ముఖుండీతఁడన్న యపనిందకు నాస్కారమఁగల్గనీయక కథా

కథనపద్ధతిలో నా విషయము పాఠకులకు హామా్రతస్ఫురణము గలుగఁజేయునట్లు చెప్పక చెప్పినను స్వోత్కర్షయిందుఁ బ్రబకటితముగాక తప్పదయ్యెను.

చిత్తూరుజిల్లా సాహిత్యచరిత్ర పుస్తకప్రచురణకర్త శ్రీ ఓలేటి కృష్ణగారలు పాపమీవిషయమునుఁ బసికట్టలేక తమమాటలలో వీరినిగుఱించి చెప్పుచు "సహ్యాద్రి యాంధ్ర పాఠకలోకంలో రచయితగా రాజారాంగారి పరిచయం స్థిరమైనదీ, చిరమైనది. వారినిగూర్చి ప్రత్యేకించి చెప్పబూనడం, దివిటీతో సూర్యుని చూపబూనడమే కాగలదు! కథకుడుగా ఆయన ఆర్జించిన ప్రఖ్యాతి పదికాలాలపాటు మనగలదనడం అతిశయోక్తికాదు. ఆయన కథకచక్రవర్తి! జిల్లా సాహిత్యచరిత్రనుగూర్చి నాటినుండి నేటిదాక సవివరంగా ముచ్చటిస్తూ, ఈ కృతిలో ఆయన తన ఉనికినిగూర్చి ప్రత్యేకించిచెప్పుకోలేదు, ఆయన వినయశీలతకు యిది తారాక్షణం. జిల్లా సాహిత్యచరిత్రలో వీరొక ధ్రువతార! వీరి స్వస్థలం మొగరాల." అని యొక యోగ్యతాపత్రిక నొసంగి, వీరిఁబరిపూర్ణకాములని బాహాటముగ జెప్పిరి.

రచయితగా, కథకుఁడుగా ఆయనగారి ఖ్యాతికి మూజోతలు. కాని ఆయన కథకచక్రవర్తిత్వమీసాహిత్య చరిత్ర రచనలో వృథావక్రవర్తిత్వముగ నిరూపించుకొనిరి. నాఁటినుండియు నేఁటిదనుక నీగ్రంథమున నేమివివరింపఁబడినదో, యెంతవెదకినను కనపడదు. పైగా శ్రీ'కృష్ణ' గారు చెప్పిన విధమున రాజారాంగారి వినయశీలతకుగాక వింతనోరణికి,

విడ్డూరమునకనిది గాథాచిత్రమైనది. చి. సా. చరిత్రలో వీరి విధమున ధ్రువతారగాక, ధూమకేతువైరని పుస్తకమున్ ముద్రించిన మాండలికుడైన సాహిత్యాభిమాని కెవని కైన నిష్టి తెలియకపోదు, మొత్తమువీరాద యీ కష్టుని ద్వారమునన్ గృతికపకృతియగుటయు, సంచలనముకొరకు టయు, నీ చి. జి. నా. చ. యొక్క దురదృష్టము. వాస్తవమున కే సంఘటనమైనను, విషయమైనను, కనీసమొక యర్ధశతాబ్ది మేనిగడువకయ దానికిని జారితకపు విలువరాదని తెలియక కలవారినందటిని గంగలోగలిపి కష్టలొకటి రెండు వ్రాసిన నిన్నమొన్నటి వారికొఱకే సాహిత్య వ్యవసాయము చేసి నట్లున్నదనుట నిశ్చయము!

8

'ఈనాడు జిల్లాలో నాకు తెలిసినవారు, తెలియని వారు వందమందికి పైగానే రచయితలున్నారు." (32-4) అని కపిలమూలమున చిరపరిచితులైన శ్రీరాజారాంగారన్నారు కదా! యని "ప్రజావాహిని" వారపత్రికలో 1957 ప్రాంత ములో శ్రీ పూతలపట్టు శ్రీరాములు రెడ్డిగారు చిత్తూరుజిల్లాలోని సంగీత సాహిత్య కళారాధకులను గుఱించి 'చిత్తూరు ప్రతిభ' యను పేర నొక వ్యాసమును వ్రాసియుండిరని మదనపల్లెలోని నాసాహిత్య మిత్రులు శ్రీ ఆలూరి లక్ష్మణమూర్తి ప్రభృతులు చెప్పగావిని పుస్తకము చివరను జిల్లాలోని రచయితలపేర్లు లభ్యములైనంతవఱకు సూచించుచు, నొక పట్టికనైన ని ష్ప

మని వ్రాయఁగానే తొప్పలికాధిపతులైన శ్రీ కె. సిద్ధయ్య నాయుఁడుగారు—"

ప్రేమాభిషి,
19-4-1968.

ఆర్యా!

చిత్తూరుజిల్లా సంగీతసాహిత్య కళారాధకుల గుఱించిన వ్యాసము పూతలపట్టు శ్రీరాములు రెడ్డిగారిచే గాని, మఱొక రిచేగాని 1957లో మా పత్రికలో ప్రచురింపబడలేదు.

భవదీయుడు
కె. సిద్ధయ్యనాయుడు—

అని వ్రాసిరి, కాని "విద్వత్కవులకు, పండితులకు, యీ మండలము నిలయము. ఎట్లో పెగ్గడ యిచ్చట పుట్టి వెరిగె. అతని మునిమనుమలు చదలువాడ ఎల్లయకవి, 'విప్రనారాయణ చరిత్రకర్త' చదలువాడ మల్లయకవి—భూర్జటికవి, అతని మనుమఁడు కుమారభూర్జటికవి," "నా నీతినివి నని వానిని భానుని కిరణములుమోఁదఁ బొఱనివానిన్, వానను తడియని వానిని కానమురా" యని చాటిపలికిన ధీమఁడు కుందవరపు కవిచౌడప్ప, ఆంధ్రచంపూరామాయణకర్త ఋగ్వేదికవి వెంకటాచలపతికవి యీ మండలమువారు.

కార్వేటినగర సంస్థానమున 'అష్టదిగ్గజము' లను పేర నెనమండ్రుకవులుండిరి. వారు పదకవితలతో సాటిలేని మేటి శతకములందు తలమానికమైన వేణుగోపాలశతకమునకు కర్త

సారంగపాణి, వాగ్గేయకారకుఁడు, పేరూరిముని స్వామియ్య, లక్ష్మీపతి, ముడుంబి వేంకటకృష్ణమాచార్యులు, పెద్దయకవి, అనంతరాజామాత్యుఁడు, ఋగ్వేదికవి ఎల్లయకవి అనువారు.

గణికాగుణప్రవర్తన తారావళికర్త రాచవేంకటకవి, నలచరిత్ర యక్షగానకర్త, భారతయక్షగానకర్త రామలింగారెడ్డి, వెంకటపతిదాసు, ఊటాయతి రాజదాసు, సిద్దయకవి, సోంపల్లి కోటరెడ్డి, పార్థసారథిరాయనింగారు, పరమాత్మని నరసింహయ్య, జె. కృష్ణారావు, ఈమండలమందలి ప్రసిద్ధ కవులు.

సంస్కృత సాహిత్యమున కూలంకుషప్రజ్ఞచే జగద్వ్యాతివహించి జర్మను మున్నగు పరదేశములకు సంస్కృత పరీక్షకులుగానుండిన కపిస్థలము దేశికాచార్యులు, కపిస్థలము కృష్ణమాచార్యులవారు. తర్కాలంకారవాగీశ పండితభట్టకవి, 'తార్కికసింహ' బిరుదాంచితులు వట్టిపల్లి నరకంఠీరవశాస్త్రుల వారు. తిరుపతి సంస్కృత కళాశాలలో దేశికాచార్యులవారి యొద్ద జదివి వారిమెప్పులంది గురువుల తరువాత తద్గురుపీఠ మలంకరించినవారు ఆంధ్రవచన భాగవతకర్తలు శతఘంటము వేంకటరంగశాస్త్రులవారు, సర్వలక్షణసార సంగ్రహకర్త కుప్పనయ్యంగారు, చెన్నపుర క్రైస్తవ కళాశాల యంబాంధ్రో పన్యాసకులై భారత భాగవతాద్యనేకగ్రంథ పరిష్కర్తలైన రాయదుర్గము నరసయ్యశాస్త్రులవారు, విమర్శకాగ్రేసర నాగపుడి కుప్పసామయ్యగారు, అభినవభట్ట నారాయణ పాతాళభేది సుబ్రహ్మణ్యకవిగారు, జగత్ప్రఖ్యాత వాక్చాతురీ

ధురీణులు ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రారంభకులు కట్టమంచి రామలింగారెడ్డిగారు, ఏతన్మండలవిజ్ఞానభాస్కరులు.

కవయిత్రి, బహుగ్రంథకర్త్రి,— తరిగొండ వెంగమాంబ, కట్టమంచి తిరుమలమ్మ, కాదాటినరసమాంబ, యీ మండలమునకు వన్నెదిద్దినవారలు.

సంగీత విద్వాంసులు తాళ్ళపాక అన్నమాచార్యులు, సారంగపాణి, పేరూరి మునుస్వామయ్య, సంగీతసర్వతోముఖ పాండితీమండితుడు—అళగ సింగరయ్య, అపరభరతాచార్యుడు, అభినయవిద్యానిష్ణాతుడు రామయ్య, మద్దూరి రామయ్య, వీరఘంటాబిరుదాంకితుడైన, దిగ్విజయముగావించిన తిరువలం అయ్యావయ్య, కొనుగోలు ఏకాగ్రమయ్య, వాగ్గేయకారకులు గోవిందస్వామయ్య, కూవనసామయ్య, తిరుపతి నారాయణస్వామి, పాడిపేట గోవిందదాసు, యీ మండలమువారు. సంగీతమందు బహుముఖపాండితినార్జించి, నూతనబాణి నిర్మించి, ఆంధ్ర ద్రవిడ కర్ణాటదేశములందు, ఘనకీర్తివహించిన సుబ్రహ్మణ్యపిళ్ళ చిత్తూరుమండలవాసి.

సినిమా ప్రపంచమున సాటిలేని మేటి యశముగాంచిన చిత్తూరు నాగయ్య, సినిమా గాయకుడు ఏ. యం. రాజా అనువారి నెఱుంగనివారులేరు. హరికథాప్రసంగమందు గొప్ప పేరొందిన సంస్కృతాంధ్ర కవితావతంసులు, బడికాయలపల్లి నరసింహాచార్యులు మొదలగువారి చిత్తూరుమండలమువారు..."

అని 29. 11. 1957 'ప్రజావాహిని' నాల్గవపుటలో, విద్వత్క-వికులతిలక శ్రీ పూతలపట్టు శ్రీరాములు రెడ్డిగారు 'చిత్తూరుప్రతిభ' యను వ్యాసమున, రెండవభాగమున ప్రాసి యున్నారు. ఆ సంచికలోనే మూడవ పొరటయందు, ప్రచురితమైన 'పిచ్చివాడి పూర్వచరిత్ర' అన్న కథానికను ప్రాసిన మన మధురాంతకంగారి కేలకో యీ విషయములు కన్పడక పోయెను.

ఇంతేకాక క్రీ॥ శ॥ రెండవ శతాబ్దిలో నత్తీ-రుడనుకవి తాళ్ళపాక, తిమ్మక్క (1500), దామెర్ల వెంగళ ప్రభువులు (1600). బొడ్డపాటి కొండయ (1600), దామెర్ల అంకభూపాలుడు (1640), శ్రీగిరి విరూపాక్షకవి (1680), దామెర వెంకట రాయభూపుడు (1700), ధూర్జటి లింగరాజకవి (1750), ధూర్జటి వెంకటరాయకవి (1750), శత్రుసంహార శతకకర్త (1750), "నాంబశివమహాప్రభో !" యను మకుటమున శతకమును ప్రాసిన బాణాల వీరశరభకవి, వైఖానస శ్రీనివాసాచార్యులు (1800), శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి (1850), గరుడాద్రి సుబ్రహ్మణ్యకవి (1860), కంఠీరవకవి, కవిసార్వభౌమ శ్రీనివాసకవి, శ్రీశైలకవి మున్నగు పేరెన్నికగన్న కవివతం సులీమండలములోనివారని డా॥ తిమ్మావజ్ఝల కోదండ రామయ్యగారు—'చిత్తూరుమండల ప్రాచీన సాహిత్యచరిత్ర' అన్న శీర్షికను 'చిత్తూరుజిల్లా రచయితల మహాసభల' ప్రత్యేక సంచిక- జనవరి 1969లో ప్రచురించిన వ్యాసమునూలమున తెలియఁజేసిరి. ఇటువంటివన్నియు సాహిత్యచరిత్రమున కెక్కనక్కఱలేనుకదా !

ఇంతవఱకును శ్రీ రాజారాంగారి సాహిత్యచరిత్ర రచనాపై ఖరి కనివార్యాంగములైన విషయ సేకరణ, భాషా పటిమ, భావానుభావములు, పరిశోధనా ప్రావీణ్య లాఘవము లనుఁగూర్చి మచ్చనకై ముచ్చటించితిని. ఇఁక, వీరి పుస్తక మున, సత్యములకు భిన్నములైన యుదంతముల కుదాహరణ ములఁ జూపించుచు, రచయితయొక్క సాహిత్య కార్యకలాప ములఁ జక్కఁట్లు దిద్దుచు, ఉక్తి చాతుర్యములను, ఉత్ప్రేక్ష లను వివరించుచుఁ జెప్పఁబడిననారికంటె నుత్తమసాహి త్యమునిర్మించినవారిఁగూర్చి రాజారాంగారాడిన మాటలను సాధారణముగ వివరింతును.

కథానికా రచయితయైన శ్రీ రాజారాంగారాంధ్ర సారస్వతమున మొట్టమొదటి కథానికా సాహిత్యమునకుఁ బురుడు దీర్చి, ప్రాణముపోసి, పుణ్యమును సంపాదించుకొన్న మొదటి హైదరాబాదు మేయరు పద్మశ్రీ మాడపాటి హను మంతరావు (1910) గారి పేరైనను తమ గ్రంథమున స్మరింప రైరి. సరిగదా! అది వారి యిష్టము. పుట్టుక నొసఁగిన మాతృదేవతను పూజింపనివాని కగ్రజు నాజ్ఞ యందాదర ముండునా?" తన తండ్రిఁదన్నినవాడు భార్య తండ్రియైన మామకు మంగళహారతి యిచ్చునా?"

వాచ్యార్థము శబ్దశాస్త్ర జ్ఞానముచేఁదెలియును. అది పూర్వోక్తవిధంబున, పదార్థ జ్ఞానమును మాత్రమే కల్గించును. వ్యంగ్యార్థము వక్త, బోద్ధవ్య, ప్రకరణ, దేశ కాలాదులను బట్టి తెలియును. అది రమణీయముగనుండి యానందమును

గల్గించును. ఒక్కొక్కవేళ ఆక్షేపార్థ బోధకముగూడనగును. కావున చరిత్రయందు జరిగిన విషయములు నిలంకారముగ, వాచ్యముగఁ జెప్పివేయవలసిన యవసరమెంతైన నుండుటచే నందువాడఁదగిన యలంకారము- కేవలము స్వభావోక్తియొక్కటియే. కావ్యమునందు వక్రోక్త్యతిశయోక్త్యుత్ప్రేక్షౌద్యలంకారము లెన్నియేని సౌందర్యావహములై వక్ర వ్యాంశములతోఁగూడియుండి యింపునింపును. చరిత్ర సత్య విషయిక ప్రధానము. కావ్యము ఉక్తిప్రధానము గావున కవుల చరిత్ర,రచయితల చరిత్ర, సాహిత్య చరిత్రయన్నపుడు. కవులకు, రచయితలకుఁ బ్రాముఖ్యతనిచ్చి యాపై వారి సాహిత్యమును విమర్శింపవలసియుండెను.

కాని, సాహిత్యచరిత్రయన్నపుడు వారి సాహిత్యమును కేంద్రముగఁజేసికొని, ఆయా వ్యక్తుల విషయములు సాహిత్యమునకు సంబంధమున్నంతవఱకు విషయ వైశద్యమునకై సుబోధముగ వివరింపవలయును. ఇందట్లు గాదనుటకు నిదర్శనముగ ముందుగ "రాజేంద్ర దగ్గరనుంచే ప్రారంభిస్తాను." (32-5)

"అరగొండలో విద్యార్థిగావున్నప్పుడే చురక త్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు రాజేంద్ర. అల్లసాని పెద్దన అందల మెక్కినాటికి కొంచెంవిద్యార్థిగానుండిన రామరాజభూషణుడి లాగా, సభాగారు పత్రికలకు వ్రాస్తుంటే చూశాడు..... (32-6) లైబ్రేరియన్‌గా శిక్షణకోసం విశాఖపట్టణం వెళ్లాడు. విశాఖ రచయితల సాహచర్యం రాజేంద్రను రచయితగా

తీర్చిదిద్దింది. తిరిగివచ్చి గ్రంథాలయాల్లోపనిచేస్తూ తన ఓపిక అనుమతించినంతలో మంచికథలు కొన్నిగ్రాశాడు. (గొడుగు లాంటి మనిషి, పిల్ల మెచ్చినవాడు) చిరాకుపుట్టి ఆ గ్రాయడంకూడా తగ్గించేశాడు. చిత్తూరులోవుండగా, రాజేంద్ర చేసిన ఒక మంచిపని, జిల్లా రచయితల సంఘాన్ని నడపడం. ఈ జిల్లా రచయితల సంఘానికి ప్రత్యేకించి అధ్యక్షస్థాన మంటూ ఒకటి, కార్యదర్శి అంటూ ఒకరు యింకా కార్య వర్గము మొ॥ బాదరబందీలులేవు. దాని స్విచ్ రాజేంద్ర చేతుల్లోనేవుంది. అప్పుడు బుద్ధిపుట్టి 'ఆన్' చేశాడు. ఇప్పుడు వీల్లేక మిన్నకున్నాడు. (పై-1)..... కొన్ని సంవత్సరాలు కృషిచేసిన తరువాత రాజేంద్ర గ్రాయడం— సాధ్యమేనని నిరూపించాడు. ఇటీనల కొన్ని సంవత్సరాలనుంచీ గ్రాయకుండా వుండడంగూడా సాధ్యమేనని నిరూపించాడు. ఇటీనల కొన్ని సంవత్సరాలనుంచీ గ్రాయకుండా వుండడంగూడా సాధ్యమేనని నిరూపిస్తున్నాడు. మళ్ళీ ఏనాటికైనా బుద్ధి పుడితే సొంతంగా ఒక పెద్ద నవల గ్రాసి పూర్తిచేస్తాడు" (పై-2) అని గ్రాసిరి.

నిజమునకు శ్రీ రాజేంద్రగారు 'సహచరులు' రంగుల బొమ్మ' 'భిన్నగతులు' వగైరా నవలలు గ్రాసిరి. కొన్ని సంవత్సరములనుండియు సారస్వత సంపాదనకై నిర్విరామ ముగ కృషిచేయుచున్నవారేయనుట కీ దిగువ యుదాహరించిన జాబు సాక్ష్యముకాగలదు.

Rajendra, Librarian, Kuppam కుప్పం

12-10-1961

మిత్రులు 'శుభశ్రీ' గారికి,

నమస్కారాలు: మనం అనుకొన్నపని కార్యరూపం ధరిస్తున్నది. "కవితాసంకలనాన్ని" నవంబర్ ఆఖరులోగా తీసుకొనిరాగలము. మీరు దయచేసి మీవి కొన్ని గేయాలు వారంపదిరోజులలో పంపించగోరుతాను. డబ్బు ఒక్కొక్కరం 15/- రూపాయలు వేసుకొంటే సరిపోతుంది.

కొంతడబ్బు "చిత్తూరు సాహిత్యాభిమానులు" ఇస్తారట! కాబట్టి మీవంతు పంపించగోరుతాను.

మీ సోదరులందరూ రచనలు పంపేటట్లు చూడగోరుతాను. "రమ్యశ్రీ" గారికిరాశాను, 'Life-Sketches' కోసం, అందరికీ త్వరలో ఫారాలు పంపుతాము మీ వుత్తరంకోసం ఎదురుచూస్తుంటాను.... ...

(సం) రాజేంద్ర.

పై ఉత్తరమునకు 14-10-61న ప్రతివచనము దక్షిణగా పంపఁబడినది. కాని యాతర్వాత వీరి 'కవితాసంకలనము' యేమైనదో యావిషయమే దెలియదు. ప్రాయశః రాజారాం గారు అన్నట్లు 'చిరాకుపుట్టినూనివేసి' యుండవచ్చునేమో! లేక వీరేఅన్నట్లు కనబడినప్పుడు జాలువిడుచుకున్నందున మరల యిన్నేండ్లుగా కన్పింపలేదని తృప్తిపడనలయును.

రాజేంద్రదగారు నవలలు వ్రాసినవారు, వ్యాయంగల వారుకూడను. కాని, వీరి విషయములో రచయితగారుత్పొ ర్తించి పలికేన పలుకులిట విమర్శనీయములు.

శ్రీ సభాగారి నంధ్రకవితా పితామహునితోబోల్చి, సంస్కృతాంధ్ర సామ్రాజ్య సర్వంకషుండైన రామరాజభూష ణునితో రాజేంద్రగారినుపమించి, సాహిత్యమునందలి యలం కారమును విషమముగజేసిరి.

ఇటువంటి యుత్పేక్షలజదవి-'ఏమయ్యా! మీ మిత్రులు కొన్నికథలనే వ్రాసిరి'-అని యెవరైన నెన్నటికైనం బ్రశ్నింపకపోరని-తర్వాత సమాధానమును జెప్పవలసిన పని లేకుండగ దీర్ఘదర్శిత్వముతో-'ఓపిక అనుమతించినంతలో...' అనిముందుగనే వచియించి సరిపుచ్చుకొనిరి మంచిది! తర్వాత యింతకాలమెందుకు వ్రాయలేదన్నదానికిం బ్రత్యుత్తరముగ-'చిరాకుపుట్టి.....' ఇక్కడ తక్కిన రచయితల విషయ వివ రణమునలెనే-స్తబ్ధత-అను శబ్దమును ప్రయోగింపననసరము లేదు. అది స(న్ని)హితుడైన మిత్రునిగూర్చిచెప్పెడి తరుణమున నాడవలసినమాట కాదనుకొందును! చాలకాలము కృతాకృద్యవస్థలో సతమతమైనాడనెడిమాటను చెప్పుటకు మెఱుంగులుపూసి 'కొన్ని సంవత్సరాలకృషిచేసిన తరువాత...' అనియు స్తబ్ధతను సాధనగా తీర్చిదిద్ది ఇటీవల కొన్ని సంవత్స రాలనుంచీ.....'' ననియు, రాజేంద్రను వ్రాయంగలవారి కోవలో జేర్చుటకు- 'ఏనాటికైనా బుద్ధిపుడితే సొంతంగా ఒక పెద్ద నవలను.....'' అనియు వ్రాయంగల్గినను, సొంత

ముగగాక సగమే వ్రాయదు రేమోయను సందేహము వీరి యంతరాంతరములలో నట్టిపెట్టుకొనియే యున్నటులు వ్రాసిరి.

జిల్లా రచయితల సంఘముయొక్క 'స్వీచ్' తోడగూడి మొత్తముగ సాహితీ వైద్యుతప్రసారమంతయును రాజేంద్ర చేతులలోనేయున్నదా? అప్పుడు బుద్ధిపుట్టియతడు 'ఆన్' చేయడగా నిప్పుడెవ్వరికిని బుద్ధిలేకయే యూరకొనిరా? ఆ మీటను నొక్కడగల సాహసికులు మఱెవ్వరునులేరా? ఇప్పుడు మరల వారేవచ్చి...ఎంతసంకుచితము? ఎంతసంచలనము!

పై విషయము నిజమగునేని తే. 24-3-64 దిన చిత్తూరు తపోవనమునందు విద్వాన్ శ్రీ గుంటగట్టు తిరువేంగడసూరిగారి యధ్యక్షతన జరిగిన చిత్తూరుజిల్లా కళాపరిషత్తు పునర్నిర్మాణ సమాలోచన సభాసమావేశమునకు మండలమునందలి అన్ని తాలూకాలనుండియు వచ్చిన దాదాపు యెనుబదిమంది సభ్యుల సమక్షమున కళాపరిషత్తు 1951 తరువాత అజ్ఞాతంలో వుండిపోయింది. దానికి కారణాలువేరు. అని అన్యథావచియింపనేల? ఆ కారణములకారణములై చెప్పరానివనుకొందును.

వెనువ పుట తుది పేరానుండియు మొదలుపెట్టి శ్రీ వెంకట సుబ్బయగారిని గురించి వ్రాయుచు, వారికేగాక, వారియూరికిగూడ నొకవిశేషణమును జేర్చి వీరన్నమాటల నీక్రిందఁబొందు పఱచుచున్నాడను.

"చిత్తూరుజిల్లాలో పోతుగడ్డగా పేరొందిన వాయలాడు తాలూకా కొంపిచెర్ల నుంచీ వచ్చిన రచయిత పల్లంపాటి వెంకటసుబ్బయ్య. క్రొత్తసెటికి చేప ఎగబడినంత సహజంగా

అతడు సాహిత్యప్రపంచంలోకి సాగివచ్చాడు. ప్రాచీనమా, ఆధునికమా? పద్యమా, గద్యమా? ఆంధ్రమా, ఆంగ్లమా? అన్న మీమాంసకు తావులేకుండా రసవంతంగా కనిపించిన ప్రతి పద్యాన్ని, ప్రతి వాక్యాన్ని తనస్మృతుల భోషణంలో పదిలపరచుకున్నాడు. మనిషిలో మనుషుల్లాగ వెంకట సుబ్బయ్య లోపాతకుడు, కళకుడు, నవలాకారుడు, సాహిత్య విమర్శకుడు, పోటీలు వేసుకొని పెరుగసాగారు. అతనిలోని పాఠకుడు, వృకోదరుడు. అతనిలోని నవలాకారుడు నిశిత పరిశీలనాచక్షువు. అతనిలోని సాహిత్య విమర్శకుడు అత్యంత నిష్ఠురవాది. సూర్యకాంతిలాంటి సమాజంలోని రంగులపైన అతడు జరిపిన పరిశోధనయే 'ఇంద్రధనుస్సు' నవల. ఆ పరిశీలన మరింత తీక్షణంగావడం దూరతీరాలులోకన్పిస్తుంది. సాహిత్యమే ఆరో ప్రాణంగా బతికేవ్యక్తిని రెండుమూడు మాసాలు ఏకాంతమాసాలు, తరువాత, ఏడైనావరం కోరుకోమంటే వెంకటసుబ్బయ్యతో ఒకరోజు గడపాలని కోరుకుంటాడు. కనిపించినక్షణంనుంచీ సాగనంపేదాకా అచ్చంగా సాహిత్యాన్ని గురించిమాత్రమే మాట్లాడడం వెంకటసుబ్బయ్య ప్రత్యేకత. వెంకటసుబ్బయ్య కాలంలో ముప్పాతికవంతు ఆయన ఉద్యోగ కార్యకలాపాలకే సరిపోయింది. మిగిలిన పాతికవంతులో మళ్ళీ ముప్పాతికవంతు సాహిత్యాధ్యయనములో గడచిపోతుంది. ఇంకా మిగిలిన కొద్దిపాటికాలంలో ఆయన వ్రాయగల్గింది చాలా తక్కువ. ఆ మాటకొస్తే....." (33-34)- అని వ్రాసినారు.

ఇదీ యీ వావదూకుని రచనావైఖరి! ఇంగ్లీషు తెలుఁగు అనుమాట కెన్నిచాటువులు! సాహిత్య పిపాసువని చెప్పుటకెన్ని సళగింపులు!! కళాకాంతులతో జికిలిచేసిన యున్నత, భావములతోఁగూడిన గ్రంథకలాపమే వాఙ్మయ మనఁదగును. అది చరిత్రయగుఁగాక! శాస్త్రమగుగాక! పద్యమగాగాక! గద్యముగనుండుగాక! హృద్యమగు నివి యన్నియు కళాభిజ్ఞులశోకఁటియే, నవ్యాంగ్ల నవలా రచయిత లలోఁ బ్రముఖుఁడైన (D. H. Lawrence) డి. హెచ్. లారెన్స్ వ్రాసిన 'ది రెయిన్‌బో' (ఇంద్రధనుస్సు) లోని ప్రతీకయే విశ్వనాథవారి 'వేయిపడగలు' లోఁ బ్రతిబింబించి నదని శ్రీ సుదర్శనంగారివంటి విమర్శకులనఁగా వినియుంటిని గాని, సూర్యకాంతివంటి సమాజములోని రంగులమోఁదజిపిన పరిశోధనయే శ్రీ వల్లంపాటివారు తమ 'ఇంద్రధనుస్సు' లో వ్యక్తముసేయుటను చదివి తెలిసికొను నాకు లేకపోయినను, యివన్నియు రాజారాంగారి పుస్తకమునందు ప్రకాశితములైన, సూర్యకాంతిలోనుండియు విశ్లేషణములైన ఇంద్రధన్వర్ణము లేనని మాత్రము తలంతును.

వాయల్పాడో లేక రొంపిచెర్లయో—పోతుగడ్డ—ఏవిధముగనైనదోనను విషయము పీరించుక సెలవొసంగి యుండిన లెస్సగనుండియుండెడిది కాని దీనిని చెప్పుటలువాయ విసర్జించిరి. అందుకు హేతువేదియోకదా! తనమిత్రుని జన్మ భూమిగనుక పోతుగడ్డయే యైయుండవచ్చుననుకొందము. అయినను, యీ జిల్లాలోనిన్ని పోతుగడ్డలు, యిఁక నెన్ని పెంటిగడ్డలు' నున్నవో లెక్కిం చెప్పవలసినబాధ్యత సంఖ్యా

వంతులైన శ్రీ రాజా·రాంగారిపైనున్నది. సాహిత్యచరిత్ర దృష్టిఁజూచినప్పుడీమాటలలో దురన్వయదస్సహా సాంకర్య దోషకవరసుగాక యిఁకనేవరమగుపించును ?

ఇన్ని యుత్ప్రేక్షలఁబలికిన వారీపుంస్త్వాభిరామునియొక్క నిశితపరిశీలమునకును, విమర్శనమునకును, నిదర్శనమొక్కటియైనఁజూపకపోయిరి. ఇది 'సమగ్రసమీక్షగాక' అభిప్రాయవేదికయేయగుగాక! పూర్వోదాహృతయైన సాహితీవేత్తలనుమించి, యింత స్తుతికిఁబాత్రుడైన యీ వల్లంపాటి వెంకటసుబ్బయ్యగారివించిన సాహితీ నిర్వాహకమేదియో మచ్చునకొక్కటియైనఁజూపక యొచ్చెముసేసిరికదా ! ఏల ?

శ్రీ వల్లంపాటివారు ఆంధ్రప్రభ పోటీలయందు బహుమతిని గెల్చుకొనినమాట యదార్థము ! కాని, నేఁటికాలమున బహుమానములఁబొందుటకు బహుళమైనమతి-సాహితి—కంటెను, మిన్నఁగ పత్రికాసంపాదనవర్గముతో సన్నిహితత్వము, బేర సారములవంటివెన్నియో వక్రమార్గములున్నవనియు, వైయక్తిక సాహిత్యపు విలువలకన్నను, యీ వక్రమార్గములే బహుమతీభాండాగారమును చేఁబట్టుకొనుటకు సౌహాటముగఁ దోఁపఁబడియున్నవనియు, నందఱు నెఱిఁగిన విషయమే!

సందర్భముగనుక, అవార్డుల విషయంలో అభిజ్ఞుల యభిప్రాయమును దెలిసికొందము.

"సాహిత్య అకాడమీవారి పద్ధతులూ, తీసుతెన్నులూ, చాలా చిత్రంగావుంటాయి. గోడచాటు పేరగుద్దులు విసిరి

నట్లు ఒక పెద్ద కేన్వాసుమీద రకరకాల రంగుముద్దలు విసిరితే తయారయ్యే ఆధునిక చిత్రకళాఫలకం—రకరకాల తెలుగు మాటలను ఒకదానిక్రింద మరొకటి ప్రవేలాడదీసి వచన గేయం—ఒకపట్టాన అర్థంకావు. (అవి అర్థంచేసుకునేటందుకు ఉద్దేశించినవికావని వాదించేవారూ లేకపోలేదు.) అకాడమీకి యిటువంటిపోలిక సరిపోతుందనుకోవచ్చు. అకాడమీ యెంత పెద్ద ప్రశ్నార్థకమో దాని నిర్ణయాలూ అట్లాంటివే! అట్లాంటి నిర్ణయాలనుంచీ బయటపడ్డ పుస్తకాలలో ఒకటి 'తానువెలిగించిన దీపాలు' అకాడమీ బహుమతులిచ్చేది రచయితనుబట్టి రచనకా, రచననుబట్టి రచయితకా? కిటుకంతా అక్కడేవున్నట్లు కనిపిస్తున్నది.

* * *

'తానువెలిగించిన దీపాలు' అనే కథల పుస్తకంకన్న (అదేకాలంలో) మంచి కథల పుస్తకంరాలేదనటం కేవలం బుకాయింపు అవుతుంది. బహుమతి నిర్ణేతల యుక్తాయుక్త విచక్షణాజ్ఞానాన్ని శంకించేకన్నా వ్యక్తులపలుకుబడీ, ప్రభావాలే పైచేయిగా వుంటాయనుకొనే అవకాశం ఎంతేనావుంది. ఇంతేకాక బహుమతినిర్ణేత లెన్నుకోవడంలోనే పెద్దలోపము వున్నట్లు తోచకమానదు. మధురాంతకం రాజారాంగాను మంచికథలే ప్రవాస్తారన్న అభిప్రాయంఒకటి లేకపోలేదు. అయితే ఇంతవరకూ (ఈ అకాడమీ బహుమతులుపొందిన కథలురాసినంతవరకూ) తాముప్రవాసిన కథలన్నింటిలో యివే యింకా ఉత్తమమైనవన్న నమ్మకమే వారికూడా వున్న పక్షంలో పైఅభిప్రాయం మార్చుకోవలసియుంటుంది.

ఈ పుస్తకంలో 'తానువెలిగించిన దీపాలు' 'జారుడు మెట్లు'—చేదునిజం — సర్క-సుడేరా — విధివిలాసము—సబల—జగన్నాటకం—చీమలుపెట్టిన పుట్టలు—అనే యెని మిది కథలున్నాయి. కథలుపేర్లకోసమా ? ఏకథాకూడా కష్ట పడి చదివినతరువాత, కొంతసేపై నా జ్ఞాపకంపెట్టుకోదగినదిగా వుండకపోవడానికి ప్రబలంగాకనిపిస్తున్న కారణాలు ఏమి టంటే—మూడుముక్కల్లో హాయిగా, సూటిగా చెప్పవలసింది మూడుపేజీల వర్ణనతోనింపి చివరికి అసలు విషయాన్ని యెక్కడో వొదిలెయ్యడం.

తననుతాను సంయమించుకొని—ఇలవిశాల—లేచి నడ యాడేపాటి— తెచ్చికోలు నిర్ణయం—కర్ణసుభగం కాని మాటలు—కాలాన్ని వేగించడానికి,—నేరానికి ఒప్పికోలు—సన్నగాయించుకసవ్వాట — ముసురుకొనుఁకిస్తున్నాయి—ఆడ వాళ్ళ చేతులకుతొడుక్కునే రబ్బరుగాజులు (?) తాంబూలం మెసపుతాడో—కలలో పరికించేస్తాను—నవ్వినానగవైరి విల్లును తెచ్చి—ఇటువంటి గుమ్మైన ప్రయోగాలు యీ కథల నిండా, కొల్లలుగా కనిపిస్తాయి. ప్రతీకథకూడా కాదనుకునే మగింపుకొస్తూ, వచ్చినకొద్దీ మరోవాక్యంవ్రాస్తే బాగుం టుంది—అనేభావనతో కాబోలు—యెంతకీ తెగదు. దీనివల అన్నికథలు ఒకేలాగ దెబ్బతిన్నాయి.

ఉదాహరణకి మొదటికథ 14వపేజీలో "నేనే గోపా లాన్ని..... మీరుపెట్టిన దీపాన్ని, మీ ప్రియశిష్యుణ్ణి" అని గోపాలం అనటంతో కథ పూర్తయిపోయింది. అట్లా

కానివ్వక ఇంకా పేజీన్నర సాగదీయడంవల్ల అసలే నీరసంగా వున్నది మరింత నీరసపడిపోయింది. 'జారుడుమెట్లు' కథ మాత్రం రైన నాలుగవ భాగం కేవలం అనవసరం. ఇల్లాంటే ప్రతీక.

... ...

కొన్ని మంచిపుస్తకాల అచ్చు యెంత హీనంగా తప్పులతడకగా వుంటుందో వాటి "గెటప్"కూడా అంత నాసిగాను వుంటుంది. అదీ చప్పగావుండి విసుగుపుట్టించే చేతకాని రచనల అచ్చు బాగుంటుంది. అచ్చుతప్పులు అట్టే వుండవు. 'గెటప్' కూడా అందంగా వుంటుంది.

'తాను వెలిగించిన దీపాలు' అచ్చూ బాగుందీ, గెటప్ అంతకన్నా బావుంది.—పన్యాల."

(ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక తే 2. 8. 61 ది గ్రంథావని చూ:-)

ఇదీ అవార్డుల యిదంతము. ఇక ప్రస్తుతాంశమునకు వత్తును. అవార్డులు, ప్రైజులు పొందుట కేరికైనను స్వాయత్తమైన రచనా వైశిష్ట్యము యించుకంత యుండ కున్న సాధ్యముకాదు. అట్లయ్యినచో నేనల మవార్డులు, ప్రైజులు, నిజమైన సాహిత్యపువిలువలను చూపెట్టజాలవు. ఉదాహరణమునకు మన రాజారాంగారినే గైకొందము. ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ మున్నగు ప్రఖ్యాతములైన పత్రికల కవిరళముగ రాజారాంగారు కథలువ్రాసిరి. ప్రసిద్ధులైన వారిని కొందఱిని మినహాయించి, రచయితలుగా లోకముచేత గుర్తింపఁబడ్డవారి నెందరో 'ప్రైజు లు' గెలుచు

కొనుట సంభవించినది. జిల్లాలోని వల్లంపాటి, వేణు, సదానందగార్లుకూడను పైత్రిజులు తెచ్చుకొని తమ పేరు ప్రఖ్యాతుల నిమ్మడి పుమ్మడిగావించుకొనిరి కావున వీరిని — ఇన్నాళ్ళ కిటీవల— 'ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ' బహుమతిపాలుగ్రోలిన రాజారాంకన్నను, గొప్పవారని కాని, కథారచనలో సమానులనిగాని, యెట్లు చెప్పనగును?

అకాడమీ బహుమతి వేయినూటపదహారు రూప్యములు కైవసమగుట హర్షింపదగిన విషయమేయగుగాని యిట్టివాడు నవలాకారుడు, వ్యాకోదరుడు అని వ్రాతలు రోతలుగనుండ, యుహుంచి యసంగతముగను, అత్యుక్తులుగను, నసత్యముగను, ప్రాంతీయ సాహిత్యచరిత్ర తమ పుస్తకము రెండవపుటలోనే దానే వచియించినట్లు భాషా విషయికముగనేగాక, చారిత్రిక దృష్టితోచూచినప్పుడు, యీలాంటి సాహిత్యచరిత్ర యీ జిల్లాలో నిట్టిక్షణమునుండి యెప్పటికి వెలికి వెల్లువగట్టిన హాలాహలమువలె మున్ముందు వెలువడుట మంచి యును దుష్కరమైనసంగతి.

సన్మిత్రులు సదానందనుగూర్చి ప్రస్తావించుచు శ్రీ రాజారాంగారు తమ పుస్తకము లెవపుట, రెండవపరిచ్ఛేదము నందిట్లు వ్రాసిరి.

"కలువకొలను సదానంద పాకాలలో పుట్టి పెరిగిన వాడు. ఒక వ్యక్తి రచయితగావడానికి ఎక్కువగా స్వప్రయత్నము, మరికొంతవరకు యితరుల ప్రోత్సాహం చాలా ఎక్కువ. స్వప్రయత్నంగూడా తక్కువే! సదానందకు తొలు

రచయితనన్నసంగతే సాధారణంగా జ్ఞప్తిలోవుండదు. ఇదంతాచూస్తే ఏదో ఒక అదృశ్యశక్తిమాత్రమే అతడిచేత వ్రాయిస్తున్నదనిపిస్తుంది. కలంతీసుకుంటే అతడి రచన ఏటి వాలులో పూలతెప్పలా, సాగిపోతుంది. కానీ, దానిల్లు బంగారంగానూ, అతడు చేతికి కలం తీసుకునే శుభముహూర్తం మాత్రం ఒక పట్టానకుదరదు. వ్రాయడానికి కూర్చుంటే యిక ఎలిజిబెత్ రాణి కారొనేషన్ ఉత్సవం వీధంటవెళ్తున్నా సరే సదానంద పైక లేవడంజరగదు. ఛత్రపతి, రక్తయజ్ఞం దానవులు వంటి కథలు, సదానందకాలంలోని వ్యంగ్య వైభవ పరిమళాలను ఆంధ్రదేశమంతటా వెదజల్లాయి. రాయలసీమ వ్యంగ్య రచయితగా అతడు శ్రీ వాత్సవవంటి సాహితీవేత్తల గుర్తింపుకు పాత్రుడయ్యాడు. తెలుగులో రాజకీయాలపైన సెటైర్లు చాలతక్కువ. "బంగారు నడచిన బాట" అలాంటివాటిలో ఒకటి. ఇది పంచతంత్రాన్ని తల పింపజేసే రచన. సదానందకు తీరిక లేకపోలేదు. మనిషికూడా చాలా ఓపికవున్నవాడు. కానీ ఎందుకు వ్రాయడో అర్థం గాదు. ఇటీవల బొమ్మలువేయడంగూడా బాగా తగ్గించేశాడు. పాండవులకు దొరికిన సత్యపీఠంలాంటి దొకటి నాకు దొరికితే దానిపైన సదానందను నిలోచెబెట్టి ఏలాంటి పరిస్థితులలోనైతే నువ్వు బుద్ధిగాకూర్చుని రచనచేయగలవు? అని అడిగితెలుసుకోవాలన్నది నా తీరని ఆకాంక్షల్లో ఒకటి" అన్నివాసిరి.

పై మాటలను నిశితముగ నాలోచింతుమేని యీ యద్భవిష్యని రచనలలోని సౌందర్యము, భాష, శిల్పము,

మున్నగువానియందు వేసిని గుఱించియు, యత్కించి దుదా హరణమునైనఁజూపక వీసు వ్యంగ్యము నెట్లు సాధింతురో తెలియఁజెప్పక యితఃపూర్వమది కేవల మభిప్రాయవేదిక, యని మనవి చేసితిని గదా యనెడి మక్కళింపుతో అవసరనై వేద్యమట్లీవిధముగ ప్రాసినను, పుస్తకమునకుఁ బెట్టినపేరు సాహిత్యచరిత్ర యనెడి విషయము విస్మరించుట తాము చెప్పిన చొప్పుననే ఱుంతవ్యము గాదనుకొంచును.

ఈ సదానంద పాకాల వాస్తవ్యులు, వ్యంగ్యచిత్ర కారులు. కార్టూనులు వేయుటలోఁ గడుదిట్ట. కథారచయి తగఁగూడఁ బేరు తెచ్చుకొన్నవాడు. వీరి రచనలు వ్యంగ్యరస పరిప్లుతములు. బంగారు నడచినబాట యపహాస్యముతో గూడిన రాజకీయ దూషణగ్రంథమగుటయుఁ గేంద్రప్రభుత్వ సాహిత్య అకాడమీ బహుమతి వేయిరూప్యము లిద్దానికి లభించుటయు చి. జి. సా. చ. యథోజ్ఞాసిక మూలంబున తెల్లంబ.

"వసునిఁదనంత దావలచివచ్చెను వ్యంగ్యము ప్రాయు నేర్పు" అనియనక సౌమ్యముగ—"సదానందకు ఇతరుల ..... తక్కువే !" అనియనుచు నాతనికెవ్వరును ప్రోత్సాహ మియ్యలేదని పాపము. తాము పనికిఁబూనుకొనినట్లున్నది. ప్రోత్సాహమును, స్వప్రయత్నమును లేకయే యిన్నిక్కలు. మరిన్ని కార్టూనులు, నాయన సృష్టింపఁగల్గెనా ? బహూకృతుల నందుకొనఁజాలెనా ? అని పృచ్ఛసేయునెడ, వీరొసంగెడు సమాధానము మృగ్యము !

ఇట్టి ప్రోత్సాహము ఎర్థమాన రచయితలకందుకు, నెంతయునవసరమైయున్నను. వారియెడ నట్టిప్రోత్సాహకర మైన ప్రాతలు వాయక వారిపై నవేసిన వాతలవలె, ప్రాయ వలసినవారు—ప్రాయలేనివారు—ప్రాయలేక ప్రాయుదమని ఉబ లాటపడువారు—స్తబ్ధతతోనున్నవారు — పురిటినొప్పులురాని వారు—ఎప్పుడోయొకప్పుడుప్రాసి పిదప నూరకొనువారు—రచ యితలుకాబోయి, మటియొకవిధముగ పరిణమించినవారు—అని ఫలుతెఱంగుల నిరుత్సాహపఱచి జీవితములో నొక్కగానొక్క కక్ష ప్రాసినవారిని—ఇంక నెట్లును వారు ప్రాసి యభివృద్ధినందజాల రన్న భావము—మనమునందిడికొనిగావును—ఉత్సహించుటకు ద్యోగించిరి. ఇదియిట్లుండ యథాశక్తినడపదడప—ప్రాయు చున్నవారినిగూర్చి చెప్పుచుండచ్చుమాత్రలు చాదినఘట్టము లను ముందుముందు మీఁపుందుంచెదను.

రాజారాంగారి యీమిత్రులు ప్రాయలేనివారనికాదు—నాయనినమాటలయందలిభావము. ఛత్రపతి—రక్తయజ్ఞము—దానవులు—మొ॥ కథలును, మటియుజీవితములును, సదానంద లోనివ్యంగ్యవైభవ పరీమళమ్ముల నాంధ్రదేశమ్మంతయును వెదజల్ల, రాయలసీమ వ్యంగ్యరచయితగనాతఁడు శ్రీవాత్సవ వంటి సాహితీవేత్తల ప్రశంసలకుఁబాత్రుఁడై యొకచేతఁగలము బట్టి—కథలను, మటియొకఁటఁదూలికపట్టి వ్యంగ్యరచనలను సాగించినవాఁడు. అదికాదనము. సరకున్నవారే! కాని యీ యత్యుక్తులకాధారముగ వారి సాహిత్యోదాహరణములనైన నీయక ఆకాశబాణమువలె నెగసినేలవిడిచిన సామునేలజేసికో? అట్లే యితరులవిషయములందునున్న యుదంతములనైనను

ఉట్టంకితముగావింపరేలయని నీరుగారి మొద్దుశాతిన వీరి రచనా క్రమమునందలి భావమునుపలక్షించి సమీక్షింపవలసిన దయ్యెను.

"సదానందకు తాను రచయితనన్నసంగతి..... .... ఎలజబెత్ రాణి కారొనేషన్ .... లేవడం జరుగదు." (పే-2) అని నుడువుచున్నారు.

ఈ యుత్పేక్షయందీరచయిత సానుభవవ్యతిరేకమైన సత్యమొందునిగూఢమై యున్నట్లుదోచెడిని. ఆ విషయమునిట జిజ్ఞాసువులకొఱకై వివరింతును. రచనాసమయమున గుండలీ నీశక్తి ప్రబోధమైయుండగదిమనస్సు-ఆయారాగప్రస్తారము నకై చక్రగమేళవింపబడిన వీణాతంత్రివలె బిగ్గబిగిసికొని యుండును. మేళవించినతంత్రికేమాత్రము సోకుడుగల్గినను అది తెగును; అక్షి-యాసమయమున నెవ్వండైనను తన ఏకాగ్రతకుం భంగముగల్గించెనేని, యొక్కపెట్టున వానిపయిఁబడి క్రోల్పులిభంగి హుమ్మనుచుగొంతునులిమివేయవలయునను నంతటి కోపముగలుగును. ఒకప్పుడు మంచముపయిఁ గూర్చుండిరాయుచుంటిమా, క్రింగూలబడి మంచముపై పుస్తకమునుంచి రాయుచుంటిమా యను వివేచనయేని తాదాత్మ్యస్థితిలో నాతనికుండదు. కలలోఁబద్యములు, నిదమేల్కొనునప్పుడు పెదవులపై గద్యములు, రేయింబవళ్ళేకధారగాఁగొన్నియెడల, శబ్దసంయోగ మావరించియుండ పదవాక్యప్రమాణ మీమాంసయందు. కవి మునిగితేలుచుండుట యసహజకాదు-అనివిజ్ఞులనిరి. ఇట్టి యున్మాదావస్థ నీ నాయస

కాఁడెప్పుడు ననుభవించినట్లుతోఁపదు. విశిష్ట సంస్కారసిద్ధు డైన కవివలన, విశ్వశ్రేయము, నుదాత్తమునైన గ్రంథ రచన జరుగవలయుఁగో ఆతనికి నిరుపహతి స్థలము, సమాధి-అవధానతాదులనుని యుండవలయుననుట-యిది సదానంద లోని ప్రత్యేక వ్యక్తిత్వముగఁ జిత్రీకరించుచున్నారు. ఆహా! ఎంతపారవాటు? ఇవియన్నియుఁ గవికి సంబంధించిన విషయ ములుగదా! సరిసరి। "విశాలార్థంతో సూచినప్పుడు రచయి తలు సైతంకవులుగాకపో" (49-2) రనివాకొనిరి. "కవయః కాళిదాసాద్యాఃకవయోవయమప్యమి" కాళిదాసాదులును కవులే, మేమమునుఁగవులమేయని యొకఁడనఁగా;— "పర్వతే పరమాణౌచపదార్థత్వం ప్రతిష్ఠితం"- పర్వతమునందును, పరమాన్నమునందును - కాదుకాదు - పరమాణువునందునుఁ, బదార్థత్వమును ధర్మమున్నదని మఱియొకఁడు పరిహసించేనట!

"సదానందకు తీరిక ....ఎందుకు వ్రాయడో అర్థంకాదు." (35-2) అని యొకవైపనుచునే యాత్మీయుని యాంతర్యమునేనియు నర్థముచేసికొనఁజాలని వీరిఁక నందఱి యంతఃకరణముల నేవిధముగఁదూచి చెప్పఁ గలిగిరో-చమత్కార్యము. సదానంద చిత్రములుగీయుట తగ్గింప నేమి, హెచ్చింపనేమి? ఎవరికేకష్టముగాని, నష్టముగాని లేదు కద!

"పాండవులకు దొఱకెకిన... ..." అని యుటంకించిరి. ఈ సత్యపీఠముయొక్క యుదంత మేభారతములోనిదో భావ గతమనట్లు కొంచెము వివరముగఁజెప్పిన బాగుగనుండెడిది.

ఒక వేళనది, 'మాయాబజారు' చలనచిత్రములోనిది కాఁబోలు అట్లయినను, అది పీఠముకాదుకదా! పేటికయను శబ్దము సమయమునకు స్ఫురణకురాక ..... కాకున్న సుష్టుగనాలోచించిన వెంటనే శయనించినందువలనఁ గలిగిన స్వాప్నమునేమైన ..... అనుకొనినను, సదానందగారెప్పుడును శకుని వలె నసంబద్ధములు బలికెడి నాడుకగలవారేమోయనెడి వ్యంగ్యమిట ధ్వనింపకతప్పదయ్యెను. ఎప్పుడీసత్యపీఠము లభించునో! ఎప్పుడాతనినడిగి తెలిసికొందురో సదానందయెప్పుడు వ్రాయునోయని చోలాందోళితుఁడైన రాజారాంగారి యాత్మ యమై తీరని యాకాంక్షలలో నీయొకటియైన నెప్పుడుదీరునో! తీరనివిఁక నెన్నగలవో దేవునకెఱుక! శ్రీ సదానందగారిని సత్యపీఠమునై నిల్చుండఁజేసి తెలిసికొనవలసిన యక్కఱలన్నియు బట్టదుగాని, రాజారాంగారి చరి(త్ర) త్రాణ్ణము మాత్రము జ్ఞాస్తిస్మృత్తికాపాత్రమున నునిచి, పరీక్షించిగాని, సాహితీక్షుధార్థులు చవిఁజూడకుండ సాపడరానియవసరమెంతేనిఁగలదు.

"మదనపల్లె రాటకొండ కుటుంబంనుండి వచ్చినవారు సుదర్శనం" (36-3). ఈ ఆర్. ఎస్. సుదర్శనంగారి 'అనుబంధాలు' అను మొదటి నవల 1957 ప్రాంతములోనే ఆంధ్రప్రభవారపత్రికలోఁ బ్రచురింపఁబడగనే వీరు కథకులుగఁ బరిగణింపఁబడవలసినదట. ఈమంతకు ముందు దశాబ్దము నుండియుఁ బరిశ్రమచేసినఁగాని 'పాఠకుల గుర్తింపునకురాలేక పోయితిమని పరిదేవనము సెందుచున్నాను. నిజమునకు

సాహిత్యపువిలువ వెంబడిని యీ సుదర్శనముగారినింకను యెంతయో ముందుగ పరిచయముచేసి యింతేకాక, యింకను యెంతో చెప్పియుండవలసినది. కాని తద్భిన్నముగ "యీ చిత్తూరుజిల్లా సాహిత్యచరిత్ర ప్రాచీన నవీన రచనా సాంప్రదాయాలన్నింటికీ త్రివేణీసంగమంలాంటిదనుకుంటే యిందులో శ్రీ సుదర్శనం అంతర్వాహిని అయిన సరస్వతీ నదిలాంటి వా"రని తమ గ్రంథప్రాశస్త్యము నుగ్గడించుకొని అసామాన్య ప్రతిభుడు, విమర్శకుడునై యాంధ్రాంగ్ల సాహిత్యముల నాకళింపు చేసికొనిన సుదర్శనముగారిని అంతర్వాహినిగ జూపి యుపమించుట యన్యాయము. సభా, సదానంద, వల్లంపాటిగార్లకంటెను, వీరెన్ని యో రెట్లధికులైనను, రాజారాంగారు వీరిని తమ యభిప్రాయవేదికపై నన్ని సోపానములక్రిందగదూర్చండజేసి చూపిరి. సుదర్శన మీజిల్లావారని తన గుండియే లోకమనియెంచు వీరికిదెలియనియంతమాత్రమున నీరు లెవ్వనును నెఱుంగరని, తమ యభిప్రాయము. ఇసుములో తలదూర్చుకొని యెవ్వరును కనిపింపలేదని నిప్పుకోడి యనుకొనినట్లున్నది వీరి తలంపు. అభిప్రాయభేదములున్నంతమాత్రమున— సన్నిహితుండు కానంతమాత్రమున— ఆర్ద్రిసోహార్ద్రితల నుద్వాసనముగావించి, చూత్మీయుల ప్రతిభులైనను అంబరమునకెత్తి పుటలకుబుటలు ప్రవాసిరనుట కింతకంటెను కావలసిన నిదర్శనమేమున్నది? వైవిధ్యము, విభిన్నత, స్పర్ధామగ్నత యను వీనితోడి దరులొరసిపాఱుచు, నీతని పొత్తము నిజముగ త్రివేణి యనిపించుకొన్నది.

ముప్పదియేడవపుట మొదటిపేరాలో శ్రీ పణతుల రామచంద్రయ్యగారిని గుఱించి "అటు ఉన్నత విద్యాభ్యాసాన్ని ఇటు సాహిత్యవ్యాసంగాన్ని సమస్థాయిలో అభిమానించుకుంటూ కవికుడుగా, కవిగా సాహిత్యరంగంలో స్థిరపడి"నట్లు వ్రాసినారు. అభిమానించుకొనుట యననేమి? అభివృద్ధిచేసికొనుచు, ఆకళింపునకుఁదెచ్చుకొనుచు— అని చెప్పవలయునుగాని "అవుననన్నను, కాదన్నను నిజము నిజమే" నని వీరంగీకరింతురుగనుక దీనఁ సాహిత్యచరిత్ర ముత్పన్నముగాకయుత్పన్నమైనదనుట నిజము.

సాహిత్య చరిత్రములవంటి యుద్గ్రంథములను వ్రాయువారికి "ఉదార చరితానాంతు వసుధైవకుటుంబక" మ్మనునట్లందరిని సమరసభావమునఁ జూచు హృదయముగాపలయును. అప్పుడేవారు సమకాలికుల కేగాక భావితరముల రచయితల పురోభివృద్ధికిఁగూడ సత్య సత్యమైనట్టియు, న్యాయ నిష్ఠమైనట్టియు, నైతిక బలమును చేకూర్చెదరు. అట్టి వారి జీవితములు భావికాలమువారికి మార్గదర్శకములు. వారి ప్రభోధములు రచనాసక్తులకు- విమర్శకులకు, రసపిపాసుహృలకు ధృతిని, వెలుఁగును ప్రసాదించును. వేయేల !

9

శ్రీ రాజారాంగారు తమపుస్తకము తొమ్మిదవ ప్రకరణము ఆరంభమునందలి వృత్తాంతమున శ్రీ సి. వేణుగారి పేరునకు "ప్రబోధగీతాలు పాడుకున్న కాపువారి చిన్నవాడు.

బొమ్మసముద్రమునుండి వచ్చినవాడు. కమ్మ తెమ్మెరవంటి నెమ్మనం గలిగినవాడు. జానపద గేయాలలోని తీయందనా లను తనివితీర జుర్రినవాడు. ఆంధ్రప్రభ దీపావళి పోటీలో 'నవ్వీన ధాన్యరాశి' కి ప్రథమ బహుమతి గెల్చుకున్నవాడు. ఎంతో వ్రాయవలసినవాడు" అని 'పొలికేక'లఁబెట్టుచు నా వెనువెంటనే 'వ్రాయడం మానుకున్నవాడు' అని వ్రాసి నారు. వీరేయనినట్లేదో సంసారవ్యాపకమువలన నిప్పటిలో నితఁడు వ్రాయుట తక్కువయైయుండవచ్చునుగాని- 'అయ్యా, రాజారాంగారూ ! నేనిఁకమీఁద నేమయ్యు వ్రాయ'నని వేణు గారు వీరితోఁ జెప్పియుందురా ? అది యసంభవము. కనుక వ్రాయుటను మానివేసిరని వీరి భవిష్యత్తును బాహాటముగ నెట్లు చెప్పనగును ? రేపే వారొక నవలయో, కథయో, మఱేదియో వ్రాయవచ్చునుగదా ! నేనప్పుడు వ్రాసితిని, యిప్పుడు వ్రాయుచున్నాను. యెప్పుడును వ్రాయుదును. వేణుగారిప్పుడు వ్రాయుట మానుకొన్నారన్న భావమిందులో దొంగిలించుటలేదా ?

కళాశాలలు ఉన్నతపాఠశాలలు, ప్రభృతములైన విద్యాసౌకర్యములు, రాష్ట్రమునఁ దెలుగు బోధనా భాషగా నున్న యీతరుణమునఁ బ్రాంతీయ రచయితల సంఖ్య పెఱు గక మానదు. ఇతఃపూర్వమువలె నొకే రచయిత వెలుఁగు లోనికివచ్చెడి యవకాశము సన్నగిలవచ్చును, సున్న కావలసి వచ్చునుకూడ. ఒకప్పుడు ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, భార తీత్యాదిపత్రికలలో మన మధురాంతకంవారివి వచ్చినంత యెక్కువగా, యిప్పుడు వచ్చుటలేదుకదా ! ఆ పత్రికలలో

వీరి రచనలు సంవత్సరమున కిరు మూఁడు వచ్చుటయే హెచ్చుగనున్నది. విషయమెట్లుండ కొందఱి రచనలు సక్ర మ్తుగా కనిపించినంతమాత్రమున వారు వ్రాయుటమానుకొని రని ప్రేయఃకాంక్షులైనవారు, సాహిత్యచరిత్రమువంటి గ్రంథ మున వ్రాయఁజాలరు.

మండలాంధ్రభారతికి నిండుమున్తియఁపుముంగరమునఁ గైసేసిన శ్రీ ముంగర శంకరరాజుగారిని సదానంద మఖుక రాజేంద్ర సాహితీ సభావేదికపై సమానముగఁ గూర్చుండ బెట్టుటకు సమ్మతములేకపోయినను, ముద్దుముచ్చటలు దీర ముక్కి-లిపీటమీఁదనైనను, ముంగలనే గూర్చుండబెట్టవలసినది గాని, ఇందఱి తరువాత, యిక్క-డ [తెరివపుటలో] జోటిచ్చి రాజుగారు 'వ్రాయగలిగినవారని చాలమందికి తెలియదు' అని నుడువుచున్నారు. వీరు వ్రాయగలిగినవారేయని చాలమందికి దెలియనప్పుడిక 'తులసీ రామాయణ' మని నప్పుడు మాత్ర మెందఱికో సందేహము కలుగకకుండునా? కర్ణాటకుఁడైన యొక తులసీదాసు, తులసీరామశర్మ యనునొక మఱియొక హిందీ కవిగూడ నుండగ హిందీ సాహిత్య సామ్రాజ్య సర్వం సహా చక్రవర్తియైన గోస్వామి (గోసాయి) తులసీదాసు విరచించిన 'రామచరిత మానస్' యన విఖ్యాతమైన రామా యణమును 'తెలుఁగులో' ననువాదము చేసిరన్నట్లు స్పష్టముగఁ జెప్పరాదా! 'తులసి' ని ఎంతకాలం అధ్యయనంచేశారో తెలియదు." అని యనుచున్నారు. 'అధ్యయన' మని చెప్పక

సందర్భశుద్ధిగ అనుసంధానము, భావనయను శబ్దములనిచ్చట నుపయోగింపజాలియుండిన బాగుండెదిది.

కొందఱు క్రొత్త రచయితలను (రాజారాగారే వారి పేర్లనుచెప్పక విడిచిపుచ్చిరి. కావున నేనును అవ్వానిని పాఠకుల యూహకేవదలివైతును.) మనమునందిడికొని సమయమును సాధించి "నా దేముంది తులసి ఒకసింధువు. అందులో నేనొక బిందువు." అను ముంగరవారిమాటలను ముందువేసికొని, "ఏవో నాలుగుగీతలువ్రాసి, దానికి బ్రహ్మాండమైన రెస్పాన్స్ రావాలని ఆశించేవారికీ వినయంలోని వైశిష్ట్యం అర్థంగాదు." (39-2) అని వ్రాయుచున్నారు.

ఉసిగా కృషితెక్కువగజేసి ఘనమైనకీర్తికావలయునని వాంఛించుట మంచిదికాదని శాసిస్తున్నాను. వీరిమాటలతో సేకీభవించి, పొత్తము ముప్పదితొమ్మిదవపుటలో పేర్కొన్న "శ్రీ కాసారం కుప్పస్వామిగారెన్నిరచనలుచేసిరి ? వారినిగూర్చి యింతగా విపులీకరింపవలసియున్నది ?" యని నేనే కాదు; గుణగ్రహణపారీణులైన విమర్శనాదృక్కులెవరైన నడుగుటలోన సంగతమేమియునుండదనుకొందును !

రచయితలాశావాదులుకద ! మృత్యుడు రాజేంద్ర కొకప్పుడు వ్రాయవలెనని కొండంతయాశయుండినట్లు వీరే (32-33) చెప్పియున్నారు. ఇట్లగుట నిదియవినయమనగూడునా ? వాస్తవమున కొకొకపరివ్రాసిన నాలుగుపద్యములకే బ్రహ్మాండమైన 'రెస్పాన్సు' (గుర్తింపు) రాలేదా !

"దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్—" (గురజాడ)

"మా తెనుఁగుతల్లికీ మల్లెపూఁదండ" (శం. సుందరా చారి) ప్రభృతి రచనములిందుకు ప్రబలతారాకాణములని వీరంగీకరింతురని నేనందునేని అర్థముకాకపోదని భావింతును.

గళములోని కొన్నిగీతికలు మొదట ప్రొత్తకవుల కలమునుండి జాఱినవికూడ గొప్పరెస్పాన్సు పొందనచ్చును. విఖ్యాతినార్జించిన ప్రాఁతకవులు తరువాత ప్రాసిన ప్రాతలు కూడ నటువంటి గొప్పఁదనమునుఁబొందక 'నౌకాభంగము' నుండి 'గోరా' వఱకు రవీంద్రకవీంద్రుఁడొన్నెమెట్లు పై కెక్కినాఁడో 'ఏకవీర' నుండి 'వేయిపడగలు' వఱకు విశ్వనాథకవి యన్నిమెట్లు క్రిందికిదిగెను. (భారతి సె.' 64) అని యనిపించుకొనన్నైనవచ్చును గద!

శ్రీరంగము శ్రీనివాసరావుగారు తమ 'మహాప్రస్థానము' వంటి కావ్యము మఱియొకటిప్రాయలేదుకద! రచనకు రచయిత జనకుఁడగుటఁజేసి తనయుని గొప్పఁదనమునకుఁ దండ్రి ప్రతీక్షించుటయు, అయ్యదాతని యాకాంక్షయగుటయుఁ దప్పెట్లగును? తన పదునాల్గవసంతానమైన రవీంద్రుఁడు విశ్వకవియగునని యాతనితండ్రికి ముందుగనే దెలిసియుండదుగద! అట్లగుట తన రచనకు గొప్పగుర్తింపుకావలెనని యొకవేళ రచయిత యాకాంక్షించుట ఆతని వినయములోని వైశిష్ట్యమునకు భంగమునాటిల్లినట్లగునా? వినయమనఁగానేమి? వీని పరిభాషమేరకు సాహిత్యమేలేని "చిత్తూకుఱిల్లా సాహిత్యచరిత్ర

ప్రాచీన నవీన రచనా సాంప్రదాయములకుఁ 'ద్రివేణీసంగమము' వంటిదని చెప్పుకొనుటయగునా ? (30-1) అహో ! ఏమి యీ విపరీతజ్ఞానము ? ఎందరో మహామేధావులు సమర్థులునైన రచయితలుండగ-ఎవ్వరో కొంగ్రొత్త రచయితలుతనవలెసంపుటములు వెలయింపకయే కొన్నిగీతలకు గొప్పపొప్పఁగోయుకొనుట వీరికి పోరామితనమునుఁ బుట్టించినదనుకొందుము. అగుచో-సాహిత్యచరిత్ర వ్రాయఁగలసామర్థ్యములేకయే యీపనికి మనమునుమాత్రమేల పూనుకొనవలయునని, యీత్మసాక్షికముగ నాలోచింపవైరి.

ఈర్ష్యాళువులైన సహరచయితలున్న వాలుకార్ణవమునుఁగాక సహృదయులున్న యడవియందైనను పొడమిన అభినవోద్భిదమువంటి చిన్నరచయితయే యథావకాశముగ మహావృక్షమైవెలసి సాహిత్యపథగామియైన పాంథునకుఁజల్లనినీడనిచ్చి శ్రమంబపనబంచి, ఫలప్రాప్తిని సైతముఁగల్గింపఁజాలియుండడా !

సీ్వయరచనశక్తిఁగాయముగ, "రచయితలు వ్రాయగల్గినవారు, వ్రాయలేనివారంటూ రెండువర్గాలు. జాతుల్లో ఉపజాతుల్లాగ వ్రాయగలిగీ వ్రాయనివాఁడు, వ్రాయలేక వ్రాద్దామని ఉబలాటపడేవారంటూ మళ్ళీ రెండువిభాగాలు. కానారం కుప్పస్వామి వ్రాయగల్గినవాడేకాదు. వ్రాయవలసినవాడుకూడా ! రచయితకు కావలసిన సాధనాసంపత్తి జీవితంలో నిమ్మోన్నన్నతాలను మెట్టివచ్చిన అనుభవం-పాదరసంలాంటి బుద్ధితీక్షత, నిరంతరసాహిత్యాధ్యయనం, భాషలో

అభినివేశం, ఇంతమాత్రమే అయితే కుప్పస్వామి రచనారంగ
ములో మూగనోము పట్టవలసినవాడుకాదు. అతని మొదటి
కథ-'బ్రతుకుబరువు' పదేళ్ళనాడు 'భారతి' లో ప్రచురిత
మైంది. ఆ తరువాత తానే బ్రతుకుబరువుకింద నలిగిపోవడం
జరిగిందేమో ! కుప్పస్వామిలాంటివారితో వచ్చినదొకటే
చిక్కు. సంపాదకులకు నచ్చేటట్టుగా తాము వ్రాయరు. తాము
వ్రాసినదేదై తేవుందో అది సంపాదకులకు నచ్చితీరాలంటారు.
వీరికి మధ్యేమార్గాలు రుచించవు." (39-3) అని వ్రాసిరి. రచ
యితలను ద్వైవిధ్యముగ వర్గీకరించి, జాతివివక్షచేసిచూపి
తానందులో నేనోవకుజెందునదియు, మనలనేయూహించు
కొనమని చెప్పకచెప్పుచున్నారు. సరే, అట్లొనరింతముగాక !

ఉపర్యుక్త కుప్పస్వామిగారు రాజారాంగారి స్వగ్రామ
మైన 'మొగరాల' పరిసరప్రాంతములలో 1957వ సం॥ నం
బ్రాథమికోపాధ్యాయుడైయుండిన సందర్భమున వీరితో నతి
సన్నిహితముగ నుండెడివారు. ఈ చి. జి. సౌ. చ. వ్రాయు
చుండినకాలము ('67)న వీరి యింటిలోనేయుండి దామ
ల్చెఱువు ఉన్నతపాఠశాలలో హిందీపండితులుగనబనిచేయుచు
నీ కుప్పస్వామిగారు భోజన భాజన శయన విహారాదులలోనే
గొంతకాలమేమఱక నీడవలె నట్టిపెట్టుకొనియుండిరి. 'బ్రతుకు
బరువు' కథ విన ప్రసిద్ధాంధ్ర పత్రికలలో మఱియొక కథ
యెద్దియు, వీరిది కన్పట్టదు. చిరకాలము బ్రహ్మచారులై
యుండిన వీరు యీ సాహిత్యచరిత్రను రాజారాంగారు
వ్రాయుట కించుకమునుపే గేస్థులైరి. వివాహోత్పూర్వమే వీరి
కేమి 'బ్రతుకుబరువు' నెత్తివీరాదనబడినదోకాని బ్రతుకుబరువు

కథ్రవాసినతరువాత తానే ప్రబుకుబరువు ప్రకిందఁబడి నలిగిపోన డం జరిగినదని రాజారాం ఉవాచ. ఈ రచయిత వశ్యానాక్ష్మి చెప్పరాదుకాని తము చరిత్ర గ్రంథమున నీవిషయము నేమాత్ర నేనిపథుడియలో ప్రవాసిరో, కాక వారి విధి బలీయమఁటు చేతనో పాపము సాహిత్యచరిత్ర ప్రవాసిన పిదప రెండేండ్లయి నను నిండకమునుపే యీ మిత్రరత్నముగారి కళత్ర మిహ లోకమునువీడి వీరికి విధురభూమికను గుత్తకట్టినది. వారిప్పుడు నిజముగ 'ప్రబుకుబరువు' ప్రకిందఁబడి నలిగిపోయిరి. ఈ సాహిత్యచరిత్రమునకును, పేతద్విమర్శనమునకును, యెంత మాత్రమును సంబంధము లేకుండగ సాహితీబాంధవుఁడుగ నీ సందర్భమున వారికి నా సానుభూతి తెలియ జేయుచున్నాను.

రచయిత కుండవలసిన లక్షణము లివ్వియని నిర్దేశించి యవ్వానిఁదమమిత్రులలో జూపించి అయ్యవి యతని యందు న్నవిగనుక రచనారంగమున మూఁగనోముపట్టవలసినవాఁడు గాదని సమర్థించుచు, "అయ్యా! సాహిత్య చరిత్రకాసులూ! ఈ కుప్పస్వామి యెవరు? పత్రికలలో నితగాని కథ లేవియు కన్పింపవే. అదియట్లుండనిమ్మ, ఇన్ని లక్షణములుగల యీతఁడు ప్రవాసిన పుస్తకములైననేమి, చేసిన సేద్యంబే యది!" యని పాఠకలోక మడుగకమానదని యూహించి, దీర్ఘదర్శిత్వమున తగినవిధముగ నపోద్ఘాతమును గల్పించి, తమ మిత్రుఁడు ప్రాయఁగల్గియు ప్రాయనివాఁడనియు, నా ప్రాయఁగల్గుటకు ప్రగుడివాని చేతిలో బాయివలె 'భారతి'లో బడిన యీ యొకకథను సాక్ష్యమొసంగి సంపాదకుల కిష్ట మగునిధముగ ప్రాయకపోవ్మనలన, ముష్టేయియు నచ్చుకాలే

దని వీరి విషయమును పొరపొచ్చెములులేక సమర్థించుటకాకే
మగును? కుప్పుస్వామిగారి కుందేటికి మూడేకాళ్ళా? భార
తిలో ప్రచురితముకాని వారిది ప్రామాణ్య రచన కాదనెడి
భావము వీరికున్నట్లు చెప్పరాదుకద! ఆ యీ కారణమును
బట్టియే సదానంద, వల్లంపాటిగార్ల తర్వాత సాహిత్యసాధకు
లైన సుదర్శనము ప్రభృతులకు స్థానమిచ్చుటయు, నంతికంటె
నధికముగ దనమిత్రుల కగణితమైన గణ్యత్వము నిచ్చుటయుఁ
గ్రాహ్యము— అని చెప్పదునేని బహుమతులఁ బడసినవారిని
ప్రప్రథమమున ప్రాసితినని పలుకవచ్చును. పైగ్రిజులే ముఖ్య
మగునా? యనెడి ప్రశ్న కితఃపూర్వమే సమాధానము ప్రాసి
యుంటిని ఒకవేళ ఆ పైగ్రిజులనెడివి రానియంతమాత్రమున
పూజనీయులు శ్రీ ముంగర శంకరరాజు మున్నగుసాహితీసుధుల
సమూళ్య సన్మగిలునా? అర్థగ్రాహకులైన పాఠకులే నిర్ణ
యింతురుగాక! రెండవప్రకరణము, రెండవపేరాలో రచయిత
గారు బాగులేదన్న భట్టుతినమీఁద బరాకాష్టనందినదని నేను
వేఱుగచెప్పనవసరములేదు

రచయితలలోఁ దాను సృష్టించిన నిభేదమును దృష్టి
యందుంచుకొనియే "యెప్పుడో యొకప్పుడు కొన్ని రచనలు
చేసి, ఆతర్వాత స్తబ్ధంగావుండిపోతున్న రచయితలు కొందరు
"మధురాంతకం దొరస్వామి, నైనారి చిన్నప్ప, కాశీనాథ
విశ్వం ఈ కోవకుచెందినవారు. దొరస్వామిగారిది చంద్రగిరి
తాలూకాలోని పదిపుట్లబయలు... చిన్నప్పగారిది పుంగ
నూరుప్రాంతం, కాశీనాథ విశ్వంగారిది చిత్తూరుకు చేరువున్నే
ఒక గ్రామం. ఒకప్పుడు ప్రాసినవారు మళ్ళీ ప్రాయకపోవ

డానికీ, లేదా వ్రాయడం తగ్గించడానికి, కాదా వ్రాసినది వెలుగులోకి రాకపోవడానికి ఏదో కారణాలుండిన్నుంటాయి. పుడమితల్లి కే పుటినొప్పులుంటాయట మరి. అలాంటి అవస్థకులోనైన తరువాతగాని ఉత్తమ రచనలు రావేమో ! ఆ మాటకొస్తే ఆంధ్రవాఙ్మయంలోనే ఈనాడు స్తబ్దత వ్యాపించినట్లు పేర్కొంటున్నారని విమర్శకులు" (39-40) అంటున్నారు ఈ చరిత్రకారులు.

పై పేరాయండెప్పుడో యొకప్పుడు కొన్ని రచనలు చేసి ఆ తర్వాత స్తబ్ధంగావుండిపోవుచున్నవారుగఁ బేర్కొనఁబడినవారిలో మొదటి వ్యక్తియైన శ్రీ మధురాంతకం దొర స్వామిపిళ్ళైగారు, నేను తంబళ్ళపల్లెలో గ్రామీణవైద్యాధికారిగఁబనిచేయుచున్నపుడు తామునుగూడ నచ్చటి యున్నత పాఠశాలలోఁ బ్రధానాంధ్రోపాధ్యాయుడుగ నుండినప్పుడెడనెడఁగలిసికొనఁగాఁ గల్గిన పరిచయమువలన నేనెఱింగిన విషయములు గొన్నింటి నిట దిఙ్మాత్రముగ నుదాహరించి యీ సాహిత్యచరిత్ర రచయితయొక్క హృదయసాహిత్యము నావిష్కరింతును. పాఠకులు సావధానముగఁ జిత్తగింతురు గాక !

"..... రాయలసీమనుండి నాదమునిరాజు, కలువకొలను సదానంద, వల్లంపాటి వెంకటసుబ్బయ్య మున్నగువారు వివిధపత్రికలలో కథలు ప్రకటిస్తున్నారు."

ఈ 'సూక్తులు' 1863లో రాజమండ్రిలో జరిగిన అఖిల భారత తెలుఁగురచయితల ద్వితీయమహాసభల సందర్భమున

వెలువరించిన ప్రత్యేకసంచిక— 40వ పుట- రెండవకాలము నాలుగవ పేరాలోని శ్రీ మధురాంతకం రాజారాంగారు వ్రాసిన తెలుఁగు కథానికయను వ్యాసమునుండి యుద్ధరింపఁ బడినది.

మనరాజారాంగారి సాహిత్య చరిత్రలో స్థబ్ధతా గేసర చక్రత్వ పట్టమునుబుచ్చుకొన్న యీ మధురాంతకం దొర స్వామిగారు-విద్వాన్ పట్టభద్రులు, ప్రస్తుతము అనఁగా 1969 సంll న వీరు దామల్ చెఱువునందలి ఉన్నతపాఠశాలలో ప్రధానాంధ్రోపాధ్యాయులుగఁ బనిచేయుచున్నారు. వీరు ఒక దశాబ్దముపూర్వమునుండియు, చేసిన సారస్వతసేవ-దీపావళి-ఉగాది సంక్రాంతి-లచ్చిబతుకు —స్వర్ణలత — శార్వరీ! హాలా హలంలో అమృతభాండం-అఱగొండ ఆత్మోన్నతి—సిరీక్షణ-మహాప్రస్థానం-సుపర్వము-ఓ ఆంధ్రమహిళా!—స్వాగతము—తీరినకోరిక్—లు—త్యాగధనులు—ఇది మనొకకథ—స్వాతిచినుకులు—ఓ కీలక!—నిఘుఱుగప్పిన నిప్పు—ఈడేరిన ఈప్సితార్థం—దేశోద్ధారకుడు—చిరుచీకట్లు—పోతనగారితో కొన్ని క్షణాలు—ఏడుకొండలవాడు—యోగ్యతాపత్రాలు—మొll పద్య, గేయ, కథా, వ్యాసరూపకమైన రచనలు—వివిధపత్రికలలో నవిరళముగఁ బ్రచురితములైనవి. రాజారాంగారు యీ చి. జి. సా. చ. వ్రాయుకాలమున పాఠశాలలో పండితుల కొఱంతవలన నిద్దఱుపనియొక్కరుసేయుచు, సాహిత్యరంగమున స్వార్థమునకైనను వీరీమాత్రము—కృషిచేయుటను—శ్రీవెంకటసుబ్బయ్యగారి 'బడిపీఱుబడి' ని గుఱించి యిచ్చిన

లెక్కతో బోల్చిచూచినప్పుడు శాఘింపవలసియుండ, నీ సరస సాహితోపాసకునకు స్తబ్ధత్వమునంటగట్టుటతగునా ? ఇది విశాలభావమగునా ?

శ్రీ రాజారాంగారు చి. జి. సా. చ. ప్రాయుటకుఁ బూర్వమే మీఁదచెప్పిన దొరస్వామిగారి- ఏడుకొండలవాడు, దీపావళి, పోతనగారితో కొన్నిక్షణాలు అను రచనలు కృష్ణాపత్రిక, ఆంధ్రప్రదేశ్ పత్రికలలోను, స్వాతిచినుకులను పెద్దకథ యువజ్యోతిలో వరుసగా ఐదునెలలపాటు ప్రచురితమైనవి. నివురుగప్పిన నిప్పు అను కథ ప్రఖ్యాత రచయితల కథాసంపుటిలో నొక కథయైయున్నది, 'హరివిల్లు' అను నీకథాసంపుటిని ఆగష్టు 1965లో గోదా గ్రంథమాలాధిపతులును, మీఁదుమిక్కిలి నాకు మిత్రులునైన 'సాహిత్యరత్నాకర' శ్రీమాన్ కె. టి. ఎల్. నరసింహాచార్యులవారు కృష్ణాలోని ముసునూరునుండి వెలువరించిరి. దేశోద్ధారకుడు అను పేరున బాలలకొఱకై శ్రీ దొరస్వామిగారు రచించిన 'కళాపపూర్ణ' శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు జీవిత చరితమునుగూడ పూర్వోక్త గ్రంథమాలయే ఫిబ్రవరి 67లోఁ బ్రకాశితమఁగావించెను.

శ్రీ దొరస్వామిగారిని గూర్చిన వివరములిప్పటివఱకు గలవి అఖిల భారత తెలుఁగురచయితల ద్వితీయ మహాసభల ప్రత్యేకసంచిక రెండవ విభాగము ఏబదిమూడవపుట రెండవ కాలము 111వ అంశమునన్నవి. తమ గ్రామ పరిసరముల యందే నివసించుచు, తమవాఁడును, తమ యింటిపేరేగల

వాఁడును, నిన్న ప్రవాసినవాఁడును, విద్వాంసుఁడునునైన యీ రచయిత రాయలసీమవాసికాక, ప్రవాసియయ్యెనా?

ఆ సంచికలోనే ప్రచురింపఁబడిన 'తమ తెలుఁగు కథా నిక' వ్యాసమున రాజారాంగారు వీరి నేల పేర్కొనరాదు? తమ రచనయున్న యేతత్సంచికను వారప్పుడే తప్పక చదివి యుందురు. అగుట తర్వాతప్రవాసిన తమ యీ సాహిత్యచరిత్రమునందైనను, యీ విద్వాంసునిఁగూర్చిన వివరములు పొందుపఱుపవలసినది. పొరుగుననున్నవారి రచనలు, ఆంధ్రప్రదేశ్, కృష్ణాపత్రిక. ఆంధ్రప్రభ—మొ॥ ప్రసిద్ధ పత్రికలలో వచ్చినప్పుడు ప్రత్యేకముగ వీరికిమాత్ర మేల కన్పింపవయ్యెను?

ప్రకటితములైన దొరస్వామిగారి పుస్తకములు-మమ్మొ బోఁటి మిత్రులకందఱికిను 'గోదా' గ్రంథమాలవారు రాజారాంగారికిని పంపిరి. కాని ఏకారణమువలననో సదానందకు యితరుల ప్రోత్సాహము లభింపలేదని పచారించిన వీరు ఆత్మీయుఁడైన దొరస్వామిగారిని నిరుత్సాహపఱుపనేల? యని విచారింపక వారి రచనలఁనుగూర్చి యొక్కపలుకైనఁ బలుకకపోయిరి. మీఁద సమిష్టిగా విచారించుటకుముందు దొరస్వామిగారి రచనలపై సమీక్షలఁ దిలకింతము.

'దేశోద్ధారకుఁడు' అన్న వీరి పుస్తకముపై 'రచన బాగుగనున్న' దని ఆంధ్రపత్రికయు, 'నివుఱుగప్పిన నిప్పు' అన్నకథ 'స్త్రీ స్వాతంత్ర్యానికాంక్షించే రచయిత తన ఆదర్శమే ప్రయోజనంగాపెట్టుకొని కథనువ్రాశారనిపిస్తుంది. కథ

చదవంగానే సంఘటనలు, వాటినిర్వాహణ, కృత్రిమంగా దోచిన ఆదర్శం-వీనివెల్లడించడంలో రచయిత ప్రగాఢమైన విశ్వాసం-పాఠకుణ్ణిముగ్ధుణ్ణిచేస్తుంది-' అని ఏప్రిల్ 66 భారతిలో శ్రీ రామమోహనరాయ్ గారి సమీక్ష.

ఆయావ్యక్తుల విషయమిట్లుండ- "ఎప్పుడో ఒకప్పుడు కొన్నిరచనలుచేసి....." అని "వ్రాయలేక వ్రాద్దామనే ఉబలాటపడేవర్గంలోని వానినిగా మనసులో నీతనిని భావించుచు,అవస్థకులోనైన తర్వాతగాని రచనలురావేమో?" అనుటకును, వ్రాసిన వారినిగూర్చి- "వ్రాయకపోవుటకును, వ్రాయుటను తగ్గించుటకును, వ్రాసినది వెలుఁగులోనికిఁదేక పోవుటకును." ఏదోకారణములుండియుండును. (40-2) వస్తుగత సత్యములకు నిర్వచనములు పరిమితములైయుండ, వ్యక్తిగత సత్యములకు నిర్వచనముల పరిమితములుగదా మరి!

1968వ సం॥ జనవరి 26 నాఁటి పదునెనిమిదవ రిపబ్లిక్ దినోత్సవసందర్భమున, చిత్తూరు జిల్లాకలెక్టరు శ్రీ పిడతల సీతాపతిగారి ఆధ్వర్యమున జనసంబంధశాఖవారు జరిపిన 'కవిసమ్మేళనము' నందుగుర్తింపఁబడి సన్మానింపఁబడిన యీ మండలము నందలి రచయితలు యిరువదియైదుమందిలోను, యే కొందఱుమాత్రమే పూర్వపుణ్యమున రాజారాంగారి 'సాహిత్యచరిత్ర' గ్రంథమునకెక్కఁగల గౌరవమబ్బినది. మిగిలినవారు తరిగొండవేంగమాంబతోకలసి తప్పిపోయిరి, ఒకసంవత్సరము పూర్వమువ్రాసిన చి. జి. సా. చ. లో ప్రభుత్వముచే గుర్తింపఁబడినవారికి తమగ్రంథమున గుర్తింపులేకుండరాదా? శ్రీ తి. కం.

తిరువేంగడాచార్యులు, శ్రీ కె. మునిరెడ్డి, దేవశిఖామణిపిళ్ళై, బాలకృష్ణశర్మ, టేకుమళ్ళప్రభృతులనుఁ బేరొక్కనకుండుటకును కారణముండవచ్చునా ? ఈయుత్పత్తాతిమనురమును, రచనా నైపుణ్యమునొక్క పరమావధియని తలంచుదుమా ? తన మామగారైన విద్వాన్ దేవశిఖామణిగారినిగుఱించి చెప్పకూడ దనుకొనిరా ? సరియే ! అట్లగుచో-దొరస్వామిగారినిగూర్చి కూడ బొత్తిగఁజెప్పియుండరాదు. మొత్తముపై సీతనికి విద్వాంసులనిన గిట్టదనితోఁచెడిని. ఈశతృత్వమొల్ల నశక్తత్వ ముగాని మఱొకటిగాదు. వీరి విశాలదృక్పథమున కిదిచక్కని నిదర్శనము !

సజాతీయ భావనలుగలవారి కొకరివిూఁదనొకరికి మైత్రి యుండునందురు. లోకసంపదయనఁదగిన సాహిత్య చరిత్రవలన స్నేహబాంధవ్యములు పెంపొందుటకుమూఱుగ నీ సాహిత్య చరిత్రద్వారమున నయ్యవి మాత్సర్యస్నేహతప్తములైనవి కద ! ఇప్పట్లు నీరచయిత స్వచ్ఛజలప్రవాహాయగు "నది" చెంతనుండి, నంచుమజ్జనముగావింపక జడమతియై కడవతోఁ దెచ్చుకొని, యొడలుదడుపుకొనిన వానితోఁబోల్పఁగాదా !

ఇఁక కాశీనాథ విశ్వంగారియొక్కయు, నైనారి చిన్నప్ప గారియొక్కయు విషయములు వివరించి చెప్పఁదలంచుచో నీ విమర్శనము భారమగునని, విస్తరభీతిచే విపులముగ్రహాయ నైతిని. ఈ నైనారి వీరిదృష్టిలో నలఁతియేగాక మిక్కిలి చిన్నారియైనను వాస్తనముగఁజెప్పవలసినచో వీరి రచనలు కుప్పస్వామిగారి రచనలకన్నను గొప్పవనువిషయము పాఠక లోకమెఱుఁగనిదికాదు.

తమ మిత్రులు వ్రాయకపోవుటకు,- వ్రాతకుబరువు-కాంపొజీషన్లుదిద్దుట-సంపాదకులకు నచ్చకపోవుట-చికాకు-ప్రోత్సాహములేకపోవుట - ఉద్యోగకార్యకలాపములు - బుద్ధిపుట్టకపోవుట-బుద్ధిగ గూర్చుండలేకపోవుట-సంసారపుబాధ్యతయీ మున్నగునవి-కారణములగును. తక్కినవారి విషయమున మాత్రము భాగుగదెలిసిన కారణములనుగూడబ్రస్ఫుటము చేయక 'ఏదో కారణాలుంటాయి'- (40-2) అనియున్నారు.

ఇదేజెప్పబోతే "ఈనాడు ఆంధ్రవాఙ్మయంలో స్తబ్ధతవ్యాపించిన" దని యర్థాంతర న్యాసాలంకారమునబలుకుచున్నారు. 'వరదవెల్లువలా,' 'ఏటివాలులో పూలతెప్పలా' 'బండలపైన కొండవాగులా' రచనలు చేయగలవారు, 'సాహిత్యమే ఆఱువ ప్రాణంగా' బ్రతికేవారు, సవాలు చేసి సాహిత్యంలోనే జీవించే శ్రీ సుందరాచారిగారు. ఇంకా యెందఱినో మఱచిపోయి-విమర్శకులమాటగా ! వారెవరో ?

రచయితనుండి ప్రపంచమున నొకవేళ నుత్తమసాహిత్యము వెలువడకపోనచ్చును-ఉత్తమత్వమున కెంతవఱకు ప్రమాణము! వీరి యీ చి. జి. సా. చరిత్రలో నున్నదంతయు నుత్తమసాహిత్యమేయగునా ? అప్పట్లనింతకన్నను తక్కువస్థాయిలోని తమ పూర్వరచయితల విషయమునమాత్రము ఉత్తమసాహిత్యముకాలేదనిగాని - స్తబ్ధతగనున్నారనికాని-ఎప్పుడో కొన్నిరచనలు చేసినట్లుగాని, చెప్పక యొకటిరెండు వాక్యములు వ్రాసినను తమోగ్రస్తులైయమోఘముగ నర్థించిరేమో?

"పుడమితల్లికే పురిటినొప్పులు" (40-2) వచ్చి గంగి
రెద్దుకాభరణములు సింగారించినట్లే యిటువంటి సాహిత్యము
లేని సాహిత్యచరిత్ర వ్రాసెడివారినేనా ప్రసాదించుట?
అయితే- 'పుట్టనేటికి తల్లులకడుపుచేటు' గా! ప్రసవించిన
తర్వాతఁ దల్లి తానంతకుముందుపడిన బాధలన్నింటినిమఱచి
బిడ్డను చూచుకొని యానందమనుభవించును. కాని, ప్రసవ
భరముతోఁ వేదనపడుచున్న తల్లినిచూచి యామె యానంద
మనుభవింపదని తలంచు నై ధేయులుందురా? ఈ యాపమ్య
పుయ్యెడల నౌచిత్యముగనున్నదా?

"అతివబిడ్డఁగనియెనన్న 'నెట్టులుగనె'
నుంచుఁజెట్టు పండెనన్న 'నెట్లు—
పండె' నంచువాఁడు పరమాద్భుతము నొందుఁ
గనులు పెద్ద విప్పుగగుఱుగొనును."

అనువిధంబున సంస్కారముగల రచయిత వ్రాయుట
యసూనది లోకోత్తరమైన విషయమేమియుఁగాకపోయినను.
"అలాంటి అవస్థకులోనైన తరువాతిగానీ ఉత్తమ రచనలు
రావేమో!" (40-2) అని విస్మయపడుట నద్భుతాభాసముగ
నున్నది.

ప్రలికంటి కృష్ణారెడ్డిగారు ఏకపాత్రాభినయమూదు
లలవఱచుకొన్న గొప్పవారేకావచ్చు. వారి విలువలు సాహిత్య
పరముగ చరిత్రయందు వ్రాయవలయునుగాని, వారి జీవిత
చరిత్ర తాను వ్రాసినప్పటివలె- "ఈయన జీవితాన్ని ఒక
ఊహఁచూపి వదలిపెట్టిన సాహసికుఁడు." (40-3) అని యసూ

చున్నారు. ఊఁపుయూపితేనేమి? ఊడలాఁగితేనేమి? ఇవ న్నియుఁ బాతకులకెందుకు? సకలశాస్త్ర పారంగతబిరుదము నొకేసారియివ్వలేక 'తలచుకుంటే ఏదీ బ్రహ్మవిద్యకాదని నిరూపించాలన్నది కృష్ణారెడ్డిగారి. ఆశయము' అని చెప్పుచు న్నారు. "తీండ్రడల్ గల్గినవాఁకే కరణినేనిన్ విద్యరాకుండునే?" యను మనుచరిత్రకారుని మాట మనసులోలేకనో మఱిరాకనో?

'జ్యోత్స్న' గారి యూరిపేరే సరిగఁదెల్లియదు. వానిని గూర్చి నిశ్చితముగ నేదియుఁజెప్పలేక యిచ్చానువృత్తిగ నీడితముఁజేసిరి. చేయనిమ్మ్ము. చెడినదేము? వ్యక్తిగతవిమర్శకే గాసి, స్తోత్రమునకు "ఆంక్ష" లేదుకదా!

కాణిపాకం. లింగన్న (40-4)గారిది యువజ్యోతి కాల చక్రం సైనికసమాచార్ మున్నగు పత్రికలలో వెక్కు-రచ నలు ప్రచురితమైనట్లు ప్రకటించుటచే నూర్జితములై యని వృద్ధినందిన రాష్ట్రస్థాయిపత్రికలలో నేదియు కనబడలేదనుట స్పష్టము. ఈ సాహిత్యచరిత్ర రచనాకాలమునకు దాదా పాక సంవత్సరమపుడే స్థాపించిన 'యువజ్యోతి' పత్రిక జిల్లా స్థాయిలోని 'కాలచక్రం' పత్రికలలోని తమ మిత్రుల రచనలు మాత్రమే వీరికి కనుపించును కాని, అవేపత్రికలలో ధారా వాహికముగా వెలువడిన 'స్వాతిచినుకుల'వంటి జిల్లాలోని యితర రచయితల-రచనలు వీరికిఁ గానరాలేదు. ఒకవేళ కని పించినంతమాత్రమునఁ దన పుస్తకమున వారిని గుఱించి ఘనముగ వ్రాయవలయునను నిబంధనమేమియులేదుగద!

ఇది విశాలభావమో, విషహృదయమోయను విషయ మను భావుకము !

41వ పుట, 1వ పేరాలో ఇరువారం లోకనాథంగారిని గూర్చి వ్రాయుచు,— "తెలుగు పండితులు"—"సాహిత్యపు వరద వెల్లువ" అని సరియైన విశేషణములను సరిచేసి, సరి తూచి, సరిసూచితగిలించిరి ! సంతోషము !!

గత తే24-3-68దిన చిత్తూరు తపోవనమునందు జరిగిన జిల్లా కళాపరిషత్ పునర్నిర్మాణ సభలో 20-12-67 ఆంధ్రప్రభ లోని నా 'వాల్మీక్యాశ్రమవ్యాస' ప్రసక్తిరాగా శ్రీ సభా గారిని వెనకవేసికొని నిష్కారణముగ నామీదికి సకల సాహిత్య సజ్జితుడై అచ్చముగ నిరువారము వెల్లువవలెవచ్చుట యీనాటి సభికులెల్ల రెఱుంగుదురు ? వీరు తెలుగు పండితులు, నేను తెగులు పండితుడను. వర్ణవ్యత్యయమైనప్పుడు శబ్దార్థ సౌహార్దతలు మాత్రమెట్లొకమగును? భిన్నగణ సహితశేషుషి విశేషమిశ్రలక్షణము సింహశార్దూల సంయోగజనిత సంతా నమువలె పుట్టినను పొదలనేరదుగద ! ఇంకబ్రస్తుతాంశము నకువత్తును.

తనవారితనము తలంపునకు వచ్చుటచేతనేమో, శ్రీయు తులు దైవ శిఖామణి పిళ్ళైగారు, దొరస్వామిగారును విద్వాం సులని చెప్పుటనుద్వాసనముజేసిరి. కాకేమి ? వీరు గద్వాల ఆస్థానకవులుకాదుకద, సాహిత్యచరిత్రలోజెప్పి చూపెంను టకు, సమానప్రతిపత్తిని కల్పించుటకును !!

లోకనాథంగారికి పురిటినొప్పులుగాకయే కష్టసంపుటి వెలువడినది. అది సద్యోగర్భసంజనితమను కొందమా! మరెన్నియో నవలలు, సంపుటములు వెలువడవలసియున్నది. అనికూడా వాకొనిరి. వీరిసంగతి నెక్లెత్తిరంగిరో.....? సమష్టిమున వారే నివేదించుకొనియుందురు. లేక వీరే భోగట్టా సేకరించియుందురు. ఈ ప్రచురింపబడినవి 'సైనికసమాచార్' 'చిత్రగుప్త' లలో మాత్రము రెండుకథలని యిచ్చటజెప్పవలసియున్నది. మఱి యితరులవిషయమున నిట్టిసేకరణకు వీలుకిబ్రమేయములేకపోయెను. ఒకవేళ నాబోంటివారు తమసాహిత్య కార్యకలాపములను గుఱించి చెప్పినను ఈ యెద్దురాసి వానితోనేమిలెమ్మని యీ చెవినిబెట్టి యాచెవిని విడిచిపెట్టియుందురు.

జాతిచేగాని, వృత్తిచేగాని, కులమునలక్ష్యమొనరించి, విసర్జించినవాడెన్ని ఘనకార్యము లాచరించినను-అపి హర్షింపదగినవి కాదనిగద, యార్షవాక్యము!—

"సంహతిశ్రేయసీపుంసాం
స్వకులైరల్ప కైరపి
తుషేణాపి పరిత్యక్తా
నప్రరోహంతితణ్డులాః"

'పొట్టెందుకులే' యని దానిందీసివేసి బియ్యపుగింజలను పొలమునందల్లిన నవియెట్లు మొలకెత్తజాలవో అట్లే యెవ్వాడేని తలకులమువాండ్రను తెక్కవహారని విడనాడినయెడల

వాఁడు తప్పక చెడిపోవును. అనఁగాఁ దనయంత ప్రతిభలేని రచయితలని యిటభావము.

"రహస్యంచ ప్రకాశస్య యద్వ్యాత్తం తస్యగ్నీమతః" అను రామాయణబాలకాండ 2వ సర్గలోని 334వ శ్లోకమున వాల్మీకికివలె- "రహస్యముగను. ప్రకాశముగను నీకుఁదెలియుక యుండు మిత్త్రిల యుదంతములన్నియు నీకు విశదమగుఁగాక ! నీవు రచింపఁబోవు గ్రామాయణమునందలి వ్రాతయంతయు గోతయైయుండునీవాక్కు- కొంచెమైనను పొసఁగియుండక పాప సంపాడకముగను, మనసునకు కంపుగను శోకబద్ధమైనదిగ నుండఁ చిత్తారుణిల్లా సాహిత్యచరిత్ర జీవసమాధినినిర్మింపు" మనియే పాపిష్ఠి బహ్మ యీ యభినవ నాకు జాతునింగూర్చి వాకొనెనో తెలియరాదయ్యెను ! అమంగళము ప్రతిహాతమగు గాక !

సమయముదనుక నించుకశాస్త్ర విషయములను జర్చించి యవ్వలికిఁబోవుదము.

అష్టషడ్వర్గములలో నంతిమమగు మాత్సర్యము మానసిక వ్యాధులన్నింటియందును నసాధ్యమై, వైజ్ఞానకే విచికిత్సఁ గలిగించి చికిత్సకులొంగక దుర్నివార్యమైయుండును. తనకుఁ గల్గిన కీర్తి, సుఖములు, లాభములు, ఇతరులకుఁగలుగరాదను చిత్తవృత్తి, పరోత్కర్షాసహిష్ణుత, ఔన్నత్యగుణద్వేషమునను నివి మత్సరోగలక్షణములు. మాత్సర్యము (Jealousy), ఈర్ష్య (Envy) అసూయ (Intolerance) యీమూఁడును నిచ్చమించుక నొకేజాతికి సంబంధించినవి. మాత్సర్యగ్రస్తుఁ

డైన కవి లేనికన్న నధికమైన పాండిత్యమును, భావనాపటి మయు, కవితాశక్తియుంగలిగియుండుటచే లోకమితగులను గుర్తించి, కీర్తించి, సత్కారములు సలిపినపుడర్హుడయున్నను, సహింపలేక పలులు తనకన్న నధికులుగనెందుకుండవలయును? మహాజనసత్కారములును, మాన్యతయు, లోకోత్తరయశంబును దనకేదక్కవలయునని యుద్దేశించును. కనుకనే "బోద్ధారోమత్సరగ్రస్తాః" అని భర్తృహరి యోగీంద్రుడును, 'మాత్సర్య మత్సృజ్య' యని భవభూతి మహాకవి ప్రభృతు లెల్లరు మాజోలికిరాకుండని కాకవులనుబ్రార్థించియుండిరి. ఏవో నాలుగుగీతలువ్రాసి, దానికి బ్రహ్మాండమైన రెస్పాన్స్ రావాలని ఆశింపరాదని మన మధురాంతకముగారను చున్నారు. దొరస్వామిగారి రచనలపై సమీక్షలకుముందు సమిష్టిగవివరింతునని నేనన్న కారణమిదియగును. ఇంతకు రాజారాం లేదా చిఱుపొత్తము సాహిత్యచరిత్ర పరిపూర్ణము గాక పరిక్షీణమైనదనుట తాత్పర్యము.

వీరు చి. జి. సా. చరిత్ర వ్రాయునపుడు కోరబడి తామే స్వయముగ వివరములనందజేసియున్నను, శ్రీనివాస పురం సోదరులనుగూర్చి యవిచారనూలకముగ 41వ పుట, 2వ పేరాలో' వ్రాయుచు వీరిది "పుంగనూరు దగ్గర ఏదో పల్లె ..." యని ప్రాయోభావమున అంధానుకరణముజేసిరి.

ఇది చూడగ మనసునందొక విధముగనుండ దుష్పృతితో నవరససాహిత్యసేవయానబోయి— అనవరత సాహిత్య సేవయని, బ్రహ్మ ప్రత్యక్షమై 'వరములకుగు' మన నిర్దయత్వ

మడుగఁబోయి నిద్రనడిగిన రావణానుజుని యట్లనివార్యముగ ప్రవాసిరా యనిపించుచున్నది.* ఏవో నాలుగుగీతలు ప్రవాసి దానికి ప్రబహ్మాండమైన రెక్కాన్నురావాలని ఆశింపరాదని మన మధురాంతకంగారనుచున్నారు. 'జిల్లా కొకవిధంగా ఖ్యాతిఁదెచ్చినవారు' అనుటలో మరియొకవిధముగ ఖ్యాతిని తేలేపని ఏకదేశ వ్యంగ్యభానమిట ప్రస్ఫుటమగుచుండుట లేదా? అనఁగాఁ దనవలె తమిళమూలములుల స్వంతరచనలుగ గాక యివి కేవలము కర్ణాటకానువాదములే కదా! యని తన దుర్భాసితనమును దలంపక వాలాయము గేలిసేయుట గోచరించును. 'రాజుగారి పెద్దభార్య పతివ్రత అన్నట్లు' 'ఒక విధంగా' అను నీ సందిగ్ధవాక్యప్రయోగము నిట సేయనేల? బుద్ధిపూర్వకముగ గిల్లి, జగడమునకు రాకుమన్నట్లు ప్రేరేచి యూరకుండుమన నెవ్వరూరకుందురు?

ప్రత్యక్షరగుపవులుచేసిన భారత భాగవతాదులు సంస్కృతమున కనువాదములయ్యును, స్వతంత్ర గ్రంథములుగ కీర్తినార్జించుకొన్నవిగాహా? అనువాదము మిక్కిలి శ్రమైక సాధ్యమనియు, ననువక్త కుభయభాషలయందును మంచి ప్రవేశముండవలయుటయగాక, తాననూదితము సేయఁబూనిన మూలగ్రంథముయొక్క భాషను గ్రంథకర్త హృదయమును సరిగ నర్థముచేసికొనుటకుఁదగినంత పరిజ్ఞానమునుగూడ ముఖ్యావసరములని యభిజ్ఞులందురు. అనువాదకుఁడగుట నిది తనకుఁ దెలిసియుండకపోదని విశ్వసింతును.

---

*ముందు పేజీచూడుము.

శ్రీ రాజారాంగారి యూహాప్రకారమిది 'పతిలో నున్నట్లు బయ్యన్నగోకే' నన్నట్లు చేసిన కేవలానువాదములు కావన్నపుడు 'నాలితనము తేలపోయెనని నాలుకగచుకొని నవలలే కదాయన్నను యితివృత్తము విస్మృత చరిత్రాత్మక మగుటచే నియ్యదిస్వీయరచనకన్న కష్టముతోగూడియమేయ శ్రమతో నొక దశాబ్దము జేసినపనియగుటయుగాక అమూల్య ములయిన ప్రామాణికమగు పరిశోధకాంశములతోగూడి, మూలముపుట్టినదేశమునసే కళాశాల విద్యార్థుల గుఘనాచక ముగ నెన్నుకొనఁబడిన యీ పుస్తకములలోని పీఠికలు—చారిత్రక జిజ్ఞాసువులకుదర్పణములవలె—వాస్తవమైనయాకృతి నవగతముగావించి, సత్యమునకు వ్యత్యయమొదవని విధము తోడి కథాగ్రథనాచమత్కృతితో నొప్పియుండి పాఠకుని యూహాలోకమున విహరింపజేయుచున్నవని పలువురు పండిత ప్రకాండులచే ప్రశంసలనందియిండ, నిట్టియెడ 'ఒకవిధముగ' నని పేలవములాడుట భావ్యమా! కాకున్నను 'అసహాజ మేమియు కనిపించ (41-2) దనుట నంగీకరింతముగాక! 'జవి రాలు కన్నుఁగీటినప్పుడు బాలుని హృదయమున భావజభావ స్పందన మెట్లుకలుగును? అట్లగుట నిప్పట్టున రసంబుగాక నిరసనము పోషింపబడినది.

పూర్వోక్తవిధంబున నీసోదరపంచకమునొక్క భాషా సేవ నిటులఘూకరించి, తెలుఁగులమోఁద సంస్కృతములు సము సింపనివయ్యాను ఆంధ్రీకరించి యనిచెప్పుటకు చేతగాక, తెనిగీ కరించి" అని ప్రయోగించిరి. మొత్తమునమోఁద నీ చి. జి.

సా. చ. సౌధముపైని ఘూకారావముకన్నను ఘోరమైనగీఁక రింపుగ ప్రతిధ్వనించుచున్న యీ 'తెనిగీకరింపు' యింపుగలేక యే శబ్దసమాసమో, మిశ్రసమాసమో, యెఱుఁగరాదు.

"రచయితలు కొబోయి మరేదోవిధంగా పరిణమించిన వారు కొందరు, రామకృష్ణ (దిగువమాఘం) ఆద్యతనాంధ్ర సారస్వతాంబుధిలో గ్రుంకులిడి వివశుడైన* వాడు. స్వయం కృతమన్న నవలను రచించాడు ..... రచనకన్న ముద్రణ పైన్నే యెక్కువమొగ్గు చూపుతున్నట్లునాఁడు." (41-3) అని వ్రాసిరి. ఆద్యతనాంధ్రత యనఁగ, నేఁటికాలపు సారస్వత సముద్రమునమునిఁగి మరణకాలము సమీపించుటచేతఁ గలంత నొందిన బుద్ధిగలవాఁడని గదా యర్థము. ఇది కాఁబోలును వీరిభాషలో 'చచ్చి చేయంగలపిన్నపము' (6-1) తెనవలె రచ యితకాలేక ప్రచురణకర్త యయ్యెనను ధ్వని శ్రీనివాసపురం సోదరులయెడ ఒకవిధంగావలె 'నీ' మరొకవిధంగా 'పరిణమించుట'లోనున్నది. మునుపే నేను చెప్పినప్రకారము తన మిత్త్రులు, అభిమానులయెడఁగూడ వీరిలో మాత్సర్యము మానినట్లుకానరాదు. ఇంతకును సదానందప్రకరణావసరమున పరిత్రాణపరాయణమై యుండిన భావమింతలో పరిపరిత్రాణ పరాయణమైపోయినదేల ?

ఆవెంటనే ఓలేటి కృష్ణనుగుఱించి చెప్పినము– '..... ఇంటిలో క్రొత్తగా ప్రవేశించినవాఁడు ఆయింటినిండా కాంతి తేవడానికి ప్రయత్నించినట్టుగా కృష్ణదృష్టి సాహిత్య ప్రకాశ

---

*చూ. శబ్దరత్నాకరము.

కత్వముపైకి వెళ్ళింది. కష్టమొకరిదికాగా, లాభాలు మరొ కరిపాలౌతున్న దోపిడీపద్ధతులు పుస్తకాలమార్కెట్టులోగూడ విశ్వరూపంలో కానవస్తున్నాయి. ఇలాకాకుండా స్థానిక రచయితలకు యెంతోకొంత న్యాయమూన్నే చేకూర్చదలచిన వుత్సాహవంతుల సదుద్యమాలు సఫలంకావడం పరిస్థితులు అనుకూలించడంపైన ప్రజలు-ప్రముఖులు సహకరించడంపైన ఆధారపడివుంటుంది.” (41-42) అన్నివాసిరి.

ఉదహృతుడైన శ్రీ ఓలేటి కృష్ణ (నేండ్రగుంట) సెకండరీగ్రేడు ఉపాధ్యాయులు. పాకాలలో స్థాపించిన లేక రాజారాంగారి చి. జి. సా. చ. ను ప్రచురించిన ‘విశ్వ ప్రభ ప్రచురణ’ల కధిపతి. జిల్లాలోని రచయితల పుస్తకముల నచ్చొత్తించి యమ్మకొనుటయు, తన్మూలమున ధనమార్జించుటయు ననెడి కృష్ణగారి యాశయము లుభయములును మంచివే. ఇట్లాశించుటలో నేదోషమును గాన్పింపదు. కాని మన రాజారాంగారు యిక్కడగూడ గట్టులు వాయుట కుపక్రమించి చేతగాక విసర్జించి, ప్రకాశకత్వముపైపు వెళ్ళినాడనుట వ్యంగ్యముగాకున్న ద్విగుణీభూత వ్యంగ్యముగ నీచెప్పుటలో ధ్వనించుచున్నది.

“ప్రయోజనమనుద్దిశ్య నమందోపి ప్రవర్తతే” అన్నట్లు శ్రీ మధురాంతకం రాజారాంగారు చిత్తూరుజిల్లా సాహిత్య చరిత్ర యెందఱుకో లోభముగలిగించునని తెలియక, తమకు లాభముగలిగించునని వ్రాసిరి. అట్లగుట నీసంస్థ మంచిదని చెప్పుకోరాదు ఒకవేళతప్పక చెప్పవలసివచ్చినను,నది స్వార్థమే

కాక, పొగడ్తయింగూడనగును. తన్నుంగూర్చి గొప్పగాఁ జెప్పుట వీరికలవాటులేదు. తానుపోఁగా నింకనీసంస్థ సదానంద రచనలకొఱకు వెలసినదికాఁగా—'స్థానిక రచయితలకు యెంతో కొంత న్యాయాన్నే చేకూర్చదలచినదనుటలో నర్థములేదు. ఈమాట హేతువాదమున నిలుఁబడదు. రచయితలు అను బహువచన ప్రయోగమునకేటి నాస్కార మావగింజలో అర సగమైనను లేదు. అని నేనన్నచో" అదియేమి? ఆర్. పి. జి. కృష్ణమూర్తిగారిదొక కథాసంపుటి విశ్వప్రభ ప్రచురణల ద్వారమున వెలువడలేదా? యని చెప్పి చూపించవచ్చును. కాని యది స్థానికుల పుస్తకమనిపించుకొనదు. ఏలననఁగా ఈ కృష్ణమూర్తిగారలు నూఁ మండలములోనివారుగాక, నెల్లూరు జిల్లాకు చెందినవారు.

తన కథలు ప్రచురించుకొనుటకు బొగుగ నుపయుక్త మగుట స్థానిక రచయితల కెంతయో కొఱత న్యాయమును చేకూర్చుటయే లక్ష్యముగ నిట్టి సంస్థ వెలసినదనుటకంటెను దనకొఱకే తన రచనలు బృహత్సంపుటములుగ రూపొందిం చుకొనుటకే వెలయింపఁజేసికొనినట్లు చెప్పుకొనియుండినను, అందుకొంత నిజమున్నదని సంతసించియుండవచ్చును. తన కొఱకు— సదానందకొఱకును వెలసిన యీసంస్థ సదానందకు గూడగాకుండఁ దనకొక్కనికే దక్కనేని, యింకను బాగుండు ననని, వీరి యంతరాంతరములలో నుండెడిభావమును భావుకుడు స్పృశింపకపోడు.

42వపుట రెండవపేరా విశ్వనాథ అరుణాచలంగారి నుండి బచ్చల మునికన్నయ్య వఱకునున్న వివిధవ్యక్తుల పరిశోషణాములు. వివరముగ వ్రాయవలెనన్న యిష్టములేకనో ! కలగాపులగముగ నామమాత్రావశిష్టులను గావించిరి.

"సర్వశ్రీ సంతాన గోపాలకృష్ణ" (43-1) గారు సాహిత్యాభిమాని. సారస్వత సేవకుడు. ఆశుకవిత్వమునుగూడ జేయగలవాడు. రాజారాంగారు చి. జి. సా. చ. వ్రాయు చున్నట్లును, మదనపల్లె ప్రాంతంలోని రచయితల భోగట్టాను, సేకరింపుమని మొలకల చెఱువులోనుండగ, తమకుజెప్పి నట్లును, స్వకీయ సాహిత్యకార్యకలాపములగుఱించి తెలియజేసిన వివరములలోగూడ నెద్దియుగైకొనక సాహిత్యచరిత్రలో పొగతప్పించుకొనుటకై పేరునుమాత్రము వ్రాసిరనగ పినియుంటిని, ఇది విశ్వసింప వీలయ్యెడిని. చరిత్రరచనాచణశీలిత్వమిదియే కద !

"ఈ జిల్లాలో రచయిత్రు లెందుకులేరో తెలియదు." (43-2) అనుమాటను వీరేల వ్రాసిరో తెలియదు. సమాధాన పూర్వగ్రంథము రెండవప్రకరణమునందే కాననగును కనుక, చర్వితచర్వణమగునని మరలనిట వ్రాయనైతిని. పాఠకులు క్షమింతురుగాక ! రచయితలను, వారి గ్రంథములనే యెఱుగక కూటకరణముగ సాహిత్యచరిత్రవ్రాయుట, అక్షర స్వరూపమునైనఁదెలియని యాతడు శబ్దాదులను వివరించి యాధ్యాత్మిక గ్రంథమును వ్రాయఁబూనినట్లున్నది.

"మచ్చున కొక్కరైనాలేరని చెప్పుకోవలసిన దురవస్థ పట్టకుండా యిటీవల T. N. అనసూయమ్మా దేవిగారి పేరు వినిపించి

నది. ఈమధ్యనే వారిదొక పుస్తకం వెలువడిందట. పేరు 'తామ్రపర్ణి' (43-2) అనినుడివిగి. కాళిదాసుండు 'మేకసందేశము'ను ప్రవాసెనందురాయేమి?

ప్రబుకుబరువుతోడుగ— వల్లంపాటి వరముకొఱకు— సదానంద పూలతెప్పలోఁ గూర్చుండి—పులికంటి యలలపై డేలియాడుచు—దొరస్వామి తెరచాపను దించివేసి— ఇరువారం వరదవెంబడినిఁబడి- కాణిపాకము తెడ్డు సహాయమున, శ్రీనివాసపురం సుడిగుండములను దప్పించుకొని, చిత్తూరు జిల్లానుండి తిరునల్వేలిజిల్లాకు 'తామ్రపర్ణిని' దర్శించబయలు డేఱిన మా మధ్వార సాహస, సాహితీనావికుఁడక్లే బౌద్ధ సారస్వతమునఁ బడిపోక సింహళమునకు రాజేంద్రుఁడై యచిరకాలముననే తిరిగివచ్చుననుకొందము.

అంతదనుక మనము తంబళ్ళపల్లె కుటుంబములోని శ్రీమతి అనసూయాదేవిగారిని గలిసికొని వారి ప్రగాఢవామ మునఁగూర్చి యడిగితిమేని, ఆయమ యది 'తామ్రపర్ణి'యుఁ 'తామ్రలిప్తి' గూడఁగాదనియు, తానుప్రాసిన పుస్తకముపేరు 'శ్యామపర్ణి' యని జవాబు చెప్పగలదు. ఇంతకును యిది పాఠకుల యభిప్రాయముగద! కథలోనుపకథ, ఆఖ్యానము నందు పాఖ్యానము, నాటకము నందంతర్నాటకమ; దానిలో స్వాగతము. అందులోఁగలవరము, కలనరములోపల వరము వలె నీయభిప్రాయవేదికలో* నితరులయభిప్రాయముగ "పేరు తామ్రపర్ణి,బాగూలు కావ్యఖండికలు కొన్నింటికి అనువాదం.

---

*చూ: చి. శ. సా. చ. తొలిమాట

కవిహృదయాన్ని స్పష్టంగా, సునాయాసంగా, వచన గీతాల లోనికి తేగలిగారని పాఠకుల యభిప్రాయము.” (43–2) అని వ్రాసిరి. ‘రచయితలు వ్రాయగలిగినవారు, వ్రాయలేనివారు, జాతులు. ఉపజాతులు, వ్రాయగల్గి వ్రాయలేనివారు, వ్రాయలేక వ్రాద్దామని ఉబలాటపడేవారు (33–9) అని వర్గీకరింప జాలినవీరే యీ యభిప్రాయవేదికలోని పాఠకుల అభిప్రాయమేకోవకు చెందియుండినదియుఁ జెప్పిన శాగుండెడిది. కాని అట్లుచెప్పక ఆశాభంగము గావించిరి.

ఈ శ్యామపర్ణి గ్రంథముమీఁద శ్రీ వెల్లలూరి వేంకటాద్రిశర్మ సత్యనారాయణ (పల్నాటివేరు) గారొక చక్కని సమాలోచనము గావించినారనియు అయ్యది ఆంధ్రసాహిత్య విమర్శ గ్రంథములలో నుత్తమోత్తమమైన గ్రంథమనియు, విజ్ఞులనుచుండిరని ‘అగ్నిపరశు’* పీఠిక, పలమనేరు వాస్తవ్యులైన వెల్లలూరి రాఘవశర్మ ప్రభృతులీ కుటుంబములోని వారు, మహాపండితులు. ఈ వెల్లలూరు వంశమునుఁగుఱించిన పిద్వత్సాధకుల వివరములందజేయునట్లు అస్మన్మిత్రులు శ్రీ సత్యనారాయణగారు చెప్పియుండిరి. కాని సమయమునకవి లభ్యములు కాకపోయినవి.

‘సోమర్సెట్ మాఘమ్’ తెనిగీకరించి— సాహిత్యాంబుధిలో గ్రుంకి వివశుడైనాఁడు. తామ్రపర్ణి, విజయసారథి-

---

*ఈపద్యకావ్యమును మదనపల్లె కళాశాలలో నాంధ్రోపన్యాసకులైన శ్రీ మేడవరం వేంకటనారాయణశర్మ, శ్రీ మల్లెల గురవయ్యగారలు కలిసివ్రాసిరి.

మొ॥ వన్నియును, కథలు వ్రాసెడియంతవఱకేగాక, ఆడిన దాటయుఁ బాడినది పాటయునగునని ప్రమాదమునఁబడి, యిష్టపగ్గా ర్థిగఁ జేసినవేగాని, ముద్రారాక్షసములని చెప్పి తప్పించుకొనుటకు వీలుగాని రచనా రాక్షసములు. "..... సిద్ధయ్యనాయుడుగారు పత్రికకు సుస్థిరము చేకూర్చడంలో ... (40-3) అని వ్రాసిరి. 'నిర్నిమేషత్వము' (40-3) "తెనిగీకరింపు" (41-2) "పత్రికకు సుస్థిరంచేకూర్చడం"— ఈ దుష్ప్రయోగములన్నియు నేకష్టకారికల మూలమున సాధితములై యనిష్టములుగాక యన్నిష్టములయ్యెనో యెఱుఁగరాదు.

ఈ పేరాలోఁబత్రికలను, ఏతత్సంపాదకులను గుఱించి చియు నొసంగిన వివరముల ప్రామాణ్యములు. 'పి. జి. నాగరాజగారి' యనుటకంటెప్పు, అది'ఎ. జి. నాగరాజ' అనుటయెప్పు. "జే. వి. రమణారెడ్డి" గారి సంపాదకత్వమున విజయసారథి యనుపేర నేపత్రికయు మదనపల్లెనుండి వెలువడుటలేదు. ఇట్లు వ్రాయుటవలనఁ బాఠకులకపోహనుగల్గించి, ఆయా పత్రికలకుఁ దమరచనలను పంపుకొను రచయితలకుఁ బెడదారిఁజూపించుట యగుచున్నది. మదనపల్లెలో 'ప్రజాసారథి'కి పి. వి. రమణారెడ్డిగారు సంపాదకులని తెలియనివ్వాఁతలు వాతలుగ వీరిట్లు చేయనేల? తమ చి. జి. సా. చ. లో ఆఅవ్రకరణముఁ బూర్తిగఁబత్యేకించి, సభాగారి విషయములను వ్రాసినపుడా యనగారి 'దేవదత్తం' 'పాంచజన్యం' పత్రికలనుగుఱించి యీ కతలకారి యిచ్చటనేల ముచ్చటింపడో దురూహ్యము. పుంగనూరునుండి వెలువడుచుండిన 'నవీన' మదనపల్లెనుండి నెలు

వడెడి మఱియొకపత్రిక 'ప్రజాదర్శిని' వీనిపై సవతితల్లిప్రేమం జూపి, విస్మరింపఁదగునా? ఒకవేళ నేఁడవి వరుసగ వెలువడ కున్న పేదపత్రికలై నంతమాత్రమున పేర్కుచెప్పుటకుఁగూడ వీరికి మనస్కరింపరేలొకో!

రచయితల పరిచయ గ్రంథములయందుగూడ వీరి ద్రోహక్రియకు-కాదు దోహదక్రియకుఁబుష్పించెడి-పుష్పింప వలసిన సుమములే కొల్లలుగ వెల్లివిరిసి పుస్తకముపైఁగల యట్టమీఁదిబొమ్మలోని సాహిత్యనందనోద్యాన పరిసర సరి తీరసైకతమున సైతము విస్తృతమైన విరిసోనల నాకులపాటు గావించినట్లవగతమైనది. అడుగనేల?

అగుటవలననే సత్యవిషయప్రాథాన్యమైన చరిత్ర వ్రాయునపుడు స్నేహపురోభాగిత్వపరాయణుఁడై యర్హులైన వారి విషయములఁజెప్పక యొప్పరికించి వైయక్తికరాగ ద్వేషము లనుగతమై విధ్వంసనాత్మగాక విధ్వంసనాత్మకమై యుండ నీరచయిత యిప్పట్టున వ్యభిచరించెనని గట్టిగచెప్పక తప్పదయ్యెననుచు, గ్రంథవిస్తరభీతిచే నిత్యోధికములైన వివర ములనీయవలను గానుఁదెలియజేయుచుంటి ననుటకు పాఠకులు కినియకుందురుగాక?

10

కష్టములువ్రాయుట నేర్చుకొనవలసినవారిని మనసు నందుఁచుకొని "మహారచయితలకు నమస్కారములు. తోడి రచయితలకు అభినందనలు. మిగిలినవారికే యీ మనవి మాటలు," (44-1) అని వాకొనినాఁడు.

సాహిత్యచరిత్ర చదివెడివారిలో నీ మిగిలినవా రెవరు ? పాఠకులా ? ప్రజలా ? ఎవరునుగాదు. తన ఛాత్రవర్గములోఁ జేరి కథలువ్రాయనేర్చెడివారని హృదయాంతరాళమున రొద చేయుచున్నను, యీసవ్వడి చప్పున నితరులకుఁ దెలియనీయక- 'ఇతరులు' అని తక్కువతరగతి రచయితలనక, మనవివలె నింతనిపుణముగ నీయపసవ్య ప్రవ్యాహారములుసేయునేల !

"కథలువ్రాయటం ఎలా ? అన్నపేరుతో వెలువడిన వివిధ రచయితల వ్యాసాలను మీరు చూచేవుంటారు"(44-2) అనియనుచున్నాను. ఆ పుస్తకములోఁదనదికూడ నొకరచన లక్ష్యముగను దాహృతమైయుండుటవలన నందలోఁదమఘనత చవిచూచియుందురని వీరి యీమాటలకు తాత్పర్యమని చదువరులకు బోధపడకపోదు. సాధికస్వాతంత్ర్యలోభము సాత్మోత్కర్షము కాకమానదు.

"చచ్చినాగమ్మలారా ! కథలు వ్రాయడంఎలా ? అన్న పుస్తకంలో నేను ప్రముఖమైనవ్యాసమొకటి వ్రాసియుంటిని. నాఘనత నేమనుకొంటిరి ?" అని అచ్చులో పిచ్చి చమత్కారములుచేసి యాత్మస్తుతిగావించుకొనెడి యవసరమును, దూషణభూషణములకవకాశము లేనట్లుగను, కథాకథన పద్ధతిలో-కథలు వ్రాయడంఎలా ? అన్నపుస్తకం మీరుచూచేవుంటారు-అని తన గొప్పతనమును స్థూలముగ వ్యంజకము చేసిరి. అంతటను ఆ యీ పుస్తకము చూడఁబడియుండునని వీరికెంత ప్రగాఢమైన విశ్వాసమోకద ! కీర్తి స్మార్తులుండవచ్చునుగాని, ఎవ్వండేని స్వయముగ జయోదాహరణమును, దానే చూచారోపించుకొనరాదు. కథలు వ్రాయనభ్యసించెడి

అభ్యుదయ రచయితలవై పునుండి అగరుతుల్యముగ నాగురుతుల్యత నీమూర్తిగుర్తింపఁబడవలెను.

"తెలివొకరిసొమ్మా బెత్తగురమ్మా" అనక "చతుర కవిత్వ తత్వపటుసంపద ఒక్కరిసొమ్మగాదు." అని యనిరుద్ధ చరిత్రముపీఠికలోని తొమ్మిదవ పద్యమును, కవిత్వము, కథా కథనముల కభేదముగల్పించుధ్వనితోన నిరుద్ధముగనటంకించిరి. ఏదియెట్లయిననుఁ బ్రబంధమునుండి యీ ఘలుకు వీరి నోటివెంట వినుట ఉద్రేకముల సెగలు, ఊహాలవగలుఁ ఎగబోసిన యిసుక మేటలతోగూడిన మరుప్రదేశమునందలి మరీచికవంటి యీ చి. జి. సా. చరిత్రపథమువెంబడినిఁబయనించిన ప్రాణమున కొయాసిసైన హాయినిఁగూర్చి యస్మత్సాహిత్యపిపాస నించుక యపాస్తముగావించినది. కావునఁ గథాగ్రథన చాతుర్యమే చతురకవిత్వ పాటు సంపదయగునా? కథకుఁ గవిత్వమునకు, కవికి-రచయితకు, భేదమేలేదా? ఈయదనున నీయుదాహరణము సరిపోలునా? యని యేతత్ పారవశ్యమున నేను ప్రశ్నింప దలచికొనక విషయమును బండితులకు విడిచిపెట్టుదును.

వర్ధమాన రచయితలకొఱకు 45,46 పుటలలోఁజెప్పిన సలహాలన్నియు బాగుగనున్నవి. కాని "తయారైనది నిజంగా మంచిరచనే అయితే-యిప్పుడు గాకపోతేనేమి అది భావిలో ఎప్పుడో ఒకప్పుడు ప్రచురింపబడకపోదు." అన్న సందోగ శైథిల్య వాక్యములోని-ప్రచురింప-అను పదమును విడఁదివి యుచో వ్యతిరేకార్థసాధకమైన యీ మాటలు, కుహనా దోహదమును వ్యక్తముగావించి, అవ్యక్తమైనబోధను గలి గించుచున్నది.

శ్రీరామలింగారెడ్డిగారు సీమనుండి తిరిగివచ్చినటుకు తెనుగుసాహిత్య లక్షణములు తెలియవని, మూడవపుటలో బేరొక్కన్నవీరు, "..... ఎన్నుకున్న రచన, కథనములుచుకున్నతీరు, ఎత్తుగడలోని ప్రత్యేకత, పెంచిన పద్ధతి, పుగించిన విధానం, రచనద్వారా రచయిత చెప్పదలచు కొన్న అభిప్రాయం, దానిద్వారా లోకానికి వెల్లడింపబడిన సందేశం-యీ ప్రశ్నలన్నింటికీ లభించే సమత్తరాలే ఉత్తమ రచయితయొక్కలక్షణాలు"-అని నిర్వచిస్తున్నారు. ఈప్రశ్నల యండెన్నిటికి రాజారాంగారి యీ యపవాదశాస్త్రమునుండి సదుత్తములభించును? "గ్రంథచౌర్యము-బహుగ్రంథపాండిత్యముగను; అజ్ఞానము-వినయముగను; వేలసము-లలితముగను; దుర్వాదము-జయభేరిగను; అనౌచిత్యము-ప్రతిభగను, దుష్ప్రయోగములు-భాషాభివృద్ధిగను; బూతు-శృంగారముగను:" ఎన్నంబడుచున్నవని నేనన్నపుడిది "కలయో వైష్ణవ మాయయో, యితరసంకల్పార్థమో, సత్యమో" యని భావింపరాదు. ఇది వేద (ము వేంకటరాయశాస్త్రులుగారి) వాక్యమునుమా!

రచయిత యభిప్రాయము, అతడులోకమునకు నెల్లడి చేసిన సందేశము, సాధించిన కల్యాణము, అందఱికిను తెలియదు. "రచయితకు దేశములోఁగల కీర్తియు, అతఁడు ప్రవాసనకష్టములలోని ప్రతిభయువేరు. అతనియొక్క కామక్రోధములు అహంకారము, అల్పిష్ఠమైన మతియు వేఱు. కవిమనస్సు

సీచమైనదిగావచ్చును. సాటిమానవులతో నాతని వ్యవహారము సరమసీచముగనుండవచ్చును. కథయో కావ్యమో వ్రాయునప్పుడాతడు ప్రతిభాప్రేరేపితుడై వాల్మీకివలె నుదాత్తమైన విషయములు చెప్పవచ్చును. అది వట్టి యూహాప్రపంచము. ఆ యుదాత్తతగూడ తపశ్శక్తిచే పశంవదమైన శబ్దజాలముచే తనుద్దీప్తమగుచున్నది. ఎవఁడు కవి రచనలోనున్న యుదాత్త భావములనుఁజూచి యాతఁడట్టి ప్రకృతిగలవాడనుకొనునో వాడొక మహామూర్ఖుడు." అనుటను నేనెఱుఁగనని చెప్పుదు రేమో !

ఉత్తమ రచనను సంపాదించుట యనఁజేమి ? అనుకరించుటయా ! అట్లయినను, అనుకరణమునకు పరిశీలనము ముఖ్యము. సృష్టికి భావనాబలము ప్రధానము అనుకరణ పరిశీలనములు లేక సత్యమును, ప్రతిసృష్టి భావనాబలములేక, చిత్తవశీకరణ ప్రవణమగు సౌందర్యమునుఁ బుట్టవుగదా ! కవియొక్కయు, రచయితయొక్కయు వ్యాపారములైన యీ భావనాబలపరిశీలనములు పరస్పరాశ్రితములై జీవికాప్రధానములగునేని, పరిశీలనాత్మకమై విహితవ్యాపారప్రయోజనము కోఱకేచ్ఛడి ప్రతిఫలమునోసఁగెడి ఫలితకళయు, నే తత్ఫల ప్రేప్సుకర్మకాస్పదమై జీవితత్వ పరఫలానుభవ సౌందర్యానందానుభూతి కోఱకై భావనాబల ప్రాధాన్యమైన లలిత కళయు, రక్తివిరక్తులతోఁగూడి క్రమముగ భుక్తిముక్తుల వసులలోనుండును.

కాలక్రమమున కవితయందలి రుచి మాఱుచురాఁగా, దానికిఁదగినయట్లు విమర్శన పద్ధతులు దలయెత్తినవి. సహజ

కవిత తగ్గినకొలఁదిని సాహిత్య విమర్శనము ప్రబలి, యాలఁ కాలిక్రమంపెములు బయలువెడలినవి. కళ పుట్టినపిదపనేగదా శాస్త్రము జన్మించినది.

'ఇలాంటి ఉత్తమ రచనలు చదివినకొద్దీ సాహిత్య సృష్టిలోని వైవిధ్యం దానంతటదే బోధపడుతుంది. (46-8)" అని నుడివిరి. సాహిత్యకార్యకలాపములందుఁ జూపినశ్రద్ధ వైదగ్ధ్యమనుటకు 'కృతివస్తుషు చాతుర్యం వైదగ్ధ్యం తన్ని గద్యతే' యని సాహిత్యదర్పణాదుల ప్రమాణము. ఇటచేయు దగిన పదప్రయోగము 'వైవిధ్యమా' లేక 'వైదగ్ధ్యమా?' ఈ విషయము విద్వాన్ శ్రీ దొరస్వామిగారివంటివాము చెప్ప వలసియున్నది. ఇట్లనుటచే నిట మనుచరాంతకంవారి గొప్ప జెప్పితినని మనికిత మనసరములేను. వీరు రావూరు వైయా కరణులు సుమీ!

"పండితుల పరిశీలన యీ యిరువదవ శతాబ్ది తొలి పాదందాకా విస్తరించి ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఆగిపోతుంది .....పండితులజోలికి మనం వెళ్ళనక్కరలేదు..." (47) అనుమనాన్నారు. ఆహా! ఇదికదా, పరిత్యాగశీలత! అనఁగా క్రీస్తుశకము 1964దాకా విస్తరించి తర్వాత యెక్కడాగి పోయిందో, డాఁగియున్నదో వీరికి అంతుచిక్కలేదని, తెల్లమైనది. పండితులైనంతమాత్రమున వారు దేశకాలపరిస్థితుల కనుగుణ్యముగ మారరనియు నండెపోసి, బిళ్ళగోచీ కట్టుకొని సైకిలు పట్టి పెట్టుకోని పద్యములతోడనే—

కం॥ "ఏరా శిష్యా! పోడా
తేరా-ఇదె తెచ్చినాడ— తెమ్మొక కిళ్ళీ!
కారా కిళ్ళి సుమండీ!
కారన్న డేమాడు గలకు? కలదల్లదిగో!!"

అని భాషింతురనియు, వారందును వ్యావహారికము నటు కొనమనియు, నే సుప్రభాతమున సుష్టుగ భుజించి పగటిపూట నిద్రింపఁగా వైయ్యగ్యమయ్యెనోగదా! యనుకొందమన్నను వీని గ్రంథమునందలి యైదవ ప్రకరణములోని యవాంఛనీయ విషయములడ్డుతగిలి యననీయనయ్యెను.

పండితులనఁగా నెవ్వరు? 'ఓరియంటల్ కాలేజి' పట్టములఁబుచ్చుకొనినవారే యగుదురా? అగుచో బారాణి కేతిహాసప్రబంధ కవులెల్లరును పండితులెట్లయిరి? కూలంకషముగ విషయముల నెఱిఁగియుండుటయే పాండిత్యమనఁబడు ననికదా నిర్వచనము. ఒక్కొకఁడొక్కొక్క విషయమునఁ బాండిత్యము సంపాదించియుండవచ్చును. పాండిత్యము, భాషాపటిమ, భావశబలత మొ॥ లక్షణములమరని కవియు, లేక రచయితయు గొప్పగా రాణింపడు. నిజమైన కవిలోఁ బండితుఁడును, పండితునిలో కవియు నుఁడును. ఏకొందఁగో కేవలము పండితులుగనుండుట కనిపించును. కాని సూక్ష్మముగఁజూచినప్రతి కవి చమత్కారము, ఊహము, భావము, భావనములనఁదగి ప్రతిభాంతర్భూతమైయుండు సహజపాండిత్యముతోడను పండితుఁడు శిక్షణ, ప్రయత్నలబ్ధ సంస్కారము వీనివలననలవడిన విజ్ఞానముతోడను, రచయిత విశేష

ప్రగంసనమువలనఁగలిగిన విషయజ్ఞానముతోడను, విమర్శకుఁడు, వ్యక్తిత్వముయొక్క ప్రధానమూలమున పుష్కలమైన దర్శనముతోడ నీ మువ్వురిలో నియంత స్వభావములను సంచితాభ్యస్త సంస్కృతిచే పుణికి పుచ్చుకొనిన దన యుపజ్ఞచే ఊహకు వికృతియైన ఆలోచనమునుండి శబ్దము లావిర్భవింప జేయుచు నవ్వానిని చమత్కారముగ ద్యోతకము సేయుచు త్వోఱుగఁ గన్పట్టునురు, కాని, కార్యకారణరంగములు-భిన్నములైనంత మాత్రమున, వీరి కృసియందును, వైదగ్ధ్యమునందును, కొంచెము పోలికయుండరాదని చెప్పరాదు. ప్రబంధవలె భావనాప్రపంచమునకుఁ సృష్టికర్తయగు కవిసృష్టయగుచో, నేతత్ప్రపంచమును పరిశీలించి, గుణదోషములను చర్చించి, నిర్ణయించు విమర్శకుఁడు ద్రష్టయగును. ప్రశ్నేయుఁ ప్రమేయములు వీరి ధ్యేయములు.

పత్రికా రచయితలు న్యావహారికభాషలో వ్రాయు పెద్దలెందరో కవులు పండితులుకలరు, "పండితులజోలికి మనము వెళ్ళనక్కఅలేదు" అని వీరనిరి. నిజమే, పండితులజోలికి పోయినను, అందులోనుండి వీరికి వచ్చిన దేమియునులేదు. అంతేకాదు వారితో నెగ్గుటయు కష్టము.....

".....రచయితలు మాత్రం కుటుంబరావుగారు తెరిచిన కిటికీలగుండా ప్రపంచాన్ని తిలకించినతర్వాత యింకా వందలకొద్దీ, కాకపోతే డజన్లకొద్దీ, కిటికీలను తెరచుకోవలసిన అవసరంవుంది." (47-వ) అనిరి. కవియు రచయితయు నొక్కటేయనిచెప్పెడి వీరికి "ననయుగకవితా ప్రభాతము

యొక్క ప్రథమగోచిస్సులు రాయప్రోలు సుబ్బారావుగారి కుటీరగవాక్షములో మున్నట్టుప్రవేశించి ఆయనను ప్రబోధించిన"వని తెలిసికొను నవసరమింతయు లేకపోయినది.

"మనం బౌనన్నా కాదన్నా నిజంనిజమే. తెలుగులో గద్యవాఙ్మయమే అర్వాచీన; పోగా వ్యావహారిక భాష వాడుకలోనికి వచ్చినతర్వాతగానీ, కథ, నవల, వ్యాసం, మొ॥ శాఖలు వికసించనేలేదు. ఈకథకు, యీనవలకు, యీ వ్యాసానికి మూలభూతమైన రచనలు తెలుగులోలేవు. ఆంగ్లం లోనేవున్నాయి ....." (47-6) అనియనిరి. పూర్వము భారతదేశమున సంస్కృతివాఙ్మయమున అనేక విధములైన గద్యములుండెడివి. కనుకనే 'కలికాలసర్వజ్ఞ' బిరుదాంకితుడైన ఆచార్యహేమచంద్రుడు, తన 'కావ్యానుశాసనము' న 'ప్రహేళిక ప్రపల్హా' కాది గద్యములున్నట్లు వ్రాసెనని కొందఱును, పద్యము తర్వాతనే గద్యమని కొందఱు పెద్దలును, అనినను, ఆంధ్రమున నాదికావ్యమైన భారతము చంపువగుట నందులోనియంగమైన గద్యము మొదటినుండియు మనకున్నదని ఘంటాపథముగఁజెప్పనచ్చును. గద్యమునకు నన్నయయే యాద్యుఁడని చెప్పుచున్న 'కవిత్వవేది' శ్రీ కేతవరపువేంకట నారాయణరావుగారిమాటలను, క్రీ. శ. 13వ శతాబ్దము వాఁడైన కృష్ణమాచార్యుని 'సింహగిరివచనము,' 'నరహరి వచనము'ను తొలి వచన గ్రంథములను, రాయవాచకమును, వచన జైమినీ భారతాదులనుఁగూడ త్రోసి రాజని 'తెలుగులో గద్య వాఙ్మయమేయర్వాచీన' మనుచున్న వీరిమాటనుఁ గూర్చి చెప్పవలసినచ్చినచో 'మానవునకు భావప్రకటనము

గావలసిన యుక్త-ఱిగల్గినప్పటిసుండియు నుద్దేశములు వెలి
బుచ్చుటకుఁ దగినంత భాష ప్రపంచమునసింకను, నుత్ప
న్నముగాని ప్రథమదశయందుఁగూడఁ జేసైగలు, కనుసైగలు,
మొ॥ చేష్టలతో వ్యవహారములు సాగుచున్నవి." భావ ప్రకట
నమునకుఁగావించు ప్రయత్నమునసంత స్ఫురణకు బహిరా
కృతిగ, ప్రత్యయములు, విభక్తులు, లింగములు, మొ॥ వాని
చేతఁబరిపుష్టమై భాషయభివృద్ధిఁజెందిన పిదపనేగాఁకలిపిలేని
యనాగరకదశయందును,ముందుముందుగ భావము కవిత్వము
గేయము,- వీని రూపమునఁ బ్రచారములోనుండెను. 'భాష
లెన్నియైనను, భావమొక్కటియ !'

సంస్కృత వాఙ్మయమునకుఁ బ్రతిబింబములై సంప్రదా
యైక బద్ధములుగనుండిన మనదేశీయభాషలు హూణాదిపర
భాషలసంసర్గమువలనఁదర తమభేదమేర్పఱుపరాని యవ్యవస్థా
వస్థను వీడుటమూలమున సంచలనము చెలరేఁగి యాంధ్ర భా
షము పొడసూపి, సంఘమున స్వాతంత్ర్యేచ్ఛ జనించినది.
వాఙ్మయము సాంఘికజీవనముయొక్క ప్రతిబింబమగుట నీ
మార్పులన్నియుఁ దానియందును, ప్రకటితములయ్యెను.
తత్ఫలితముగ నాంధ్రకవులసారస్వతమునందలి రచనా విధాన
ములను, సంప్రదాయములను, శ్రీకందుకూరి వీరేశలింగం
పంతులుగారు, తెలుఁగునవెలయించఁగా, లేవననేల ?

కాకతీయ యుగము (1201-1330, నకుఁ బూర్వము
వాఙ్మయమునఁజేరదగిన కవితయంతగలేని ఆంధ్రము ప్రపంచ
భాషలయందలి చేతనత్వపదార్థమునంతయుఁ బోలి ఉంచుకొని తన

శరీరమునకుఁగావలసిన రసరక్తమాంసములుగ మార్చుకొను టచే, అపరిమితముగ వృద్ధినందినది. ఊర్జితమైన యీభాష త్తోడి సంబంధమొకవేళఁదీన నపూర్వ సృష్టిప్రేరకమై యాంధ్రశారదకు, నూత్నాంబరాభరణములఁ గైసేసి, యిచ్చించినందువలనఁదప్పేము? సంఘమును సారస్వతమును, సంతతము కాలబాధ్యపరివర్తన శీలములుగదా!

ఆంధ్ర వజ్ఞ్మయమూలమున పాశ్చాత్య భావబలమునఁ గాని 'శాఖలు వికసించనేలే' దని చెప్పుట, యెంత సాహసము! శాఖలు వికసించుటయేమి, నాముగము, సాహిత్యప్రకీయలఁగూర్చి చెప్పెడియదనున 'శాఖలు విస్తరించు'నని చెప్పఁదగును గాని!

"ఏవృత్తికైనా అందుకు సంబంధించిన పరిజ్ఞానం అవసరం. సజావైన పద్ధతిలో డాక్టర్ వృత్తిలోకి ఎగదలచుకుంటే ఏడెనిమిదేళ్ళయినా అందుకోసం విద్యార్జన చేయవలసివుంది. రచనావ్యాసంగానికి పెట్టుబడిలేని వ్యాపారమన్న అపఖ్యాతి తెచ్చిపెట్టరాదు." (47-48) అని కృతనిశ్చయులై అంటున్నారు.

ఆహా! మాటయన్నమాటయూ! ముత్యాలమూట; మాణిక్యములపేట, మాధుర్యరసప్రవాహపుఁదేట, కాని, అనాస్వాదయోగ్యమని యీచరిత్రయే చెప్పుచున్నది. సాహిత్య చరిత్ర ప్రాయుఁడు ఆయాదేశ, భాషావిషయములు పూర్తిగ దెలిసియుండవలెను. అట్లుకాక విషయముల నాకళింపుఁజేసి

కొనక లోకకల్యాణదాయకమైన చరిత్రను క్రమరహితముగ, భావితరములవారికి ప్రామాణ్యముగనుండకుండునట్లు వ్రాసి మండల ప్రతిష్ఠతా ప్రతిపాదనము బెండువడ పండితుల చరిత్రమును ప్రఖ్యాతమైనదానినైనఁగైకొనక చరిత్ర రచనావ్యాసనమున సదాచరణ శూన్యమైన తనగ్రంథమును మిత్త్రిలకథవలెఁ జేసి చిత్తూరుజిల్లా ఖ్యాతిని తగ్గింపనేల? అని వైద్యుఁడనైన నేనడిగినచోఁ నవైద్యుఁడైన మన రాజారాంగారిది వైద్యము గాదని యొక్కమాటచెప్పి యూరకుండిరేని, 'కవిగానివాని వ్రాఁతయు' అనిచెప్పిన బద్దెన బుద్ధిమాటలే శరణ్యములు!

“కలంతో లోకకల్యాణమూ సాధింపవచ్చు. ఇందుకు విరుద్ధమైనదీ సాధింపవచ్చు.” (48-4) అని నుడివిరి. జిజ్ఞాసకన్నను, జఘూంస యెక్కువగనున్నను– యీమాట బాగుగానేయున్నది. ఏలననఁగా, సాధ్య సాధనలు రెంటిలో సాధనమునుమాత్రమేగద, యీశ్వరుఁడు మానవుని యధీనమున నుంచి, సాధ్యమునుఁ దనస్వాధీనమున నుంచుకొనెను.

విశ్వశ్రేయమును గాంక్షించునదిగ సాహిత్యముండవలయుననుట మంచిదేకద! కొందఱు ప్రబుద్ధులు కళ కళకొఱకే; లోకకల్యాణముకొఱకు గాదందురు. అది విద్వత్సమ్మతముగాదు. శ్రీ మధురాంతకముఁగారితో నీ విషయమున నేకీభవింపవలసియున్నది. కాని, ప్రతి ఏకత్వములోను, రెండు భిన్నత్వములున్నవిగదా!” ఋషి కానివాడు కావ్యం వ్రాయ

లేడని, ప్రాయగూడదని అంతరార్థం" అనికూడ వెనువెంటనే యనుచున్నారుగనుక, అట్టివాడు కథలనుగూడ ప్రాయలేడా? కథలు కావ్యములా? ఏతద్రచయితలందఱు బుుషితుల్యులుగ నుండవలెనా? ఇప్పుడంతట నట్టివారే కథారచనలు చేయుచున్నారా? అంతయేల? తమ యీ సాహిత్య చరిత్ర— కథలు, గేయములు ప్రాసెడివారి గాథలగాడెగానుండ నీప్రస్తకి యిటుతేనేల? యని యడుగుట యనివార్యమయ్యెను. కావ్యమునకును, కథకునుగల ప్రకియాభేదమునుగూడ వీరికేడెలిసినట్లులేదు. కావ్యభేదములు:- 'పద్యగద్యోభయములన మూడు విధములై యుండును. వీనియందు వస్తువునుబట్టి ప్రఖ్యాతము, ఉత్పాద్యము, మిశ్రమమనియు, అర్థమునుబట్టి ధ్వనికావ్యము, గుణీభూతవ్యంగ్య కావ్యము. చిత్ర కావ్యమునన నిరుదెఱుఁగులఁజెప్పఁబడును. వీనిలో నుత్తమోత్తమము, ఉత్తమము, మధ్యమము, అధమమునన, నాల్గు వర్గములుగ నాలంకారికులు జెప్పిరి. క్షేమేంద్ర, జగన్నాథ, భోజ, వామనాదుల మతమున వీనియందించుక భేదము గన్పట్టెడిని." ఇక కథావిషయమున నయ్యది "అఖ్యాయిక, కథ, ఖండకథ. పరికథ, పర్యాయబంధము, సకలకథ, ఉపకథ, సవల, కథానిక, వ్యాసము, విమర్శనము, జీవితచరిత్ర, తత్సమకథ-ఇవన్నియుఁ ప్రస్తుతము వాడుకలోనున్న విధము' లని విజ్ఞులనిరి.

'లోకోత్తర వర్ణనానిపుణుఁడైన కవి కవనీయుఁడు కావ్యమ'నఁదగునని మమ్మటుఁడు జెప్పియుండెను. ఇట్టి పైపు

ణ్యము ప్రతిభైక సాధ్యము. ప్రతిభ దేవతానుగ్రహ సంపాదన్యము. దైవతానుగ్రహము తపస్సంపాద్యము, తపస్సు ఋషి వ్యాపారము. "నానృషిఃకృతే కావ్యమ్" అన్న యభియుక్తోక్తి యిందువలననే రూఢమై కవికానివాడు కావ్య మును నిర్మింపఁజాలఁడనుమాట పుట్టినది. "అనఘు లాశ్యులు నగు మహామునులు పలుక; పలుకవెంటను నర్థమ్ము పర్వ లెత్తు" నుగదా! ప్రాంతదర్శియైన కవిపై సంఘముయొక్క మహత్తరభారమున్నది. కవి కాకపోవుటలో నధర్మమేము యునులేదు. అందువలన శిక్షయు, మృతియుఁ గలుగనేరదు. కాని కుకవిత్వమునకు మాత్రము- సాక్షాన్మరణమే శరణ్య మగును. "అనఁగా, నర్ధరాత్రమునన్నాలోచించి యాపైదినము వ్రాయఁబడి దేపటి పత్రికలో ప్రచురితమై మఱునాఁడు చదువఁబడి, యటుపై పురపాలకసంఘంవారి మురికితొట్లలోఁ బడి, సకల కల్మషశకటమునందెక్కి, వీధుల వెంట నూరేగింపఁబడి: విజనప్రదేశమునకుఁ గొంపోబడి, జానుదఘ్నమైన గోతులలో ఖననసంస్కారము చేయఁబడిన మాత్ర యవరకావ్యఁపు భాగ్యమేమని చెప్పవచ్చు" ననుట. కావున గుకవిత్వము పెప్పుటకంటెను బొత్తిగఁ గవిత్వము లేకుండుటయే లెస్స యనియెడి వీరి యాదర్శభావము. మాదృశులకు మెచ్చుఁ గొలుపుచున్నది.

వాఙ్మయముయొక్క ప్రయోజనము ముఖ్యముగ మానవజీవిత ప్రతిపాదనమగునుగాని ఆతని నైతికమార్గ నిరూపణము మాత్రమేగాదు. ప్రతిభానంతుఁడైనవాని తాపత్రయము

సంతాపితుఁడగు మానవుని తత్త్వమవగాహనము చేసికొని యాతని జీవితముఁ బాగుగఁబరిశీలించి' ఆయా ప్రజల యవస్థలను, ఆయాస్థితులలోనున్నవారి భావములను, ఒక్కొక్క విషయమున సామాన్య జనమునకు అనుభవసిద్ధములయ్యును బయటికి నెలువడ సమర్థములుగాని మనోవృత్తులను బాగుగ కనిపట్టి చక్కనిసందర్భములఁగల్పించి, అప్పటి సంఘస్థితి నశ్వరముఁగాక శాశ్వతముగనుంచునట్లుదీసి, సారస్వతపథము నందు ప్రయోగమించుచు, హారతికర్పూరమువలె కాలమునఁ గలిసి హరించుకొనిపోక, ఆరని యారాతికమువలె నుండెడి కృతిని రచియించి, ఇపపంచమునకు ప్రసాదించును.

కాలచక్రపరిభ్రమణవేగ మెక్కుడగుకొలఁది వాఙ్మయ సారస్వతములు భిన్నస్త్రోతో ముఖములఁ బరివర్తమై సర్వదా పరిణతిఁబొందస్వరూపము మారుచుండును. ఒకకాలమునఁగల ప్రజాకోటి భాషాభిరుచుల జాడ వేరుగానుండినను. సాహిత్య మనఁదగు సంస్కృతభాషార్ణవమునఁగల మేలిముత్తెములగు ఉద్గ్రంథములలోని సారాంశమే తరువాతగల అన్ని సారస్వత ములకాధారభూతమగును. ఈ యుద్గ్రంథముల గాథ కడు విచిత్రమైనది విలక్షణమై, సరళమై, విభిన్నమైన పోకడలతో నొకనిశ్చలిని మఱియొకఁ డామూలాగ్రముగ గైకొనక ఛాయనుగ్రహించి నూతనశోభావిలాసములైన యాభరణము లతో నాంధ్రశారద నలంకరించి పూజించిరనుట విజ్ఞులెవ్వ రును కాదనజాలరు.

"సత్యసంధుడుమాత్రమే సత్యాన్ని చెప్పగలడు. అవి నీతిపరుడికి నీతినిగురించి మాట్లాడే హక్కు-లేదు. నైతికంగా మానసికంగా తన స్థాయిని పెంచుకొన్న రచయితమాత్రమే లోకానికి సందేశం యివ్వగలడు." (48-6) అని యను చున్నారు. కథకుడు కవిత్వమును గురించి మాట్లాడెడిహక్కు-వున్నదనుకొని తెలుగుమీఱి వ్రాసిన యీ చి. జి. సా. చ. లోజీలక్షిలోని కష్టువలె నెంత సంధత్వము వెలసినదో, ఎంత నీతిప్రకాశమానమైనదో మానసికస్థాయినిఁ దా రెంత పెంచు కొని నైతిక దృక్పథముతో సాహిత్యచరిత్రల పురోభివృద్ధిని గావించిరో రచయితలనుగూర్చి యెంత నిష్పాక్షికముగ వ్రాసిరో ఏమి సందేశము నొసఁగిరో మూలమునుజోడించి, చదువరులను గమనింపఁ బార్థింతును.

11

సహృదయులురసతత్పరులు. వారిదృష్టిలో(కావ్యాత్మ) కావ్యనిర్మాణహేతువు, కావ్యఫలము రెండును భిన్నముగాక యేకమైన యానందమే! అదియే రసశబ్దవాచ్యము. అట్లగుట కవి రససిద్ధుఁడైనప్పుడే సహృదయుఁడయోమయమగు దన మనమ్మ కావ్యపురుషుసోకి బంగారముగాఁగాఁ నాతనికి తన హృదయకమలమును భద్రపీఠముగ సమర్పించి భజించును. కాని నాఁడు భంజించుననని శాస్త్ర విషయము.

"..... చరిత్రలోగూడ చెప్పవలసిన విషయాన్ని చెప్పవలసినంతగా చెప్పకపోనడం, చెప్పనవసరంలేని విష

యాన్ని సాగదీసిచెప్పడంలాంటి దోషాలకు తావుండకపోదు. చెప్పవలసినవిషయాన్ని గుఱించి చెప్పకనేపోవడం-క్షంతవ్యం కానిదోషం. కానీ సహృదయులు, రాజహంసలవంటివారు. తప్పొప్పుల మిశ్రమంలో వారు ఒప్పుల్నిమాత్రమే గ్రహించ గలరన్న విశ్వాసం నాకుంది." (49-1) అని వ్రాసిరి. అనఁగా చెప్పవలసిన విషయములను దాను చెప్పలేదనియు, ననవసర మైన వృత్తాంతముల నతిగావల్లించితిననియు నంగీకరించుచుండి రనుట, కథారచనలోఁ జేయితిరిగిన రచయితగా నొప్పు కొన నీక విరసభాసమన్వితుఁడయ్యెను, ఈ సాహిత్యచరిత్ర రచన యందుఁ జేయివిరిఁగినవానివలెఁ దాఁ జేసిన యీ నైరూహిక కర్మను దానే యెఱిఁగినట్లున్నది. మేలు మేలు !!

ఇతిహాసపు చీఁకటి కోణములో నట్టడుగుననున్న కథ లన్నియుఁబట్టుకొని వెలుఁగులోనికీడ్చి యజ్ఞాత రచయితల వాస్తవ గాథలను వ్రాయవలసినవీరు-పూర్వ సాహిత్యమును దుయ్యఁబట్టుట మనీషుల దక్కువగఁ జెప్పకచెప్పుట, క్రొత్త యంతయు మంచిదనుట, యను వీనితోఁగూడి, యపకర్షకా స్పదమయ్యెను. శ్రీశ్రీగారన్నట్లు మారునదియు మార్పించు నదియు, నవకవనమునకుఁగావలసినదే! పరిపూర్ణపు బ్రతుకు నిచ్చునదియు, పెనునిద్దురను వదిలించునదియుఁగూడ నవకవన మైనప్పుడు ఆ పరిపూర్ణమైన బ్రతుకునివ్వక పరస్పర స్పర్ధలకుఁ గారణమై మిత్రరచయితల ప్రచారమునకుఁ దావలమైవారిఁ గూర్చిమాత్రము-నిదాఘంలో చలిచెలమ-బండలమధ్య పైకె దిగిన రానిమొక్క,-రామరాజభూషణుఁడు,-పోతుగడ్డనుంచీ

వచ్చినవాడు—ఏటివాలులో పూలతెప్ప, కమ్మతెమ్మర వంటి నెమ్మనం-పాదరసంలాంటి బుద్ధి తీక్షత-జీవితాన్ని పూమపూపే సాహసికుడు-సాహిత్యపు వరదవెల్లువ—సార స్నాతాంబుధిలో గుంకులిడిన,-యిట్టి విశేషణములతో సాగ దీసి, వ్రాసి, వ్రాయవలసినవానిని వదలివేసి, 'సహృదయులు రాజహంసలవంటివారు; మన్నింతుర'ని చెప్పటలోఁగావరము గాకపోయినను, తీవరమున్నదని పునరుద్ఘాటింప ప్రమేయమును గల్గించిరి. తన వ్రాఁతల నొకవేళ మన్నింపనివారుండిరేని, యట్టివాఁడు సహృదయులుకాదని శిష్టవిజయ గ్రంథకర్త, పీఠికలో వ్రాసికొన్నట్లు ప్రాయుట సాజముగలేదు. ఇంతకు నా రాజహంసయే వీరిగుంపులో దారితప్పి చేరినపుడు, "కాపు కావుమని యఱచెడి కాకుల గుంపులో నొక్కకొక్కొ, "కొక్కొ-రో కో' యని కోడివలెఁగూసిన, అన్నియుఁజేరి పుక్కలంతో బూడువఁబోయినట్లు"-"ఎవ్వఁడవీవు కాళ్ళ మొగ మెఱ్ఱన.....?" అని ప్రశ్నింపరుగద!

"ఒకజాతియొక్క సంస్కారం. నైతికబలం, ఘీగరిమ, సదసద్వివేకంలాంటి-ఉత్తమ గుణాలకన్నింటికీ నిలువుటద్దం పట్టిచూపగల్గినది, ఆ సమాజంలో వర్ధిల్లిన సాహిత్యమే! ఏజాతిసాహిత్యమే ఆజాతి కీర్తికాక." (49-4) అని చెప్పు చున్నాను. మంచిది. ఇది స్వానుభవముతో హృదయములో నుండియేవచ్చియున్నచో ఆచరణపూర్వముగ నాజాతినిగూర్చి వ్రాసిన సాహిత్యచరిత్ర వైఖరి మరిన్ని మహోన్నత లక్ష్య ములనంది చూచునట్లుండవలసినది. కాని, స్వాధీనతా పరవ

శత్వమునఁబరికిన ఆ యీ సాహిత్యచరిత్రయను-నిలువుటద్దము నందయ్యది హ్రస్వమై దైన్యముగ పెద్దలనుతనూకరించి, చిన్నలను బహూకరించి, వ్యతిరిక్తరూపమునఁ బ్రబదర్శితముకానేల? ఇది మాయ అద్దమా!

"కవులకన్నతుహీన కర్పూరనిభకీర్తి
తెచ్చిరెవరు నీకు తెలుఁగు తల్లి
... ...
... ..." అని యుదాహరించిన యీ చరిత్ర భరత వాక్యమునందుఁగూడఁ గవుల కన్నను, కథా రచయితలే గొప్పయను భావమును ధ్వనింపఁ జేయుచు, నీపద్యమునేరుకొనిరి. కాని, యే సందర్భముననిది యెవరి యుద్యానవనమునఁబూసిన పూవో తెలుపరైరి యను కొననేల? ఇది నండూరివారి 'తారాతోరణము' లోనిదగును. అయినను, యిది శ్రీ కట్టమంచివారి యుదాహరణమును మొట్ట మొదట వీరు చూపించినట్టి సందర్భమున మాత్రముగాదు.

"భావోత్కర్షను ప్రకటించుటయంతయుఁ గవిత్వమగునా? ఇది యదార్థమగునేని కోపోద్రిక్తుఁడై తిట్టిడివాని తొట్టివాగుడులును, వీధింబడి విలపించెడి వెఱ్ఱివాని ప్రలాపములును, రాజకీయవిషయమున నుపన్యసించు నాయకుని వాక్యములును, యీ మొత్తంకూడఁ గవిత్వరచనముక్రిందఁ బరిగణింపబడవలసివచ్చును." కనుక కేవలము భావప్రకటనము కవిత్వముగాని; రచనగాని కానేరదు. సాహిత్యజ్ఞానముగల సాహృదయుని మనంబునుండి బహిర్గతమైనదియే కవిత్వమనఁబడును, దానఁ

గవి హృదయమునుసది యేమాత్రమును గొంచితపడ దాదు. బహుసహస్ర విషయ పరిజ్ఞాన సూక్ష్మాతిసూక్ష్మవిశేష గర్భ విశ్లేషణ పటిష్టమైన ఆత్మజ్యోతినుండి, బహిర్గతమగు కవిత్వ మట్టియము. ఆత్మతేజోవిహీనమని నిస్సంగులైన మునులు నొక్కివక్కాణించిరి. అందుచే నాత్మసాన్నిధ్యమునఁ బ్రపంచ స్థితిగలదని యెఱుఁగవచ్చును, తేజమువలన మానసము ప్రతి బింబితమై, విజ్ఞానమునకు నెలవొసంగును. శక్తిమంతమైన యేతాదృశ వ్యక్తిత్వముఁగలయట్టి మహామనీషికిఁ బ్రకృతి పరీక్షాదక్షతయలవడును. ప్రకృతిని దర్శించి, పరీక్షించు హృదయతత్త్వమే సహృదయత్వము. "కళాకారుఁడు కాని మానవుఁడు మానవుఁడే కాని, కళనుచూసి సంతసింపనివాఁడు మాత్రము మానవుఁడు" కాదని యభియుక్తోక్తి. ప్రకృతి లోని కష్టసుఖముల నాకళింపుచేసికొనినవాఁడు సామాన్య మానవహృదయభావములకు భిన్నమై యతీతమగు తత్త్వస్థితిని బొందును. అట్టి మహనీయునకు భావావేశో విధేయమై యుండ, భావమువెంట పలుకులు పరుగువెట్ట కల్లబొల్లికతలఁ గాక విశ్వశేయసమైన కావ్యమునఁ సంధానించి సార్థక జన్మఁడగును.

ఉపసంహారము

ఒక గ్రంథమును విమర్శించుట కుపక్రమించునపుడా గ్రంథమేజాతికిఁజెందినదో నిర్ణయించుట ముఖ్యము. ఒకొక్క జాతి కొకొక్క వైలక్షణ్యముండును. అది యాజాతి గ్రంథ

సముదాయముయొక్క జీవలక్షణము. దాని నెఱుఁగుట యీ జాతి నెఱుఁగుటయగును. తద్విలక్షణ లక్షితమైన యీ గ్రంథమునుఁగూర్చిన యుచితానుచితి విచక్షయే యీ గ్రంథ మిమర్శనమగునని సాహితీవేత్తల యభిప్రాయము.

"సాహిత్యానందనోద్యానమునఁ బూచిన సంపెంగ పుష్పమునుఁ గవి చక్కగ వర్ణించినంతమాత్రమున విమర్శకుఁడు తన్నుఁ దనభావములను విస్మరించి యహంకారవర్జితుఁడైతో విమర్శనీయాంశము కావ్యప్రవృత్తియేగాని, కవి వృత్తము గాదని గుర్తించుకొని విమర్శనీయ కథనమును సానుభూతితో బరిశీలించి యుద్దిష్ట విషయమునేగాని, తత్కర్త రూపశీల, వర్తనాదులపూఁద వ్యాఖ్యానముసేయక, సాధారణమైన యధికారముతో, సహృదయుఁడై ప్రవర్తింపక, కవి తనకిష్టము లేని చంపకము నింత రమ్యముగ వర్ణించినాఁడేలయని మూతి సిని మూయబట్టరాదు. "కాని" చూంపేయముయొక్క రూప గంధాదుల నీతఁడెంతగా పరిశీలించి యనుభవించి యింత స్పష్టముగ వర్ణించియుండె"నని ఆయా వ్యక్తుల సాహిత్యగుణ ముల నుగ్గడించి చెప్పుకొనుటకు వీలుఁగలిగించి, ఉదాహృతు లైనవారి సాహిత్యమునైనఁ జవిజూపక కేవల ముత్ప్రేక్ష లతో మొత్తముమీఁద నీ పొత్తము మండలమునందలి పండి తుల దార్ఢ్యభగ్యముగ "సాహిత్యము, చరిత్రము"నను, ముద్ర లిమువైపులను లేని, వట్టి లోహపు బిళ్ళవంటి నాణెమునుఁ దయారుచేసి, తక్కినవారికిఁ దాము సెప్పెడి తాత్పర్యమేమ సఁగా—

సాహిత్య అకాడమీ బహుమతి గ్రహీతలమైన "మేము మీకన్న నెక్కుడువారము. కనుక 'కిమ్న'నక మమ్మనుసరింపుడు. అప్పుడుగాని మిమ్ము రచయితలుగాఁ గుర్తింపము. మటి మా పనులన్ననో కారణములఁ జెప్పి గౌరవప్రాప్తములు, న్యాయములనిచూపఁగాదు. ఏమందుగా? స్వాతంత్ర్యమునుగోలోల్పోయి దేహము నమ్మకొనుటఁజేసి, ప్రపంచములో బ్రతుకవలయునన్న యెుకుల కనుసన్నల మెలఁగవలయునేగాని, "నిరంకుశాః కవయః" యని పౌరాణికవృత్తిని మహానము, మనస్సాక్ష్యము నిరూపించినట్లోవఁబోవ, మాపల నగాదు. ఇది యిట్లగుట మా చర్యలనుగూర్చి చర్చింపకుఁడు. 'ఏమీ' యని యడుగకుఁడు." మీరట్లు చేసితిరేని బయటనే కాదు, శాసనసమునగూడ మాకు గౌరవముదక్కదు. పేరూ మీరూపడిన పెద్దవారిని మీరర్ఘ్యపాద్యవిధులఁ బూజింపకున్న మీపైనభిమానము గల్గుటెట్లు? అని గృహాంతరాలతో ప్రజల్ప నములాడిన విధముగఁ బర్యవసించినది.

సాహిత్యము, చరిత్రము– అనునవి రెండును అవినా భావసంబంధమును గల్గియుండి, సమాజమున విశ్వాశ్నీయు జాతీయాన్నత్య సంధాయకములై విలసిల్లును. వీనిపై విమర్శలు— భాషాభూషణములు; సత్యప్రకటనములు; జీన కళా విలసనములు– నగుచున్నవి. అట్లగుట ముఖ్యముగ సమీక్షయందు విమర్శకుఁడు గ్రంథస్థదోషముల నుద్ఘాటించి సత్యప్రకటనమునకై లోకసమ్మతముగను, శాస్త్రప్రమాణము గను, విద్వత్పరిబృందము హర్షించు విధంబున, దోషంబుల బహిష్కరించుచు గ్రంథకర్త గర్వముడిగి, సత్యమును దెలిసికొని, సన

రించుకొని, యాత్మీయప్రవృత్తిని మఱికొంచెము సభ్యుగను, ఔచిత్యదృష్టినింకను నిశితముగను, అలవఱచుకొనక, యీసునుబూని, తన ప్రతిష్టకు భంగముకల్గుట కల్గి దుర్వాదగ్ధతచే, వితండవాదమున ఖండనమండన భండన ముండనములఁ బర్యవసానమైన యుదంతములుగూడ నెన్నియోగలవు. దీని కంతటికిని, పరోత్కర్షాసహిష్ణుత లేక యసూయాపరుఁడై సత్యమునుఁజెప్పక, యెప్పుకొనక నొప్పరికించుట యేమూల కారణమగును ! ఎవ్వడేనియు, నీర్ష్యానలదగ్ధహృదయానుఁడై, అన్యుల యభ్యుదయ పథంబున కడ్డువడి వారిఁగ్రిందకులాఁగి తనతో సమానముగఁజేసి,ముచ్చముచికొనిపోయిన చేతితో సాహిత్యచరిత్ర వ్రాయఁబోయి సాహిత్య భ్రష్టులైనవారిని చరిత్రహీనులుగఁజేయుటకంటెను, వారి యడుగుజాడలలో పదములనీడ్చుకొని' తాను బయనించి, వారిదగ్గఱజేరుటకు ప్రయత్నించెనేని, తర్కము తలయెత్తక సుభోదర్కమైన మార్గమగుపడునుగదా !

"రసాత్మకమైన వాక్యమే కావ్యమగునప్పుడు అలాంటి వాక్యాలొక్క పద్యకవితలోనేవుండి గద్యరచనలో వుండక పోవడం జరుగదు. ఈ విశాలార్థంతోచూచినపుడు రచయితలుసైతం కవులుగాకపోరు." (4)-2) అనఁజాలిన శ్రీశ్రీశ్రీ రాజారాంగారు-నోఁటిలోఁబడినది స్రుంగకయే కడుపునిండవలెనన్నట్లు సమాచార బద్ధకంకణులై సన్నికృష్టములైన సాహితీపరుల చరిత్రములలైన సంపాదించి, శ్రవ్యసేవ్యమైన పదార్థముల సన్నివేశపఱచి సముచితస్థానమునఁదన పుస్తకమున, సంస్థాపనముజేసి శిష్టులుశిరఃకంపనముగావించి, కైవాడ

కమునకుఁ గైవారములఁజేసి, యయ్యారే! ముగాఁ సుకృతి కృతి యేయిట్లుండ, నిఁకయూకృతియెట్లుండునో యని యూహించి చెడి యవకాశమునైనఁగల్పింపక, పరేంగితము నెఱింగి రస భావ ప్రయోజనములఁదెలిసికొనక, లౌకికప్రయోజనము కొఱకు రచనాశక్తిని దుర్వినియోగముసేయుట కడుంగడు శోచనీయము! పూర్వవాసనాసుకృతి విశేషమువలన, రసాస్వాదనభాగ్యముగల్గును. కాని, యందఱును, రసజ్ఞులుకాఁజాలరు. సారస్వతప్రీతి, కవితారసానుభవానందము-ననునివి యభిమానాద్యనే కావరణలుదాటి పురాకృతసుకృత విశేషమునం బొందదగినది. ఎవ్వఁడావరణము చుట్టుఁదిరుగుచుండునో వాఁడు లోనికేఁబ్రవేశించుట యెన్నటికిఁజరుగనేరదు. గ్రంథము తలఁకింద నెత్తున్నకైనఁ బనికిరానప్పుడందలి విషయములు తలలో నెట్లుదూరును? ఒకవేళఁబ్రవేశించినను, రామాది నాయకగత సుఖదుఃఖప్రణయద్వేష మోహతాపాది మనోవికృతుల భావములు శ్రీనాత్మ్యముకాఁగా తన్మ్నోదానుభవచి, చిత్తముఁద్రవింప, సాత్త్వికభావమునుపొందక సభయందుఁ జిత్తముద్రతోఁగూర్చుండిన యరసిక శిరోమణులకును, సభామంటపమునందలి స్తంభములకును సవికార-నిర్వికారములకంటెను భేదమేమున్నది?

గగనశ్యామలాది కవిసమయములు-స్వభావ విరుద్ధములయ్యునూ-అవి లంఘ్యములు. అవియెఱుఁగకయేగద, కాళిదాసుని పొట్టనుబెట్టుకొనిన వేశ్య పట్టువడినది. తద్విధముగనే పాఠకుని భావము వాసనా రుచివైలక్షణ్య ప్రధానముగ భాసించుచుండును. "అస్త్యుత్తరస్యాం దిశి" అనువాక్య

మును జెప్పినంతట పౌరాణికునకు-శతశృంగుని కుమారుఁడు మరణోన్ముఖుండయ్యెనని యు, కర్మానుష్ఠానపరులకు సాయం సంధ్యాసమయమైనదని యు, చోరులకు దొంగిలట కనుకూల మైన రాత్రికాలమాసన్నమగుచున్నదని యు విటవీనిటులకు సైరవిహారము సేయ, సమయము దటస్థింపనున్నదని యు, కళోపాసకులకు నాటక ప్రదర్శనమునకుఁ బొద్దయినదని యు, సాహిత్య విద్యార్థులకుఁ బాఠములు వల్లించువేళయైనదని యు నిట్లు వారినారి చిత్తవృత్తినిబట్టి ఆయాభావములు పొడము చుండునట్లు నా యీ సారస్వత కైంకర్యము వెలసినపుడు అభిప్రాయభేదములు పుట్టించినను, నాగరకుల స్నేహముల కది భంగములు కల్గింపకుండుఁగావుత !

పట్టినదంతయు బంగారముకాదుకద ! మట్టిగనైననుఁ జేయుపస మాదృశులకు లేదుగనుక, 'దంటులు కొఱుక దూడ తరమా' యని తనివిసనని చదువరులైన సమకాలీనుల యూర్ష్యాజనితమైన నిరాదరణమునుఁగూర్చి పరితపింపను. పర ప్రత్యయనేయమతిని కాజాలను. నాతోఁడి సమానధర్మము గల సాహితీబాంధవుఁడొన్వఁడైననొకఁడు విమర్శనీయగ్రంథ ముతో నా సమీక్ష నన్వయముజేసికొని చదివి సహేతుకముగ నున్నదని భావించినేని సంతసింతును.

సంస్కార పక్వహృదయులుగాని చదువరులు—

"నవ్వినోదురుగాక నా కేటిసిగ్గు !
నొయిచ్చయేగాక నా కేమి వెఱపు !!
అని విరచింతునుగాక !

ఇది విద్వత్కవి లోకబాంధవుఁడు శ్రీ
హీన్మదత్త సంవిత్ప్రభా
భ్యుదయంబై తనరారికాశ్యప సగో
త్రోద్భిద్యజుశ్శాఖి నాం
బ్రపదమైవెల్గు పరాంకుశాన్వయుఁడు నా
పస్తంబ శ్రీవైష్ణవా
స్పదుఁడౌ శ్రీ నరసింహు భవ్యకృతి, దో
షావాప నిర్వాప మౌ !

సంపూర్ణము
MAJANAPALLE.
CHITTOOR DT.

శ్రీవివాసపురం సోదరులచే రచింపఁబడిన

సంపూర్ణ విజయనగర సామ్రాజ్యేతిహాసము 20 పుస్తకములు

[క్రీ॥ శ॥ 1224 నుండి — క్రీ॥ శ॥ 1656 వఱకు]

1. దేవగిరి దుర్గము — 1 నుండి 5 భాగములు
2. దేవగిరి పతనము — సామ్రాజ్యోదయ ఘట్టము
3. కంపిలరాయలు — క్రీ॥ శ॥ 1324 నుండి 1336 వఱకు
4. కుమార రాముడు
5. రాజ్యోదయము
6. రాయ పరాభవము — 6 నుండి 13 భాగములు

7. సమ్రాట్ ప్రౌఢ దేవరాయలు
8. రాజ్యక్రాంతి
9. తాళవేశ్వరుడు
10. నాగలాదేవి
11. జగన్మోహిని
12. శాంతివాది
13. రాజద్రోహి
14. అమాత్యరత్నము
15. పిచ్చిప్రభువు
16. రాక్షసి-తంగడి
17. రఘునాథ విజయము
18. దీవికోట
19. జ్ఞాతికలహము
20. రాజ్యక్షయము

సామ్రాజ్య వైభవ ఘట్టము : క్రీ॥ శ॥ 1336-1528

13 నుండి 16 భాగములు సామ్రాజ్య దురంత ఘట్టము క్రీ॥ శ॥ 1528-1565

17 నుండి 20 భాగములు సామ్రాజ్య పతన ఘట్టము క్రీ॥ శ॥ 1565-1656 వరకు వ్రాయబడినది.

1961 నుండి 1963 వఱకు వెలువడిన భాగముల ప్రతులు అయిపోయినవి. ద్వితీయ ముద్రణ నిబంధనలు యితరవివరములకు 0-35 పై॥ తపాలా బిళ్ళలు జతపఱచి, కవిరాజ్ డా॥ శ్రీనివాసపురం శేషాచార్యులు, పుంగనూరు, P. O; చిత్తూరు జిల్లా (A.P) వారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

'రాజ్యక్రాంతి' పై చిరునామాలోకూడ లభించును. మిగత పుస్తకములు, మెస్సర్స్: జనతా పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్, విజయవాడ-2. అనే చిరునామాకు వ్రాసి పెప్పించుకొనవచ్చును. ఆంధ్రప్రదేశ్ అంతటా అన్ని లైబ్రరీలలోను, కలకత్తా, బొంబాయి, మద్రాసు మొదలగుచోట్ల పెద్ద లైబ్రరీలలోను యీ పుస్తకములున్నవి.

185

Dr. S. Narasimha Chanyulu,
"Lakshmi Nivas"
Professional / 8-185 Bheemavari St,
Residential / MALAKAPALLE P.O. Chirtoor Dt. (A. P.)

REHBOGR4141 186



(తెలుగు కళాలు)

35. "సింహశ్రీ"

"వీరికి కవిత్వంమీద అభిమానం మెండు. ఎన్నో గేయాలు వ్రాసి ప్రచురించారు. పద్యరచనలోకూడా ఆరితేరినచెయ్యి. ఇంతవరకూ కలం కవిత్వానికే అంకిత మైంది. అసలు నామధేయం శ్రీనివాసపురం నరసింహా చార్యులు. వయస్సు 36 సంవత్సరాలు.

ఆంధ్రప్రభ వారపత్రిక
తేది. 22-6-1960

	మవసు ఫౌండేషన్ **పుస్తకాల పరిశీలనాపట్టిక**

పుస్తకం సంఖ్య	RELT1302RUU1
పుస్తకం పేరు	చరిత్రకారుల జీవిత కథలు చరిత్ర
తారీఖు	22/3/24
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	197
పెద్ద సైజు పేజీలు	NIL
ఖాకీ పేజీలు	11 185
లేని పేజీలు	NO
తయారు చేసినది	Hema
పేజీలు విడదీసినది	Hema
స్కాన్ చేసినది	Pragathi
పరీక్ష చేసినది	sandhya
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యవివి	
తప్పులు	NO
పరిస్థితి	Good